
# కుండలినీ మహా విజ్ఞానము




వేదమూర్తి
పండిత శ్రీరామ శర్మ ఆచార్య





అఖిల విశ్వ గాయత్రీ పరివార్
గాయత్రి తీర్థము, శాంతికుంజ్, హరిద్వార్
Phones : (0133)2460866, 2461955, 2460309
వెబ్ : http://www.awgp.org, http: //www.gayatripariwar.org
http://www.dsvv.org, http://akhandjyoti.org



1926లో గురుదేవులు వెలిగించిన అఖండ జ్యోతి

# కుండలినీ
# మహా విజ్ఞానము

**వేదమూర్తి, పండిత శ్రీరామశర్మ ఆచార్య**

**గాయత్రి చేతనా కేంద్రము మరియు ధ్యాన మందిరము**

Near Aswini House, H.P. Road, Moosapet, Hyderabad - 500 018.
Ph.: 040 23700722, 329866922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org.info@aswini.com
website : awgpsouth.org

కుండలినీ మహా విజ్ఞానము
వేదమూర్తి, పండిత శ్రీరామశర్మ ఆచార్య

ద్వితీయ ముద్రణ : 3000 కాపీలు
అక్టోబర్ 14, 2008
శరత్ పౌర్ణమి

పబ్లిషర్స్
గాయత్రి చేతనా కేంద్రము మరియు ధ్యాన మందిరము
హైదరాబాదు

మూల్యము :
అమూల్యము

ప్రింటింగ్ :
కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్
హైదరాబాదు.

# వైజ్ఞానిక ఆధ్యాత్మికత

దేశ, జాతి, కుల, మత, లింగ, వయోభేదము లేకుండా వైజ్ఞానిక ఆధ్యాత్మికత నందించిన వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట పండిత శ్రీరామశర్మ ఆచార్య గురుదేవుల జన్మశతాబ్ది సమారోహం 2011 ఫిబ్రవరి 8 నుండి 2012 జనవరి 28 వసంతపంచమి వరకు వారి జన్మశతాబ్ది సమారోహం శుభ సందర్భంగా గురుదేవులందించిన జీవన దేవతా సాధనకి అతి ముఖ్యమైన శక్తి మనలో నిద్రాణమై ఉన్న కుండలినీ శక్తి. ఈ శక్తిని జాగృతము చేయుటకు గురుదేవులు సూచించిన ఐదుసూత్రములు సక్రియమవ్వాలి.

| | | |
|---|---|---|
| 1. ప్రయోగశాల | : | శరీరము |
| 2. పని ముట్లు | : | సూర్యోపాసన, మంత్రసాధన, యజ్ఞమయ జీవన విధానము |
| 3. చేయు విధానము | : | ఉపాసన, సాధన, ఆరాధన |
| 4. నిత్య జీవితంలో చేయవలసిన కార్యక్రమాలు | : | సంయమనము<br>సేవ<br>సత్సంగము<br>స్వాధ్యాయము |
| 5. అధ్యయనము చేయవల్సిన పుస్తకములు | : | పరమ పూజ్య గురుదేవుల మొత్తం సాహిత్యము |

ఇట్లు

**గాయత్రి పరివార్**

కరీంనగర్ రీజియన్

(వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ.)

## కృతజ్ఞతలు

ఈ పుస్తకమును గురుదేవులు వ్రాసిన హిందీ మూలంలో నుండి అనువదించిన శ్రీ డి.వి.యన్.బి. విశ్వనాథ్, గుంటూర్ గారికి, ప్రత్యేక కృతజ్ఞతలు. ముద్రణకు వీలుగా తయారు చేయుటలో విశేషమైన కృషిని అందించిన శ్రీమతి యల్.రాజ్యలక్ష్మి ఒంగోలు గారికి, ఈ పుస్తకమును ముద్రించుటకు ఆర్థిక సహాయము అందించిన హైదరాబాదు వాస్తవ్యులు

| | |
|---|---|
| డా॥ లక్ష్మి కస్తూరి - రూ॥ 5000/- | శ్రీ ఎస్. కృష్ణమూర్తి - రూ॥ 1000/- |
| శ్రీమతి శ్రీలక్ష్మి - రూ॥ 2000/- | శ్రీ యం. రత్నాకర్ - రూ॥ 5000/- |
| శ్రీమతి పి. రాజేశ్వరి - రూ॥ 500/- | శ్రీమతి వి. గిరిజా సుందరీ - రూ॥ 500/- |
| శ్రీమతి అపర్ణ దేవి - రూ॥ 500/- | శ్రీ బి. సుధాకర్ - రూ॥ 500/- |
| శ్రీమతి రజితా - రూ॥ 500/- | శ్రీ ఎస్.పి.ఎస్. కుమార్ - రూ॥ 1000/- |
| శ్రీ పి. లింగ మూర్తి - రూ॥ 500/- | శ్రీ పి. రఘు - రూ॥ 500/- |
| డా॥ యం. ఉమా దేవి - రూ॥ 1000/- | శ్రీమతి జ్యోతి - రూ॥ 200/- |
| శ్రీ వేణుగోపాల్ రావు - రూ॥ 1000/- | శ్రీ ఆర్. గోపాల్ రావు - రూ॥ 1000/- |
| శ్రీ డి. కృష్ణమూర్తి - రూ॥ 2000/- | శ్రీమతి డి. బెబి సరోజిని - రూ॥ 500/- |
| మాస్టర్ ఎస్. ఆదిత్య S/o శ్రీనివాస్ - రూ॥ 1000/- | శ్రీ బి.హెచ్.వి ఫణికుమార్ - రూ॥ 1300/- |


శ్రీ వల్లభ్ భాయి పటేల్ బెంగుళూరు - రూ॥ 10000/-


కరీంనగర్ రీజియన్ (వరంగల్, కరీంనగర్ ఆదిలాబాదు, నిజామాబాదు, నల్గొండ) గాయత్రి పరివార్ సభ్యులు, కార్యకర్తలు అందించిన రూ॥ 24,500/- వారందరికి మా కృతజ్ఞాభి వందనములు తెలుపుకుంటూ, వీరందరికి పరమ పూజ్య గురుదేవులు పండిత శ్రీ రామశర్మ ఆచార్య మరియు మాతా భగవతీ దేవి ఆశీస్సులు అనంతముగా కురియాలని, కుండలినీ జాగరణ జరగాలని హృదయ పూర్వకంగా కోరుకుంటూ, ఇంకా ఇలాంటి పుస్తకాలు ఆవిష్కరించడానికి వీరందరి నుండి పుష్కలమైన ప్రేరణ, ఆదరణ మరెందరికో లభించాలని ఆశిస్తూ ...........

గాయత్రి పరివార్
కరీంనగర్ రీజియన్ కోఆర్డినేటర్
**99490 88256**

## విషయసూచిక

| | | |
|---|---|---|
| 1. | కుండలినీ సాధన ఎందుకు, ఏ ప్రయోజనం కొరకు ? | 1 |
| 2. | గాయత్రి, సావిత్రి, కుండలినీ మహాశక్తి | 7 |
| 3. | కుండలినీ సాధనతో ప్రాణాగ్ని ప్రజ్వలనం | 14 |
| 4. | ఆత్మ విజ్ఞాన సాధన యొక్క రహస్య తత్వజ్ఞానం | 20 |
| 5. | యోగము యొక్క రహస్యము - సిద్ధికి పరికరములు | 27 |
| 6. | కుండలిని పంచముఖాలు - పంచశక్తి ప్రవాహాలు | 34 |
| 7. | ప్రాణశక్తి యొక్క కళేబరము ఈ కాయపంజరము | 42 |
| 8. | షట్చక్రాల బోనులో ఖైదీ - చేతనా మహా సాగరం | 47 |
| 9. | ఏడు రత్న కోశముల రాశి ఈ దైవ శరీరము | 53 |
| 10. | కుండలినీ వశీకరణ - బ్రాహ్మీ చేతన క్రియా కలాపం | 57 |
| 11. | కుల కుండలినీదేవీ - కందమూల నివాసినీ | 65 |
| 12. | కుండలిని ఒక ప్రచండ ప్రాణశక్తి | 73 |
| 13. | తీసుకోవటం తేలికే, ఇవ్వటం కష్టం | 80 |
| 14. | దివ్యశక్తులతో నిండిన కుండలిని-చక్ర సముదాయం | 83 |
| 15. | సర్పిణీ జాగరణ - శక్తియొక్క ఊర్ధ్వ గమనం | 88 |
| 16. | నవసృజనం కోసం సాధనా పరాక్రమం | 93 |
| 17. | భారతవర్ష కుండలినీ పరివర్తన ప్రక్రియ | 99 |
| 18. | కుండలినీ సాధనయొక్క మర్మము - అవసరమైన మార్గదర్శనము | 105 |


మూలాధార చక్రం
సింపథెటిక్ సిస్టం (పింగల)
పారా సింపథెటిక్ సిస్టం (ఇడ)




1. సహస్రారము


2. డైపోల్ అయస్కాంతశక్తి

3. పృధ్వియొక్క రెండు ధ్రువములు

4. కుండలినీ శక్తి

5. మూలాధారము

6. కుండలినీ శక్తి యొక్క రెండు ధ్రువ కేంద్రములు







పరమ వందనీయ
మాతా భగవతీ దేవి శర్మ




వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట
పండిత్ శ్రీరామశర్మ ఆచార్య




సర్పిణి - కుండలిని - సప్త చక్రములు





Cervical Spine
(గ్రీవా - 7 కశేరువులు)
Thoracic Spine
(వీపు - 12 కశేరువులు)
Lumbar Spine
(నడుము - 5 కశేరువులు)
Sacral Spine
Coccix


# మేరుదండము - కశేరువులు





సహస్రార స్ఫులింగధారి – రెటిక్యులర్ ఏక్టివేటింగ్ సిస్టం




సుషుమ్న




పంచ కోశములు



షట్చక్రభేదన

(1)

# కుండలినీ సాధన ఎందుకు, ఏ ప్రయోజనం కొరకు ?

ప్రస్తుత పరిస్థితులు ఎంత అస్తవ్యస్తంగా, వినాశ సంకటముల దిశగా పరిణమిస్తున్నాయో మనందరికీ తెలిసిన విషయమే. ఇటువంటి పరిస్థితులలో మానవ శక్తిని, సృష్టి కోసం అస్థిత్వాన్ని రక్షించుకోవటం అనేది ప్రమాదంలో పడిపోయింది. అది ఎంత వికృతంగా ఉందో, అంతటి ప్రయత్నం రక్షించుకోవటానికి అవసరం. ఏనుగును చంపాలంటే చిన్న పిస్తోలు సరిపోదు. దుర్గాన్ని వశం చేసుకోవాలంటే చిన్న చిన్న బాణాలతో పని జరగదు, ఫిరంగులను ఉపయోగించవలసిందే. వృత్రాసుర సంహారానికి వజ్రాయుధాన్ని తయారు చేయవలసి వచ్చింది. మహిషాసురుని సంహరించడానికి దుర్గాదేవి యొక్క ప్రచండ ఆవేశ పూరిత ఆక్రోశం కావలసి వచ్చింది. పర్వతాన్ని ఎత్తటానికి హనుమంతుడు ప్రయత్నం చేయవలసి వచ్చింది. కొండలను పగులగొట్టడానికి డైనమైట్లు ఉపయోగించవలసిందే. ప్రస్తుత పరిస్థితులలో నిర్మాణాత్మక శక్తి ఒక్కటే చాలదు. యుద్ధం చేయడానికి బ్రహ్మాస్త్రం వంటి సాధన సంపత్తి కావాలి.

సంకటములనే రాక్షస గణాలు గుమిగూడి సంచితం చేసుకున్న సభ్యతను నాశనం చేస్తున్నాయి. వీటన్నిటినీ చూస్తుంటే ప్రళయం వస్తున్నట్లుగా తోస్తుంది. దీన్ని ఆపటం అత్యవసరం. దీన్ని మార్చివేసి, నిర్వీర్యం చేయాలి. అందుకు రెండవ రకం ఆయుధాల నుపయోగించాలి. గ్రంథ రచనకు కాగితం, కలం అవసరం. వంట చేయడానికి గోధుమపిండి, పప్పు, కూరగాయలు, ఇంధనం కావాలి. కాని దుర్దాంతదస్యులను అణచి వేయటానికి, వారి సామూహికమైన దాడిని ఎదుర్కోవటానికి, లాఠీలను, రక్తపాతాన్ని నివారించటానికి అస్త్రాలను ఉపయోగించవలసిందే.

మా జీవితం గాయత్రీ మయంగానే గడిచిపోయింది. ఇంక మిగిలి ఉన్న శేషజీవితం అదే విధంగా గడిచిపోతే మంచిదే. నేటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోటానికి ఒక

చంద్రగుప్తుడో, శివాజీయో, వివేకానందుడో దొరికివుంటే నేను అటూ, ఇటూ చూడవలసిన అవసరం లేదు. కాని ఎంత అవస్థపడినా అటువంటి సుయోగం కలగలేదు. కాని ఇప్పటికి నేను నిరాశ చెందటంలేదు. ఆధ్యాత్మిక శక్తులు లోకంలో ఉన్నప్పటికి, అవి సూక్ష్మ శరీరంలో ఉంటున్నాయి. భౌతిక ప్రయోజనాల కోసం స్థూల శరీరధారులు కావాలి. మహాభారతకాలంలో పంచ దేవతలు, పంచ పాండవుల రూపాన్ని శరీరధారణ చేశాయి. కొన్ని కోతులు, ఎలుగుబంట్ల రూపంలో, కొన్ని హనుమంత, అంగదుల రూపంలో అవతరించాయి. ప్రత్యక్ష కార్యక్రమ నిర్వహణకు ప్రత్యక్ష శరీరం కావాలి. వారిని వెదకటంలోనే చాలా కాలం గడిచి పోయింది. శక్తి సముచ్చయం కాకపోయినా దాని అంశ అయినా అవసరం. అటువంటి కొందరు దేవమానవులలో దొరికినా పని జరగటానికి వ్యవస్థ ఏర్పాటవుతుంది. మేము బీజ రూపంలో శక్తి సంచయం చేసి, ఋషుల శక్తినంతటినీ ప్రజ్ఞాపరివారంగా రూపుదిద్దాము. కాని ఏకాకిగా నిస్సారమే అవుతుంది. వారికి సరైన మార్గదర్శకత్వం లేనప్పుడు ఆ శక్తిని వినాశానికి ఉపయోగించటం కూడా జరగవచ్చు. నా మార్గదర్శకుని నిర్దేశానుసారం ఒకే ఉపాయం మిగిలి ఉంది. నేను స్వయంగా శక్తిని సముపార్జించి దానిని ఉపయోగించి దారిని మార్చవలసి ఉన్నది.

మూడు సంవత్సరాల క్రిందట అట్టి మార్పు చేయబడింది. అందరితో కలసిమెలసి ఉండే జీవితాన్ని విడిచిపెట్టి ఏకాంత వాసం చేయటం అంత తేలిక కాదు. సావిత్రీ సాధన, పంచకోశ సాధన, అదే కుండలినీ జాగరణ సాధన. దీనినే వేదాంత పరి భాషలో సూక్ష్మీకరణ సాధన, పంచీకరణ సాధన అంటారు. గాయత్రీ సాధనను నాకు నిర్దేశించిన గురుదేవులే సావిత్రీ సాధన కూడా చేయించారు. నాతోపాటు ఇతర ప్రసుప్త (నిద్రిస్తున్న) దేవమానవులలో గూడా శక్తిని జాగృతం చేయటం జరిగింది. అందువల్ల వాస్తవరూపాన్ని గ్రహించి ఆత్మిక ప్రగతితో సమిష్టి గత హిత సాధన చేయవలసి వచ్చింది.

సౌమ్య సాధనతో నిలువరింపగలిగే సంకటాలుగాదు, ఇప్పుడు మనముందున్నవి. కుడిచేతితో చేసిన సాధన చాలక పోవటంతో ఎడమ చేతితో గూడా సాధన చేయవలసి వచ్చింది. సావిత్రీ సాధనకు అడుగు ముందుకు వేసి కుండలిని గూడా అదే సమయంలో జాగృతం చేయవలసివచ్చింది. దీనినే మహాకాళి, మహాచండి, మహాదుర్గ అంటారు. ఏ శక్తిని ఎట్టివారి ద్వారా సునియోజితం చేయవలసి ఉన్నదో తెలుసుకోవలసి వచ్చింది. ఈ మధ్య కుండలినీ విజ్ఞానాన్ని గురించి చాలా పరిశోధన జరిగింది. పురాతన గ్రంథాలతో



పాటు కొత్త కొత్త రచనలు వచ్చాయి. కొత్త కొత్త చిత్రాలు గీయబడ్డాయి. వీటన్నిటితో పరిస్థితి మరీ గందరగోళంగా తయారయింది.

ఇప్పటివరకూ కుండలిని గురించి వ్రాయబడిన పుస్తకాలను చదివిన దాన్ని బట్టి అర్థమయ్యే విషయం, ఇది రహస్యంగా ఉంచబడడంతో చాలా మందికి దీనిమీద ఆసక్తి కలిగి ఎందరో ప్రయత్నాలు సాగించారు. కాని నిజం తెలుసుకొని, అనుభవం సంపాదించే ప్రయత్నాన్ని ఎవరూ చేయలేదు. వ్రాసిన వ్రాతలన్నీ హఠయోగ ప్రక్రియలు మాత్రమే. అది వాస్తవంలో ఒక శాతం ప్రయోజనాన్ని గూడా కలిగించలేదు. ప్రయోగ కర్తలు గూడా వారికి కలిగిన ప్రయోజనాలను గూడా ఎక్కడా వివరించలేదు. కుండలినీ జాగరణను గురించి వాస్తవాలను తెలియజేసే ఏ ఒక్క పుస్తకం కూడా ఇంతవరకూ వ్రాయటం జరుగ లేదు. అట్టి వాస్తవాలను తెలియజేసి భ్రమను తొలగించటానికి ఇది నా వినమ్ర ప్రయాస.

మా గురుదేవులనబడే సూక్ష్మ మార్గదర్శక శక్తికి గాయత్రీ, సావిత్రీ కుండలినీ విజ్ఞానాన్ని గురించి సమగ్రమైన జ్ఞానమూ, అనుభవమూ గూడా ఉన్నాయి. అవి క్షుణ్ణంగా పరిశీలింపబడిన నాణ్యతగలవిగా గుర్తించి, గత మూడు సంవత్సరాలలో సావిత్రీ సాధన, దేవాత్మ భారతదేశం యొక్క కుండలినీ జాగరణ అభ్యాసముల కొరకు నాకు ఇవ్వబడిన ఆ జ్ఞానాన్ని మణులను ఒక సూత్రానికి గుదిగుచ్చినట్లుగా మాల తయారు చేసి ఇస్తున్నాను.

గాయత్రిని బ్రహ్మ విద్యయనీ, ఆత్మికీ అని పిలుస్తారు. సావిత్రి ఆత్మ భౌతికము. అదీ ఆత్మ విజ్ఞానంలో అంతర్భాగమేయైనా, దానిని భౌతిక లాభాలకూ, ప్రాపంచిక సంకటముల యొక్క నివారణకు గూడా ఉపయోగించుకోవచ్చు. ఆ రెంటితో తన యొక్క, తన వారి యొక్క హిత సాధన అవుతుంది. కుండలినీ శక్తి సర్వత్రవ్యాపించియే ఉన్నది. కాని దానిని గ్రహించటం, విడిగా ఉన్న తుంపులను కలపటం చేయవలసి ఉన్నది. చండి యొక్క క్షుద్రరూప్త రూపాన్ని ప్రవహింపజేయగలిగితే అనాచారాలను నశింపజేయటానికి ఉపయోగించవచ్చు. అందుకే దీన్ని అసురనికందిని అని పిలుస్తారు. ప్రయోగింపబడినప్పుడు ఆ శక్తి దానవ – అసురీశక్తులను నాశనం చేసింది. అది ఖడ్గము వలె సంహారకముగా పని చేస్తుంది. అందుకుగాను ఆ శక్తిని వశం చేసుకొని సరియైన దిశలో ప్రయోగించాలి. కళ్ళెం లేని పొగరు గుర్రానికి కళ్ళెం వేసి ఈడ్చుకు వచ్చినట్లు, ప్రయత్న పూర్వకంగా ఈ శక్తిని వశం చేసుకోవాలి. అది వశీకరణ విజ్ఞానం.

వీనిలో మారణము, ఉచ్చాటనము ప్రధానమైనవి. ఈ శక్తియే భస్మాసురుని, మహిషాసురుని, సుందోప సుందులను మహాకాళిగా వశం చేసుకొని నాశనం చేసింది. శుంభ- నిశుంభ, మధు – కైటభులు మొదలగు దుర్దాంత అసురులను మర్దించింది. రాముడు, సీత మాధ్యమంగా రావణుని, శ్రీకృష్ణుడు, బలరాముడు మాధ్యమంగా (Medium) పూతన, కంస, జరాసంధాది ఆసురీశక్తులను నాశనం చేసింది గూడా ఈ శక్తే. అది అంతా శక్తి యొక్క ఒక పక్షం మాత్రమే.

ఇదే శక్తి సృజనాత్మక కార్యకలాపాలలో నిమగ్నమైతే సృష్టిసంచాలనీ శక్తిగా మారుతుంది. జ్ఞానార్ణవ తంత్రంలో "శక్తిః కుండలినీ, విశ్వజననీ వ్యాపార విద్ధోద్యతా" అంటే సర్వ విశ్వ వ్యాపారము ఈ శక్తి వలననే పరివర్తితమై నడుపబడుచున్నది (రాట్నం వలె త్రిప్పబడుతున్నది) అని చెప్పబడింది. మహాకాలుని పరివర్తన ప్రక్రియ ఈ మాధ్యమంతో సుసంపన్నమవుతుంది. జీవన చక్రముపై (కుమ్మరిసారెవలె) మట్టిముద్ద వలె తిరుగుతూ ఆత్మశక్తికి భిన్న భిన్న రూపాలను కల్పిస్తుంది. వస్తుతః కుండలిని సృష్టి సందర్భంగా సమిష్టిగాను జీవనసందర్భంగా వ్యష్టిగానూ శక్తి సంచారం చేస్తుంది. కుండలినీ శక్తి ఒక విధంగా "కాస్మిక్ ఎలక్ట్రిసిటీ (Cosmic Electricity) అనవచ్చు. అది యోగాగ్నిని జాగృతం చేసినప్పుడు వ్యక్తిని ప్రాణవంతునిగా, సమర్థునిగా, ద్రష్టగా తయారుచేస్తుంది. కఠోపనిషత్తులో యమ – నచికేత సంవాద రూపంలో ఈ ప్రాణాగ్నిని గురించి చెప్పబడింది. అది వ్యక్తి యందలి రోగమును, వృద్ధాప్యమును, మృత్యువును దాటించి జీవన్ముక్తి వైపుకు నడిపిస్తుంది. నాడీ మండలము యొక్క ఉత్తేజనం వలన ఏశక్తి ఉత్పన్నమవుతుందో అది క్షణిక, తాత్కాలిక పరిచయాన్ని మాత్రమే ఇస్తుంది. కానీ కుండలిని చిరస్థాయి చేతనాత్మక శక్తి. వ్యక్తి యందు శక్తినీ, బలాన్ని పెంపొందిస్తుంది. అతని వ్యక్తిత్వానికి కాయకల్పం చేస్తుంది.

కాస్మిక్ స్థాయిలో సమిష్టి గత ధరాతలంలో కుండలినీ జాగరణ ప్రక్రియ జరుగుతున్నది. దాని ప్రయోజనం అరిష్టముల నివారణ, ఉజ్జ్వల భవిష్యత్తు సృజించబడటం అని తెలుసుకోవాలి. కాని అటువంటి ప్రమాదకరమైన ప్రయోగానికి సత్పాత్రులు కావాలి. తుపాకిని పేల్చినపుడు అది హఠాత్తుగా వెనక్కి తిరిగి వస్తుంది. అదేవిధంగా కుండలిని మహాశక్తిని ప్రయోగించేటప్పుడు వెనకకు తిరిగి కుదుపునిచ్చినపుడు తట్టుకోగల సహనం, ధైర్య సాహసాలు అవసరం. లేకపోతే లాభం కోసం జరిపే ప్రయోగం హాని కలిగించటం



జరగవచ్చు. రహస్యంగా ఉండవలసిన విషయాలను చర్చా వేదిక మీదకు ఎక్కిస్తే అతి సర్వ సాధారణమైన విషయం అయిపోతుంది. అందువల్లనే ఈ విద్యను గుహ్యవిద్యగా భావించి రహస్యంగా అట్టిపెట్టడం జరిగింది. తర్క వితర్కాలు ఏ విషయంలో జరిగినా అహంకారం కలిగినవారు దాన్ని గల్లంతు చేస్తారు. నిజమైన సాధకునిలో అనుమానాలు రేకెత్తిస్తారు. అప్పుడు ఎంత శ్రద్ధగా సాధన చేయాలనుకొన్నా నిష్ఫలం కావచ్చు. అనుమానం అంత ప్రమాదకరమైనది. బహుశా ఈ విషయాలన్నింటినీ మనస్సులో ఉంచుకొని శాస్త్రకారులు ఉన్నతస్థాయి సాధనలను, తంత్రంతో కూడిన సాధనలను చర్చా విషయంగా మార్చటం నిషేధించారు. ఈ సందర్భంగా సరియైన మార్గదర్శకుడు సత్పాత్రుడైన సాధకునికి అతని పాత్రత ననుసరించి సాధనలను నిర్దేశించాలని తెలుపబడింది. సాధనా క్షేత్రంలో పాత్రత ఒక్కటే చాలదు. సాధకుని పరిస్థితి, ఆవశ్యకతలు గూడా గుర్తింపబడాలి. తరువాత గూడా నిదానంగా గమనించి రోగాన్ని నయం చేసే వైద్యునివలె మార్గదర్శకుడు, సాధకుడితో పాటు, తాను గూడా ప్రయోజనం పొందాలి.

సావిత్రి, కుండలినీ సాధనలు చేయడంలో అనుభవం, అభ్యాసం కష్టసాధ్యం మాత్రమే గాక అసిధారా వ్రతమంత ప్రమాదకరమైనదిగా భావించటంవల్ల దీనిజోలికి ఎవరూ పోవటం లేదు. అనుభవం గల శిక్షకుడు లేకపోతే ఇంజనీరూ, కళాకారుడూ తయారుకానట్లే కుండలినీ సాధనలో ప్రవీణ – పారంగతులు లేకపోతే విద్యార్థి ఎక్కడ దొరుకుతాడు ?

కుండలినీ జాగరణ అంటే శరీరంలో ఉన్న ప్రాణాగ్నిని ప్రజ్వలింపజేయటం. ఇప్పటివరకూ దీన్ని స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే చేస్తున్నారు. జననేంద్రియ మూలంలో వున్న కామశక్తిని మెరుదండం ద్వారా బ్రహ్మరంధ్రము సందలి బ్రహ్మశక్తితో విలీనం చేయడానికి షట్చక్ర వేధనం చేయాలి. ఈ శివ – శక్తి సమ్మేళనంవల్ల వివిధ సిద్ధులు లభిస్తాయి. కాని ఇది పాముతో ఆటలాడుకోవటం, అంత జాగరూకతతో చేయాలి. పాములవాడు పాముల్ని ఆడించి తనకూ, తన కుటుంబానికీ పొట్ట పోసుకోవటానికి సంపాదించుకుంటాడు. కాని అతడు ప్రమాదముతో ఆటలాడటం కూడా జరుగుతున్నది.

శివ–శక్తుల ఇరువురి గళములలో సర్పములు పెనవేసుకొని ఉంటాయి. అలంకారిక వర్ణనగా ఇది కుండలినిగా చెప్పబడుతుంది. అది హఠయోగ తాంత్రిక ప్రయోగం

ఆ శక్తి యొక్క సామర్థ్యం భౌతికంగా దుఃఖ, దారిద్ర్యాలను నశింపజేయటం, దుష్టులను పరాజితులను చేయటం. అదే బ్రహ్మదండం రూపంలో ఈ విధంగా కనిపిస్తుంది. ఆధ్యాత్మిక క్షేత్రంలో ఆమె స్వరూపం బ్రహ్మవర్చస్‌గా దర్శనమిస్తుంది.

గాయత్రి తరువాత సావిత్రి విషయం గమనంలోకి వస్తుంది. సావిత్రీ ఉపాసన అనేది గాయత్రీ ఉపాసనలోని భౌతిక పక్షం. భౌతిక ప్రయోజనాల కోసం శక్తి కావాలి. శక్తి ఇంధనం సహాయంతో వికసిస్తుంది. భౌతిక కాయంలో గల పంచతత్వాలు, పంచప్రాణాలు, ఇంధనం చేసే పనినే చేస్తాయి. వానివల్ల లోపల అగ్ని రగులుకుంటుంది. ఈ అగ్ని ప్రజ్వలనమే సావిత్రీ సాధన. సావిత్రీ – కుండలినీ సాధనలలో తేడా ఉన్నప్పటికీ రెండూ ఒకేరకం గొప్పతనాన్ని కలిగినవి.

పౌరాణిక కథలననుసరించి బ్రహ్మదేవునికి ఇద్దరు భార్యలు, మొదటిది గాయత్రి, రెండవది సావిత్రి. ఇదంతా అలంకారిక వర్ణన. ఒకటి జ్ఞానచేతన, రెండవది పదార్థసంపద. ఇందులో ఒకటి పరాప్రకృతి. రెండవది అపరాప్రకృతి. పరాప్రకృతి లోపల మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారం. అహంకార చతుష్టయంలో ఋతుంభరా ప్రజ్ఞ కల జ్ఞానక్షేత్రం ఉన్నది. రెండవ పత్ని సావిత్రి. అపరాప్రకృతిలో పదార్థచేతన, జడ ప్రకృతి ఉన్నాయి. సమస్త పదార్థాల గుణగణాలు, గతి–విధులు దీనిపైన ఆధారపడి ఉన్నాయి. పరమాణువుల భ్రమణశీలత, రసాయనాల ప్రభావశీలత, విద్యుత్తు, వేడి, వెలుగు, ఆకర్షణ, ఈథర్ దీని భాగాలే. పదార్థ విజ్ఞానం ఈ సాధనాలను పనిచేయించి లెక్కలేనన్ని ప్రయోజనాలను వెలికితీసి, సాధన సామగ్రిగా ఉపయోగంలోకి తెచ్చింది. ఈ అపరాప్రకృతే సావిత్రి. సావిత్రీ అపరాప్రకృతి వలననే ప్రాణుల శరీరంలో చేతన కలిగి ప్రపంచం యొక్క ప్రగతిచక్రం తిరుగుతున్నది. సత్వ, రజ, స్తమోగుణాలు, పంచతత్వాలు, పంచ తన్మాత్రలు మొదలైన వాటన్నింటి దర్శకత్వం ఈ అపరాప్రకృతిదే. సిద్ధులు, వరదానాలు ఈమె అనుగ్రహంతోనే లభిస్తాయి. మనుష్య శరీరంలో ఆరోగ్యం, దీర్ఘాయువు, బలము, స్ఫూర్తి, సాహసము, సౌందర్యం మొదలైన లెక్కకుమించిన విశేషాలు ఈ శక్తి పైనే ఆధారపడి ఉన్నాయి. అంతటా విస్తరించి ఉన్నప్పటికీ విశేషంగా భూమి యొక్క ధృవకేంద్రం వద్ద, శరీరంలో మూలాధారం వద్ద ఈ శక్తి విశేషంగా కేంద్రీకరించపబడి ఉన్నది. సాధనా ప్రయోజనాల కొరకు ఈ శక్తినే కుండలినీశక్తి అని పిలుస్తారు. ఈ కుండలినీ శక్తిని జాగృతం చేయటంవల్ల సర్వ ప్రయోజనాలూ సమకూరుతాయి. శక్తి ఉపార్జనా సామర్థ్యం ఇందువల్లనే హస్తగతం



చేసుకోబడుతుంది. శాస్త్రోక్తమైన ప్రతిపాదనలలో కొన్ని చోట్ల సావిత్రీ-కుండలినీ ఒకటేనని చెప్పబడితే కొన్నిచోట్ల రెండూ వేరు వేరుగా చెప్పబడ్డాయి. సాధనా పద్ధతులు గూడా విడి విడిగా చెప్పబడ్డాయి. కాని మార్పులేని నిశ్చయమైన విషయమేమంటే శరీరం యొక్క సూక్ష్మసంరచన, ఆ తంత్రమును జాగృతంచేసే విధి విధానాలు ఎప్పటికీ శాశ్వతంగానే ఉంటాయి. భేదం అనేది ఆ శక్తిని వినియోగించే ప్రయోజనాలలోనే ఉన్నది.

మనకు తెలిసే విషయం కుండలినీ యోగంతో క్రియా యోగం ప్రాధాన్యతగలిగి ఉంటుంది. నాడీశోధన, త్రినాడీ పరిమార్జన, షట్కర్మలు, చక్రవేధన మొదలైన ప్రయోగాలన్నీ ఇటువంటివే. అందు ధ్యానధారణతోపాటు శరీర క్రియాకలాపాలకు గూడా ప్రాధాన్యత ఈయబడింది. ప్రాణాయామాల యొక్క ప్రాణ ప్రయోగముల విచిత్ర క్రమం జరుగుతుంది. స్వంతం చేసుకోటం జరుగుతుంది. బంధాలు, ముద్రలు, ఆసనాలు మొదలైనవి కుండలినీ జాగరణ ప్రక్రియలో ఎక్కువగా ఉంటాయి. విశుద్ధ సావిత్రీ సాధన విశుద్ధ మస్తిష్క అంతర్గత క్షేత్రం వరకే పరిమితమై ఉంటుంది. సహస్రార కమలం, బ్రహ్మరంధ్రం, పుర్రెలో నిండి ఉష్ణద్రవ్యం తన పద్ధతిలో తాను కదులుతూ జాగృతమవుతాయి. అంతర్గత విషయాలన్నింటినీ బ్రహ్మరంధ్రం చూచుకుంటే బహిరంగ విషయాలన్నిటినీ తృతీయ నేత్రమైన ఆజ్ఞాచక్రం చూచుకుంటుంది. సావిత్రీ-కుండలినీ సాధనలను కలిపిచేస్తే ఫలితం కూడా అదేవిధంగా విశేషంగా ఉంటుంది. ప్రస్తుత సాధనాస్వరూపం కొంత ఇదే. ఇందు క్రమ క్రమముగా మెట్లు ఎక్కుతూ గాయత్రి, సావిత్రి, కుండలినీశక్తుల సిద్ధాంతము, ప్రయోగములు వివరింపబడతాయి.

శాస్త్రాలలో బ్రహ్మపత్నిగా వర్ణించబడ్డ ఈ సాధనా ప్రసంగాల వివరణ వస్తుంది. కాని గుర్తుంచుకోవలసింది, ఇదంతా అలంకారప్రాయ వర్ణన మాత్రమేనని, అర్థాలు వేరు అని. చేతనాశక్తి యొక్క కుటుంబ, పరివారం, మనుష్యులవలె కొంచెమేనా? అగ్నితత్వం యొక్క రెండు గుణాలు వేడి, వెలుతురు అనేవాటిని అగ్నికి భార్యలుగా వర్ణించుకోవచ్చు. ఆ విధంగా బాగుండకపోతే పుత్రికలు అని చెప్పుకోవచ్చు, ఆవిధంగా శాస్త్రాలలో వర్ణింపబడింది గూడా. సరస్వతిని ఒకచోట బ్రహ్మపత్నిగా, ఒకచోట బ్రహ్మ పుత్రికగా వర్ణించారు. ఇది స్థూల మానవ లోకాచార భాషలోగాక అలంకారిక వర్ణనగా గ్రహించాలి. ఆత్మశక్తి గాయత్రి. వస్తుశక్తి సావిత్రి. ఆత్మచేతన యొక్క ఊర్ధ్వగమనము, వ్యక్తిత్వం యొక్క వికాసము, శ్రేష్ఠమైన పనులలో నిమగ్నం కావటం, అత్యున్నతమైన ఆలోచనలు,

జీవన్ముక్తి, గాయత్రీ సాధనవల్ల కలిగే ఫలితాలు. కుండలినీ సాధనతో శరీరంలో ఉన్న ప్రాణ ఊర్జ యొక్క (ఇంధనం) నిద్రాణ వికృతులను నివారించే ప్రయాస గాయత్రీ సాధనలో అంతర్గతంగా ఉంటుంది. ఋణ, ధనధ్రువముల ధారయే విద్యుచ్ఛక్తి. రెండూ జోడించబడితేనే విద్యుత్తు ప్రవహిస్తుంది. గాయత్రిని, సావిత్రిని సమన్వయం చేస్తేనే సాధన యొక్క సమగ్ర ఆవశ్యకత పూర్తి అవుతుంది. సావిత్రీ సాధన భౌతికం మాత్రమేకాదు. ఆత్మిక లాభాన్ని పొందటానికి సదా గాయత్రీ సాధన యొక్క అవలంబనాన్ని తీసుకుని మొదలుపెట్టాలి. ఇదే కుండలినీ సాధన యొక్క ప్రారంభిక స్వరూపం. ఇది మనస్సనే తెరపైన స్పష్టంగా కనిపించకపోతే ముందు చెప్పే సాధన వృధా ప్రయాసే అవుతుంది.

ఆధ్యాత్మిక రంగంలో జ్ఞానభాగాన్ని దక్షిణమార్గమని పిలుస్తారు. దాన్నే నిగమ-రాజయోగము, వేదమార్గం అని గూడా పిలుస్తారు. రెండవదైన క్రియాభాగాన్ని వామమార్గం, ఆగమం, తంత్రం, హఠయోగం మొదలైన పేర్లతో పిలుస్తారు. ఈ రెండింటికీ ప్రతికూలత రావటం హాని కలిగిస్తుంది. కలహం, వినాశం కలుగుతుంది. దేవాసుర సంగ్రామాల కథలు చదివినప్పుడు ఎవరికీ ఆహ్లాదం కలుగదు కదా ! ఆ వర్ణనవల్ల వేదన కూడా కలుగుతుంది. కాని. దేవాసురులు ఇద్దరూ కలసి సాగర మధనం చేస్తే గొప్ప సంపద లభించింది. 14 అమూల్య రత్నాలు లభించాయి. గాయత్రి-సావిత్రీ సమన్వయ సాధన వల్ల ఈ ఫలితాలు కలుగుతాయి.

శివుడు-పార్వతీ వివాహం చేసుకొవటంవల్ల ఇద్దరికీ గల ఒంటరితనం దూరమయింది. వారిద్దరి సంయోగంవల్ల ఇద్దరు పుత్రులు కలిగారు. ఒకరు సిద్ధినిచ్చే గణపతి. రెండవవాడు అసురులను సంహరించే కార్తికేయుడు. ఒకదానితో ధర్మ సంస్థాపన జరిగితే రెండవదానితో అధర్మం నాశనం చేయబడుతుంది. గణేశుని యొక్క వరదానం ప్రజ్ఞ. కార్తికేయునికి ఆరుముఖాలు ఉన్నాయి. అవే షట్చక్రాలు. ఈ స్కందుని అవతరణతో, కుండలినీ మహాశక్తికి సంబంధించిన షట్చక్రములు, వాని ప్రభావ వర్ణన ముడిపడి ఉన్నవి.

జననేంద్రియ మూలంలో ఉన్న ఆధారాగ్ని పేరు కుండలిని. శివరూపమైన సహస్రారము ప్రఫుల్లితము, జాగృతము కావడంవల్ల రాలిపడే పరాగ మకరందమే శివుని యొక్క తేజస్సుగా వర్ణింపబడింది. కుండలిని అనే ఆధార అగ్ని దానిని గ్రహించింది. ఆరు కృత్తికలు దానిని పరిపక్వం చేశాయి. ఆ ఆరు కృత్తికలే ఆరు చక్రములు. ఆరు కృత్తికలచే పరిపోషింప బడ్డ ఆరు ముఖములు గల కార్తికేయుడు అలంకారిక రూపంలో షట్చక్రముల ప్రభావ పరిణామమేనని గ్రహించాలి.



షట్చక్రాలు ఏమిటి ? ఎక్కడున్నాయి ? ఎందుకున్నాయి ? ఏ స్థితిలో ఉన్నాయి ? వాని ప్రయోజనం ఏమిటి ? ఈ విషయాలను గురించి పెద్దగా చర్చించబోవటంలేదు. వీని ప్రయోగ-ఉపయోగముల స్వరూపం, విజ్ఞానంతో కూడిన వివేచన, ముందు ముందు యివ్వబడతాయి. ఇందు ఏ కుండలినీ శక్తి చర్చింపబడుతుందో, అందుకు మూలం ఏమిటో, ఏ భౌతిక మాధ్యమంతో ఆత్మికము యొక్క సాధ్య, ప్రయోజనాల యొక్క ఉన్నత ఉపలబ్ధి పొందగోరుతామో ? ఏ శక్తి పుంజాన్నే గురించి ఆలోచిస్తేనే శక్తి యొక్క మహత్వం అధికమవుతుందో, దేవాసుర సంగ్రామంలో అసురులు శక్తిని ఏవిధంగా సముపార్జించారో, వాటిని నికృష్ట ప్రయోజనాలకు ఏ విధంగా ఉపయోగించారో, తరువాత విష్ణుభగవానుడు ఉన్నత స్థాయికి చెందిన ఆత్మశక్తిని ప్రయోగించి వానిని నిర్మించాడో, దేవత్వంతోపాటు ఎప్పుడు ఆ శక్తి సాధన జోడింపబడితే అప్పుడు ఫలిస్తుంది. ప్రజల హితాన్ని కోరి దూరదృష్టితో సాధన చేస్తేనే ఉపలబ్ధి శాశ్వతంగా ఉంటుంది. అసురులు మొదట సాఫల్యాన్ని పొందినట్లే కనిపిస్తుంది. కాని అది మాయావీ సిద్ధి మాత్రమే. శుక్రాచార్యుడు కుండలినీ విద్యాపారంగతుడు. ఆయన తన శిష్యులైన అసురగణానికి ఈ సాధనావిధిలో శిక్షణ ఇచ్చాడు. బృహస్పతి దేవగురువు. ఆయన యోగులకు, తపస్వులకు, బ్రహ్మవేత్తలకు శ్రేయస్సును కోరేవారికి గాయత్రీ మంత్రమనే మొదటి మెట్టునందించి, వారిని సుపాత్రులనుగా దేవతలతో సమానులుగా తయారు చేశాడు. ఆయన కూడా కుండలినీ సాధన ప్రయోగాలలో శిక్షణనిచ్చాడు. కాని, వాని నియోజనము సదా శ్రేష్ఠత సంవర్ధనంలోనూ, పరహితానికి మాత్రమే. ఆత్మవేత్తల ముందు కొన్ని [illegible]తిక సమస్యలుంటే అవి ప్రారంభిక శిక్షణ తరువాత సావిత్రీ శిక్షణ అవలంబనంగా తీస[illegible]టానికి మాత్రమే. దధీచి, భగీరథుడు, లోమశుడు, శృంగి, విశ్వామిత్రుడు మొదలైనవారు సావిత్రీ సాధనతోనే భౌతిక పురుషార్థాలలో సంపన్నులైనారు. వారు చేయవలసిన పరమార్థ ప్రయోజనం కొరకు మార్గ, ఉపక్రమ, విధి విధానాలలో మార్పులు చేయబడ్డాయి. అర్జునుడు, హనుమంతుడు మొదలైనవారు ప్రాపంచిక అవరోధాలను శమింపజేయవలసివచ్చింది. వారు గూడా ఆధ్యాత్మిక క్షేత్రంలో భౌతిక శాఖయైన సావిత్రీ - కుండలినీ సాధననే చేశారు. నేను చేసిన సాధన గూడా ఇందుకే నిర్దేశించబడింది. ఉద్దేశాన్ని బట్టే కదా ఫలితం ఉంటుంది.

సావిత్రీ సాధనతో కలిపి కుండలినీ సాధన చేస్తే, విచిత్రమైన పరిణామాలు కలుగుతాయి. విద్యుచ్ఛక్తితో వందలాది ప్రయోజనాలు కలగడం మనకు కనిపిస్తూనే ఉన్నది. విద్యుత్తు క్రిమిటోరియం (దహనశాల)లో తేలిగ్గా పని జరిగిపోతుంది. అగ్నితో

అన్నం వండటమే ప్రయాసతో కూడినది. ఆధ్యాత్మిక క్షతి గూడా సుపాత్రులైన సాధకులకు కలగదు. తమ గమ్యాన్ని గూడా త్వరగా చేరుకుంటారు. వారికి ఈ విధానం శ్రేయస్కరం గూడా. విశుద్ధ కుండలినీ సాధన తంత్రమార్గ వామమార్గ సాధనలలోకేవస్తుంది. సావిత్రీ, గాయత్రీ,కుండలినీ సమన్వయ సాధన దక్షిణ మార్గ ప్రాధాన్యతను కలిగి వుంటుంది.

భగవంతుడు వసుధ వికట. సంకటాలలో పడినప్పుడు, వరాహ, నరసింహ, పరశు రామ రూపాలను ధరించాడు. శివునికి భోలా బాబా, అఘోరదానీ అనే పేర్లున్నాయి. ఆయన గూడా దక్ష ప్రజావతి వట్ల క్రుద్ధుడైనప్పుడు వీరభద్రుని ఉత్పన్నం చేసి దక్షుని అహంకారాన్ని నాశనం చేశాడు. ఆపత్కాలంలో శమన – మర్ధన ప్రయోగాలు చేయబడ్డాయి.

అవతారశక్తులు, ఉన్నతస్థాయి ఆత్మలు, పరిస్థితులనుబట్టి ఈ పనులను ఇంకొకరితో చేయిస్తారు. వారు తమ శక్తిని క్షీణింపజేసుకోరు. విశ్వామిత్రుడు తానే యజ్ఞాన్ని రక్షించుకోగలడు, కాని క్రోధము, ఆవేశము వర్చస్సుకు నష్టం కలిగిస్తాయి. మారీచుని ఆటకట్టించడానికి ఆయన రామ, లక్ష్మణుల వంటి క్షత్రియ బాలకులను ముందు పంక్తిలో నిలబెట్టి, బల, అతిబల విద్యలను నేర్పి రక్షణ కార్యాన్ని చేయించాడు. సమర్ధ రామదాసు ఛత్రపతి శివాజీతోను, చాణక్యుడు చంద్రగుప్తునితోనూ చేయించిన కార్యక్రమాలను స్వయంగా నిర్వహించగలిగినవారే. వారు తలచుకుంటే, ఇక్కడ వారికి ముఖ్యమైన విషయం బ్రహ్మతేజస్సుని కోలుపోకుండా ఉండటం. అది వారికి అతి మూల్య సంపదగాబట్టి, దానిని ఇంతకంటే అతి మూల్యమైన విషయాలకు ఉపయోగించవలసి ఉన్నది. ఈ విధంగా, సావిత్రి లేక కుండలినీ శక్తుల సమన్వయ సాధనతో తనని, పరాయి వారిని కూడా సాధారణమైన స్థాయికి చెందిన సంకటాలను నివారించవచ్చు. ఉచితమైనంత మేరకు అంతర్గత వైభవాన్ని, సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు.

ఒక వ్యక్తి యొక్క సాధన వల్ల సంపాదించిన సామర్థ్యముతో, ఇతరులయిన అనేకుల మరియు ఇప్పటివరకు గల వాతావరణాన్ని పరివర్తన చేయడం, అన్ని పరికరాలలోను మంధనం చేసి, ఆమూలాగ్రంగా పరివర్తన చేయవచ్చు. ఇది సత్యం. ఇతరులకు శక్తిని పంచిపెట్టనుగూడావచ్చు. ఆత్మశక్తి గలవారు ఏ సామర్థ్యాన్ని తమ కొరకు శక్తిని పొంది, వాటిని ఉచితమైన పనులకు ఖర్చు చేస్తారో, దానిని సృష్టి నియమాలకు లోబడి బ్యాంకులలో డబ్బుని వడ్డీకి తిప్పినట్లు తిప్పవచ్చు. ధనికుడు తన ధనంలో కొంతభాగాన్ని దానం చేసినట్లుగా యోగి కూడా సమిష్టిగత కష్ట నష్టాలు వచ్చినప్పుడు తన శక్తిని సత్పాత్రులైన



ఇతరులకు దానం చేయవచ్చు. కుటుంబానికంతటికీ సంపాదించే వ్యక్తి ఒక్కడే కావచ్చు. కుటుంబంలోనివారంతా విడివిడిగా సంపాదించి కూడబెట్టవలసిన అవసరం లేదు. అందరూ దానినే వారి అవసరాలకు వినియోగించుకోవచ్చు.

కుండలినీ జాగరణ చాలా కష్టమైన పని. ఇది విద్యుచ్ఛక్తితో ఆటలాడటం వంటిది. ప్రమాదాలతో కూడినది. కుండలినీ జాగరణ ప్రయోగాలలో మార్గదర్శకులకి, సత్పాత్రుల లోటువల్ల కొందరు పిచ్చివారు కావడం కనిపిస్తుంది. కొందరికి పక్షవాతం వచ్చిన దాఖలాలు కూడా ఉన్నాయి. డ్రైవింగు ఎవరి వద్ద నేర్చుకోకుండా పుస్తకాలు స్వయంగా చదివి కారు నడిపితే ప్రమాదాలు జరుగుతాయి. చక్కగా నడపడం నేర్చుకున్నవారు కారు నడపటం నల్లేరు మీద బండి నడకవలె ఉంటుంది. తానేగాక ఇతర ప్రయాణీకులుగూడా సురక్షితంగా గమ్యస్థానం చేరగలరు. కుండలినీ జాగరణ యొక్క మహత్వం, రిద్ధి, సిద్ధులు లభించే విషయం, ప్రతిఫలం, వీటిని గురించి తెలుసుకోవచ్చు. కాని కుండలినీ జాగరణ చాలా సరళమైన విషయంగా తీసుకుని మార్గదర్శకుని సహాయం తీసుకోకుండా తనంతట తానే పట్టీలు కొట్టడం కూడని పని. ఈ విషయంలో దూకి, ముందువరుసలో నిలబడగలగటం సాహసంతో కూడిని పని. ప్రమాదంలో కూడా ఏమీ తక్కువ కాదు.

గాయత్రీ, సావిత్రీ, కుండలినీ, సమన్వయ సాధనల విషయంలో చర్చా సాధనా ప్రయోజనాల హేతువు ఎంత సావధానంగా చేయబడుతున్నదంటే లోకులకు అది గొప్ప ఆకర్షణీయమైన విషయంగా మారింది. రహస్య విజ్ఞానం కావటంవల్ల దానిపై తెరవేయబడింది. కాని కుండలినీ విజ్ఞానం యొక్క సిద్ధాంతం, స్వరూపం, వ్యవహారం తెలుసుకోవటం గూడా అవసరమే. దీని లోపంవల్ల బుద్ధిమంతుడైన వ్యక్తి ఎవరైనా తనంతట తానే తన విధానంలో ప్రయత్నం చేయవచ్చు. విషయం తెలియకపోవటంతో దీని అన్వేషణ, ఫలితాలు పొందటం నిశ్చయంగా కష్టసాధ్యం, సమయ సాధ్యం. విజ్ఞానం యొక్క మహత్వపూర్ణ విషయాలను తెలుసుకోడానికి హద్దులు లేవు. ప్రయోగం చేయడానిక మాత్రమే హద్దులున్నాయి. శబ్దభేది బాణాన్ని సరిగా ప్రయోగించటం చేతగాకపోతే అది ప్రయోగించిన వాటినే పొట్టన పెట్టుకోవచ్చు.

కుండలినీ సాధనను పత్ర, పుష్పాలతో పూజ చేసేటంత తేలికగా తీసుకోవద్దు. ఆటలాడుకోవద్దు. అందుకు పాత్రత అనేది తప్పనిసరి. సాధన ప్రారంభించే ముందు బాగా విషయం తెలిసిన మార్గదర్శకుని సహాయం తీసుకొని తీరాలి.

③

# కుండలినీ సాధనతో ప్రాణాగ్ని ప్రజ్వలనం

కుండలినీ జాగరణ పైకి లేవటం చాల కష్టమైన పని. అది ప్రవాహానికి అడ్డుకట్టవేయటం వంటిది. సంయమము లేకపోతే ఉత్సాహం ఆనందము కలుగుతాయి.

ప్రసన్నత కూడా కలుగుతుంది. జిహ్వ ఇష్టమైన వాటి నన్నిటినీ రుచి చూడాలని లొట్టలు వేస్తూనే ఉంటుంది. ఎన్ని తిన్నా తనివితీరదు. ఎక్కువ తినటం అలవాటు క్రింద మారుతుంది. జననేంద్రియం విషయంలో గూడా అంతే. కాముకుల ఆలోచనలు ఆకాశ, పాతాళాల నంటుతూ ఉంటాయి. క్రియలో అతివాదక లాలస ఉంటుంది. వ్యభిచారికి మానసిక తృప్తి వుండదు. శారీరకంగా కృంగిపోతాడు. కాని మనస్సుమాత్రం విభిన్నతల కోసం అతిగా కానాలనే కాంక్షతో అర్రులు జాచుతూనే వుంటుంది. ఇదే విధంగా అన్ని ఇంద్రియాల విషయం కూడా. మనస్సు పదకొండో ఇంద్రియం, దానికి మూడింటి మీద రుచి, అవి లోభం, మోహం, అహంకారం. శరీరమంతటా ఆలస్యం, ప్రమాదం అలముకుంటాయి. సామాన్య జీవనరీతి ఈ విధంగా ఉంటుంది. పశువుల వలె, పిశాచాలవలె మనుషులు దుష్ప్రవృత్తుల వంకకు దిగజారిపోతున్నారు. ఈ ప్రవృత్తిని అరికట్టటం అనేది అసాధారణమైన ప్రయత్నం. సముద్రంలోని ఉప్పునీరు బాష్పీ కరణం చెంది మంచినీటి ఆవిరిగా ఆకాశ గమనం చేసేటట్లుగా చేయటం మరీ కష్టమైన పని. బావులలోనీటిని, చమురు బావులలో నుండి చమురును వెలికి తీయటం ఇంకా ప్రయాసతో కూడినపని. ఎన్నో పరికరాల అవశ్యకత ఉన్నది. పైకి లాగటానికి క్రేన్‌ల వంటి వాటితో పని ఉంటుంది. వాటిని అమర్చటం, కార్యక్రామానికి పూనుకోవడం ఇంకా కొంత పని. అందుకు సుశిక్షితులైన ఇంజనీర్లు కావాలి. వారికి జ్ఞానంతోపాటు తత్పరత కూడా కావాలి. తన్మయం చెందగలగాలి.



కుండలినీ సంయమము, జాగరణ, ఉత్థాపన ఈ మూడూ ఒకదాని కంటె ఒకటి కఠినమైనవి. ఇంద్రియ సంయమము, మనో సంయమముతో పాటు విచార సంయమం, అర్థసంయమం, సమయసంయమం గూడా గుర్రానికి కళ్ళెం వేసినంతగా, ఏనుగుకు అంకుశంలాగా అదుపులో ఉంచుకొని, కోరిన ప్రయోజనం కోసం వాటిని బలవంతంగా ఉపయోగించాలి. నీరు ఎప్పుడూ పల్లానికి పారటం దాని లక్షణం. ఆ ప్రవాహాన్ని వేలాది అడుగుల పైకి పంపుచేయటానికి శక్తివంతమైన మోటారు పంపు సెట్టును ఉపయోగించాలి. అది చాలా ప్రయాసతో కూడిన పని.

సంయమంతో కూడిన ప్రాణాగ్ని ప్రజ్వలన ప్రయత్నములో ఉన్న సాధకుని వికసిత ఆత్మ చేతనలు దేవశక్తుల రూపంలో సాకారంగా పని చేస్తాయి. దీనికి ఉదాహరణలు కొన్ని సుప్రసిద్ధాలే. మహాత్ముడైన జడ భరతుడు రాజర్షి భరతుని అవతారమే. సింధురాజు రహూగణునికి పల్లకి మోస్తూనే ఆత్మజ్ఞాన ప్రదానం చేశాడు. ఒకసారి ఆయనను ఒక దస్యు సేనాపతి పట్టుకొని భద్రకాళి ముందు బలి ఇవ్వటానికి నిలబెట్టాడు. వధించటానికి పురోహితుడు ఖడ్గం తీసుకొని వచ్చాడు. జడభరతుడు నిర్వికారంగా నిలబడ్డాడు. ఆయన ఆత్మ తేజస్సుతో భద్రకాళి జాగృతమయింది. ఆమె పురోహితుని చేతిలో కత్తిని లాక్కొని దుర్మార్గులనందరినీ సంహరించింది. ఆత్మశక్తి, ప్రచండ శక్తి అంతులేని సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. శరీర విద్యుత్తు జాగృతమైనపుడు ఆగ్నేయాస్త్రంలా పని చేస్తుంది. ఎంతటి ప్రతి కూల పరిస్థితులనైనా నిలువరిస్తుంది.

శివుని భార్యే సతీదేవి. తన తండ్రి దక్షుడు చేసే యజ్ఞములో అవమానాన్ని పొంది, యోగాగ్నితో తన శరీరాన్ని భస్మం చేసుకున్నది. సుతీక్షణ ఋషి శ్రీరాముని దర్శించి కోరికలన్నీ తీరగా, తన శరీరాన్ని యోగాగ్నిలో హోమం చేసుకున్నాడు. నలమహారాజుపత్ని దమయంతి అడవిలో తన శీల సంరక్షణ కోసం వ్యాధుని నేత్రదృష్టితో భస్మం చేసింది. ఇవన్నీ గూడా నిద్రాణమై ఉన్న శరీర భాండాగారంలోని శక్తులను జాగృతం చేసుకోవటంతో జరిగాయి.

నిద్రితమైనదాన్ని జాగృతం చేయటం అనేది కష్టాలను ఎదుర్కోవటమే. నిద్రిస్తున్న పిల్లలు, పెద్దలు కూడా బలవంతంగా నిద్రలేపితే చాలా కోపిస్తారు. నిద్రిస్తున్న సర్పాన్ని నిద్రలేపటం చాలా ప్రమాదం. పరమాణువు లోపల అపారమైన శక్తి నిద్రాణమై ఉంటుంది. దాన్ని జాగృతం చేయటం వల్ల అణువిస్ఫోటం కలిగి సర్వనాశనం చేస్తుంది.. నాగసాకి, హీరోషిమాలలో అణుబాంబులను ఉపయోగించటం వల్ల ఎంత హాని జరిగింది

మనకు తెలుసు. అందులో లక్షలాది మంది మరణించారు. పర్వతాలుకరిగిపోయి గాజుప్రవాహాలుగా ప్రవహించాయి. దానంతటదే అగ్నిపర్వతం పేలిపోవటంవల్ల కొలంబియాలోనూ, మెక్సికోలోనూ జరిగిన సర్వనాశనం గురించి మనం విన్నాము. హెలెనాలో అగ్ని పర్వతం పేలుపోయి ఒకవారం రోజులు వెలుతురు కనిపించలేదు. నల్లటి ధూళి ఆకాశాన్ని కప్పి వేసింది. నిద్రాణమైన కుండలినీ శక్తి అటువంటిది. నిద్రిస్తున్న కుంభకర్ణుని నిద్ర లేపటానికి ఏనుగులతో తొక్కించవలసి వచ్చింది. కుండలినీ విషయం అటువంటిదే. అది ప్రసుప్తమైన స్థితిలో దైనిక జీవనంలో అన్ని పనులూ మామూలుగానే జరిగిపోతాయి. రైలుకు కొత్త ఇంజను తగిలించినప్పుడు పూర్తి వేగంతో కదులుతుంది. కుండలినీ సాధన చేసేవానికి మొదట్లో ఈ ప్రమాదాలుంటాయి. దాని చమత్కారం మామూలు పిల్లగాలి వీచినట్లుగాకా తుఫాను వలె ఉంటుంది. సుడిగాలి వలె సుడిగుండం వలె ఉంటుంది, "మహాయోగ విజ్ఞానం" లో ఋషులు చెప్పిన మాటలు.

మూలాధారే ఆత్మశక్తిః కుండలినీ పరదేవతా
శాయితాభుజగాకారా సార్ధత్రయ బలాన్వితా
యావత్సా నిద్రితా దేహే తావజ్జీవః పశుర్యథా
జ్ఞానం నజాయతే తావత్ కోటియోగ విధేరపి
ఆధారశక్తినిద్రాయాం విస్వంభవతి నిద్రయా
తస్యాంశక్తీ ప్రబోధేన త్రైలోక్యం ప్రతిబుధ్యతే

ఆత్మశక్తి కుండలినీ మూలాధార చక్రంలో మూడున్నర చుట్టలు చుట్టుకుని పామువలె నిద్రిస్తూ ఉంటుంది. అది నిద్రిస్తూ ఉన్నంతకాలం, జీవుడు పశువు వలెనే ఉంటాడు. ఎంత ప్రయత్నం చేసినా జ్ఞానం కలగదు. ఆధారశక్తి నిద్రిస్తున్నంతకాలం అతని ప్రపంచమంతా గూడా నిద్రిస్తూనే ఉంటుంది. జాగృత మైనపుడు అతని భాగ్యము, ప్రపంచమూ కూడా నిద్రలేస్తాయి.

పాణాగ్ని ప్రజ్వలన, ఉద్దీపన, లోపల అపరిమితమైన గందరగోళాన్ని సృష్టిస్తాయి. తుఫానుగానీ, సుడిగాలిగానీ వచ్చినపుడు పూరిపాకల నన్నిటినీ లేపుకుపోతాయి. ఎండుఆకుల నుండీ, ధూళికణాల వరకు ఆకాశాన్నందుకుంటాయి. నదిలో సుడిగుండం నావను తల్లక్రిందులు చేస్తుంది. సముద్రంలోని సుడిగుండం స్టీమర్లనే పాతాళానికి



పంపిస్తుంది. విశిష్టమైన గతిశీలత అటువంటి అదృశ్యాలను ఉత్పత్తి చేస్తుంది. పిడుగు పడినప్పుడు దాని చుట్టు ప్రక్కల అంతా తగలబడిపోతుంది.

కుండలినీ జాగరణలో కూడా అటువంటి ప్రమాదము ఉన్నది. దానికి సాహసము ఒక్కటే చాలదు. వివేకం కూడా అవసరం. ఆలస్యం, ప్రమాదం అనేవి కూడనవి. గారడీవాడు తీగమీద నడుస్తున్న రీతిలో, కుండలినీ జాగరణ ప్రక్రియలో సాధకుడు అప్రమత్తంగా ఉండాలి. లేకపోతే ప్రమాదం జరుగుతుంది.

ఈగలు, దోమలు రోజుకు కొన్ని గుట్టలకొద్దీ గ్రుడ్లు పెడతాయి. చేపలు గూడా ఒకేసారి వందల, వేల గ్రుడ్లు పెడతాయి. వాటికి పిల్లల పాలన, పోషనల గురించిన శ్రద్ధ వుండదు. కాని మనుష్యుని విషయంలో గర్భస్త శిశువు విషయంలో జాగ్రత్త వహించాలి. తల్లి మరణంతో సమానమైన ప్రసవ వేదన పొంది బిడ్డను కంటుంది. కొన్ని సంవత్సరాల వరకూ ఆహార, విహారాలలో, ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహిస్తుంది. కుండలినీ జాగరణ విషయంలో ఈగలకూ, మనుష్యులకూ, ఉన్నంత వ్యత్యాసం ఉన్నది. అది తేలిక విషయం కాకపోగా కష్టతరమైనది. బాధ్యతతో కూడుకున్నదీను. అందులో అప్రమత్తం కావాలి. లేకపోతే ప్రమాదం, భయం కలుగుతాయి.

తేళ్ళ పుట్టుక విచిత్రంగా ఉంటుంది. తల్లితేలు కడుపులో పిల్లలు పెరిగి పెద్దవై చివరకి తల్లి శరీరాన్ని చీల్చుకొని బయటికి వస్తాయి. లోపల ఉన్నప్పుడు తల్లి కడుపులోని మాంసాన్నే ఆహారంగా ఆరగిస్తాయి. తల్లి పొట్ట పగిలి మరణిస్తుంది.

కుండలినీ సాధన వల్ల కలిగే సిద్ధులు గూడా ఈ విధంగానే ఉంటాయి. అవి జాగృతమైనప్పుడు, శాస్త్రకారుల వాక్యాలననుసరించి సాధకుని రక్తాన్ని పీల్చి మాంసాన్ని తినివేస్తాయి. అస్తిపంజరం మాత్రమే మిగులుతుంది. ఇది ఒక విధమైన కాయకల్పం. ముసలిదైన శరీరాన్ని వదలి కొత్త అంకురం చిగురు తొడిగినట్లుగా ఉంటుంది. తోటమాలి ఏవిధంగా చిన్న మొక్కలకు నీరుపోసి శ్రద్ధగా పెంచి పెద్దజేస్తాడో, పూలు పూయించి ఫలవంతం చేస్తాడో ఆవిధంగా చేయాలి. కుండలినీ జాగరణలో సాధకుడుతనంతట తానే సంచితకుసంస్కారాలను కషాయ కల్మషాలను బయటకి నెట్టివేయాలి. కొత్త మొగ్గలచే సుసంస్కారాలను తొడిగి, పూలు పూయటం ప్రారంభిస్తుంది. బాధలు ఎల్లకాలం ఉండవు. శిశిరం వెళ్ళిపోయి, నవ వసంతం వస్తుంది. జీవితంలో శోభా, సంపదలు దృష్టి గోచరమవుతాయి.

కుండలినీ జాగరణ ఒకరకమైన అగ్ని పరీక్ష, బంగారాన్ని పుతం పెట్టి శుద్ధి చేసేటప్పుడు దాంతో కలసివున్న ధాతువులన్నీ మండిపోతాయి. మేలిమి బంగారం ఏమీకాదు. ఇంకాదాని కాంతి, శోభ పెరుగుతుంది. అప్రామాణికతపట్లవున్న సందేహం పటాపంచలైపోతుంది. కుండలిని జాగృతమైన సాధకుడు అపారశక్తిశాలి కాగలడు. శరీరస్థితి పూర్వం వలెనే ఉండవచ్చుగాని లోపల విద్యుత్తు జాగృతమై, అంతర జాగరణతో బాహ్య వాతావరణ పరివర్తన ఉభయ పక్షాలకీ ప్రయోజనాలను సాధిస్తుంది.

అగ్ని ప్రజ్వలించటం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. బురద, నెమ్ముగల కుండలు, ఇటుకలు ఆవంలో పెట్టి కాల్చినప్పుడు చక్కగా గట్టిపడతాయి. ధాతువులు శోధింపబడతాయి. ఇంకా ఎన్నో పనులు జరుగుతాయి. కుండలినీ యొక్క అగ్ని లోపల జ్వలించినప్పుడు చలి వెంటనే దూరమవుతుంది. అగ్నితో ఆకలిమంటను ఆర్పే చక్కని వంటకాలు తయారౌతాయి. ఇలా తనకు కలిగేవి బహిరంగంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. లోహకారుడు, కుమ్మరి, అగ్నిని ఎన్నో వస్తువులను తయారుచేస్తాడు. కుండలినీ జాగరణ వలన భౌతిక ప్రయోజనాలు చాలా ఉన్నాయి. అనేక కష్టాలు నివారింపబడతాయి. ఉపయోగించే అనేకమైన ఉపకరణాలు దొరుకుతాయి. అగ్నిని దేవపూజనానికి గూడా ఉపయోగిస్తాం. దేవశక్తులతో పరిచయానికి, సాన్నిహిత్యానికి అగ్ని ఉపయోగపడుతుంది. అగ్నితో, గాస్‌వెల్డర్ సహాయంతో రెండు లోహపు ముక్కలను కలిపి అతుకుతారు. అవి శాశ్వతంగా అతుక్కుపోతాయి. దైవీ ఉపాసనలో సాధారణంగా భావనాత్మకమైన ఆటు పోట్లు వస్తుంటాయి. భక్తిభావన ఆవేశం పెచ్చుమీరితే పాలు పొంగినట్లు అది తాత్కాలికమైతే, కుండలినీ శక్తి జాగృతమైనప్పుడు ఆ భావన శాశ్వతంగా ఉంటుంది.

సంచిత సంస్కారాలు నశిస్తాయి. గరిక వేసవికాలంలో ఎండిపోయి మళ్ళీ వర్షాలు కురిసినప్పుడు చిగురిస్తుంది. మనుష్య సంస్కారాలు గూడా ఈ విధంగా మళ్ళీ మళ్ళీ చిగురిస్తుంటాయి. విశ్వామిత్రుడు కఠోర తపస్సు చేసికూడా మేనకకు లోబడటం జరిగింది. గృహస్థయి సంతానాన్ని గూడా పొందాడు. కాని సంస్కారాలు సమూలంగా దహింపబడితే అటువంటివి తిరిగి తల ఎత్తే ప్రమాదం వుండదు. శుకదేవుని పరిస్థితి ఆయన తండ్రి వ్యాసుని పరిస్థితికి భిన్నంగా వుండేది. వ్యాసులవారు తల్లి కోరిక మీద అంబిక, అంబాలికలతో సంసారం చేసి పిల్లలను కన్నారు. శుకదేవులు జన్మించగానే తపస్సు



చేసుకోవడానికి అడవులకు వెళ్ళిపోయారు. తండ్రి దగ్గర్నుంచి ఎందరో ఆయనను ఆపాలని ప్రయత్నం చేసినా ఆయన ఆగలేదు. ఇంద్రుడుఆయనను పరీక్షించటం కోసం రంభాది అప్సరస గణాన్ని పంపితే వారికి చక్కగా కబుర్లు చెప్పి పంపించేశారే గాని చలించ లేదు. దీనినే కుసంస్కారాలను దహింపచేయటం అంటారు. చెట్టును కొట్టివేస్తే తిరిగి చిగురించి, పెరిగి పెద్దదవుతుంది గాని సమూలంగా దహనం చేస్తే శాశ్వతంగా నశిస్తుంది. కుండలినీ శక్తి సంచిత, ప్రారబ్ధ, ఆగామి అనే మూడు కర్మలను భస్మం చేసి వేస్తుంది. ఇందు తపింపబడిన సాధకుడు కాలిన ఇటుకవలె గట్టిపడతాడు.

ఆయిర్వేదం తెలిసినవారు రస, భస్మాలను తయారు చేస్తారు. శతపుటీ, సహస్రపుటీ, గజపుటీ అనే అగ్ని సంస్కారాలుచెప్పబడ్డాయి. వాటిని సంజీవనితో పోలుస్తారు. ఇది అగ్ని సంస్కారం కూడా. కుండలినీ యోగాగ్ని అనికూడా పిలుస్తారు, ఇది ఒక విధంగా ప్రాణాగ్ని ప్రజ్వలన యజ్ఞ ప్రక్రియ.

ఇందులో పక్వం చేయబడిన సాధకుడు సామాన్య ధాతువులు రస, భస్మములుగా మారి సంజీవనితో సమానం అయినట్లుగా అవుతాడు. కుండలినీ అగ్నిలో తపించబడిన వ్యక్తి గూడా ఈ విధంగా అసామాన్యుడు కాగలడు. వాని శక్తి అసామాన్య రూపంలో వికసితమవుతుంది.

ఆవిరి బయటకి పోతుంటే దాని శక్తి తెలియదు. అది బంధింపబడి వుంటే రైలింజనుపెట్టెలతో సహా పరుగులు పెట్టడం మనంచూస్తూనే వున్నాము. ఈ విధంగా శరీరమంతటానిద్రాణమైవున్న ఇంధనశక్తి కుండలినీ జాగరణ ప్రయోగంవల్ల కేంద్రీకృతమవుతుంది. ఆత్మిక సిద్ధులు. భౌతిక సిద్ధులు అనాయాసంగా శక్తివంతమై లేచి నిలచి అనేక ప్రయోజనాలను సమకూరుస్తాయి.

మనుష్య శరీరంలో శక్తివంతమైన విద్యుద్భాండా గారం నిండి వున్నది. అది అంతా చెల్లాచెదరై వుంటుంది. సాధారణంగా దాన్ని సమీకరించి మూలాధార చక్రంలో కేంద్రీకరణం చేస్తే దాని పరిణామం గూడా సువిస్తృతమైన ఇంధన శక్తి యొక్క ఏకీకృత స్థితిని పొందటం జరుగుతుంది. ఈ కేంద్రీకృతభూతమైన విద్యుచ్ఛక్తిని ఉపయోగించటం వల్ల ఆశ్చర్య జనకమైనటువంటి సత్ఫలితాలను పొందవచ్చు.

④

# ఆత్మ విజ్ఞాన సాధన యొక్క రహస్య తత్వజ్ఞానం

ఉల్లిపాయలో పొరలు వలిచినకొద్దీ వచ్చినట్లుగా, అరటి బోదెను చీల్చినకొద్దీ లోపల పొరలు వచ్చినట్లుగా, అదేవిధంగా పదార్థాలను విభజిస్తే అతి చిన్నదైన పరమాణువు వస్తుంది. అది అత్యంత సూక్ష్మంగా కనిపించినా, దానిలో గూడా విడి భాగాలున్నాయి. దాని మధ్యలో న్యూక్లియస్ ఉంటే, న్యూక్లియస్ చుట్టూ, ఎలక్ట్రానులుతిరుగుతూ వుంటాయి. న్యూక్లియస్‌లో ప్రొటానులు, న్యూట్రానులు కలసి వుంటాయి.

సౌరమండలము ఒక వలయం, దాని పరిధిలో నవగ్రహాలు, వాటి 43 ఉపగ్రహాలూ వాటి వాటి కక్ష్యలలో తిరుగుతూ ఉంటాయి. పరమాణువు గూడా సౌరమండలం వంటిదే. అందులో నుండి ఒక న్యూట్రాన్ వెలువడి ఢీ కొంటే గొప్ప విస్ఫోటం జరిగి పర్వతాలు గూడా ఎగిరిపోతాయి.

స్థూలాన్ని సూక్ష్మం చేసిన కొద్దీ దాని శక్తి పెరిగిపోతున్నట్లుగా మనకు స్పష్టమవుతుంది. శరీరంలో కోట్లాదిగా జీవకోశికలున్నాయి. వాటి అంతరాళంలో జీన్స్ దాగివున్నాయి. అందులో ఒక్కొక్క దానిలో ఒక్కొక్క ప్రాణి యొక్క ప్రోటో టైప్ (Prototype) నిహితమై వుంటుంది. ఇదే విధంగా ప్రతి మనిషి శరీరంలోనూ, సమిష్టిగత బ్రహ్మాండములో వలెనే కోట్లాది ప్రాణులు నివసిస్తూ వుంటాయి. ఇందులో ఒకటి సంపర్క సమయంలో స్త్రీ గర్భకోశంలో ప్రవేశిస్తుంది. అంతే, అంతటితో ఒక గర్భధారణ జరుగుతుంది. దానితో ఒక ప్రత్యేక శక్తి ప్రత్యేక శరీరం తయారవుతుంది. తొమ్మిది నెలలకు భ్రూణము పరిపక్వమై తల్లి గర్భం నుండి బయటపడి ప్రపంచంలోకి వస్తుంది.

ఈ నవజాత శిశువులో తల్లిదండ్రుల, తాత, నాయనమ్మ అమ్మమ్మల శారీరక మానసిక విశేషాలు సమావేశమై వుంటాయి. ఈ విశేషతలు విభూతుల రూపంలో ఎంత సూక్ష్మంగా



వుంటాయంటే, జీవన ప్రాణం జీన్స్ (GENEs) యొక్క సూక్ష్మాతి సూక్ష్మ విశ్లేషణ చేసిన తరువాత గూడా వస్తుస్థితి యొక్క అడ్రసు తెలియదు. వాటి స్థితి, ప్రకటితమయ్యేది, శిశివు పెరిగి పెద్దవాడై, తన విశేషతలను స్పష్ట రూపంలో ప్రకటించినప్పుడే. శిశువు యొక్క విశ్లేషణ చేసినప్పటికీ ఆ పరంపరాగత ప్రకృతి వివరం పట్టుకోలేము. ముఖ కవళికలను బట్టి, శరీరాకృతిని బట్టి కొంచెం తెలుస్తుంది. సూక్ష్మత చిరకాలం వరకూ అపరిచిత స్థితిలోనే వుంటుంది. సమయానుసారంగా పరిపక్వమైనప్పుడు తన స్థితిని, శక్తిని తెలియజేస్తుంది.

సూక్ష్మంలోపల సూక్ష్మానికి ఇంత విలువ ఉన్నది. ఉల్లిపాయ పొరలు, అరటి తూటలు ఉదహరించబడటం ఇంతటి మహత్తర విషయంలో పరిహాసాస్పదం అవుతుంది.

విత్తనాలను కుప్పగా పోగుచేసినట్లయితే, వాటి రంగు రూపం, బరువు వీటిలో చాలా తేడా కనిపిస్తుంది. కాని వాటిని నాటిన తరువాత అవి మొలకెత్తి, పెరిగి, పెద్దచెట్లు అయిన తరువాత పూలు పూసి పండ్లు కాస్తాయి. పెద్ద చెట్లలో తేడా బాగా కనిపిస్తుంది. పూల ఆకృతి, సుగంధం, ఫలముల యొక్క స్వాదుగుణములో అంతరం విశేషంగా కనిపిస్తుంది. వానిలోని వైవిధ్యం, బీజంలోనే దాగివుంటుంది. అది మొదట్లో మన కంటికి కనిపించదు.

మానవ శరీరంలోని కోశికలలో సామాన్యంగా ఆకృతి అంతా ఒకటిగానే వుంటుంది. కానీ లోపల ఎన్నో రహస్యాలు దాగి వుంటాయి. దాని విషయం ఏ కొంచెం తెలిసినా ఆశ్చర్యజనకంగా వుంటుంది. భౌతిక విజ్ఞాని (PHYSICIST) ఈ పర్యవేక్షణలో స్థూల భాగాన్ని మాత్రమే గమనిస్తాడు. శరీరంలోని కోశికలు ఎంతటి విభిన్న గతి విధులను కలిగి ఉంటాయో, విడి విడి పనులు చేస్తుంటాయో, ఈ విషయాలలో కొన్నిటిని శరీర విజ్ఞాని గమనించి వంశాను క్రమ లక్షణాలను పసికట్టవచ్చు. ఈ ఆధారంతో చికిత్స, శస్త్రచికిత్స చేస్తాడు. మనుష్యుని జీవనశక్తి యొక్క క్షమత, సంభావనలను అంచనా వేస్తాడు.

కాని గుర్తుంచుకోవలసిన విషయం, జీవము కనబడే పదార్థాలతో మాత్రమే తయారు కాదని, అది ఉత్తరసాయనాలకలయిక మాత్రమే కాదు అని. అందులో ఒక మహత్వపూర్ణ చేతన గూడా ఉన్నది. దీనినే జీవ విద్యుత్తు అంటారు. ఆధ్యాత్మిక పరిభాషలో దీన్నే ప్రాణం అంటారు. ప్రాణం ఒక్కటేయైనా శరీరంలోని వివిధావయవాలలో, వివిధ

స్థానాలలో వివిధ రకాలుగా ప్రవర్తిస్తుంది. మెదడులో ప్రసరిస్తునప్పుడు ఆస్థ, ఆకాంక్ష, అలవాటు, ఆలోచన, విచారణ రూపంలో వుంటుంది. మనస్సు, బుద్ధి చిత్తాలరూపంలో దాని వ్యవస్థ, వివేచన జరుగుతూ వుంటుంది. ఈ తత్వమే జ్ఞానేంద్రియాలలో శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలుగా పని చేస్తుంది. శరీరంలోని ఇతర భాగాలలో ఆహారాన్ని పచనం చెయ్యుటం, విసర్జన, బల, పరాక్రమాల రూపంలో పనిచేస్తుంది. జననేంద్రియాలలో కాముకత యొక్క రసాస్వాదన చేస్తుంది. సంతాన ప్రాప్తికి దోహదం చేస్తుంది. కండరాలు, స్నాయువులూ అన్నింటి కదలికకూ ప్రాణమే కారణం అవుతుంది.

శరీరాన్ని జడ, చేతన రూపాలలో తెలుసుకుని, అర్థం చేసుకున్న తరువాత వృక్షము యొక్క శక్తి బీజంలో ఏవిధంగా సమాయత్తమై ఉన్నదో అదేవిధంగా సంపూర్ణ బ్రహ్మాండ తత్వ రూపం పిండకాయం లోపలనే ప్రకాశిస్తుంది. బ్రహ్మాండం యొక్క కాయపిండమును మనం వర్తమాన కాలీన స్థితిలో చూస్తుంటే, వస్తుతః దాంతోపాటు భూత, భవిష్యత్తులు కూడా కలిసే వుంటాయి. శరీరం ఒక దర్పణం వంటిది. దాని సూక్ష్మ రూపాన్ని దర్శిస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. అది విశ్వమంతటా వ్యాపించివున్న పదార్థ శక్తి. చేతనా శక్తులతోపాటు మన కాయపిండము ఎక్కడ, ఏవిధంగా, ఎంతవరకు వ్యాపించి వున్నదో తెలుస్తుంది.

నిజానికి మానవుని యొక్క ఈ చిన్న శరీరంలో ఇన్ని మహత్తర శక్తులు నిండివున్నాయి. అది స్వయముగా అధిక శక్తిశాలి అని గ్రహింపవచ్చు. కష్టం ఒక్కటే, ఈ శక్తికోశము నిద్రాణమై వున్నది. దీనిని తెలిసికోవటానికి గొప్ప తపోసాధన వంటి ప్రయత్నం అవసరం. అది చెయ్యకపోతే ఆశక్తి ఎప్పటికీ నిద్రాణంగానే ఉండిపోతుంది. నరుడు, పశువుతో సమానంగానే ఉండి పోతాడు. విశేష కార్యాలేవీ చేయలేడు. ఆధ్యాత్మిక క్షేత్రములో ప్రవీణ పారంగతుడు కావాలంటే సాధన చేసి తీరవలసినదే, తప్పదు.

శరీర విజ్ఞానం యొక్క సూక్ష్మ పర్యవేక్షణ చేస్తే విభూతులన్నీ మానవుని అంతరంగంలోనే ఉన్నాయనీ, వాని దివ్యశక్తులను కార్యాన్వితం చేస్తే, సిద్ధులను హస్త గతం చేసుకోవచ్చని తెలుస్తుంది. సూక్ష్మ శరీరంలో ఉన్న షట్చక్రాలను గురించి మనకు తెలుసు. అవి (1) మూలాధారము (2) స్వాధిష్ఠానము, (3)మణిపూరము (4)అనాహతము (5)విశుద్ధి (6) ఆజ్ఞాచక్రము. ఇవన్నీ కాయకళేబరం లోపల వున్నాయి. ఈ లెక్కలో మస్తిష్కాన్ని వదలిపెట్టాం. దాని మధ్యలో సహస్రార కమలం ఉన్నది. దీనితో కలిపి సప్తచక్రాలవుతాయి. సప్తలోకాలలో ఏ వైభవమైతే వున్నదో, సప్త తీర్థాలలో ఏ విభూతితో కూడిన పుణ్య



ప్రయోజనం వున్నదో, వాటన్నిటితోను పరిచయం కలుగుతుంది. (సిద్ధులను హస్తగతం చేసుకున్నప్పుడు) శుక్రాణువునారీ గర్భంలో ప్రవేశించి పెరిగి, పెద్దదై శిశువుగా మారినప్పుడు వీటి జాగరణ ఆవశ్యకము. దానికి కావలసిన అన్నం, నీరూ సరఫరా చేస్తేనే ఆ పని జరుగుతుంది. ఎరువు వేసి, నీరు పోస్తేనే విత్తనం మొలకెత్తి వృక్షంగా పెరుగుతుంది.

మేరుదండాన్ని (వెన్నుముక) రాజమార్గమని పిలుస్తారు. ఇదే ధరిత్రి నుండి స్వర్గానికి పోవటానికి దేవయానమార్గం. ఈ యాత్రల మధ్య ఏడు మజిలీలు ఉన్నాయి. ఆత్మపరమాత్మలకు మధ్య విరామ స్థలాలు ఇవి. దూర ప్రయాణం చేసేటప్పుడు సరాసరిగా కాకుండా మధ్య మధ్య మజిలీలు చేస్తూ పోవాలి. రైలు ప్రయాణం చేస్తూ మధ్య స్టేషన్‌లో ఆగి, బొగ్గును, నీరును నింపుకుంటూ వుంటుంది. కాయ విద్యుత్తు యొక్క ఈ విరామ స్థలాలనే చక్రాలంటారు. ఈ చక్రాలకు రెండు రకాల వ్యాఖ్యానం చేయబడింది. ఒకటి అవరోధం రూపంలో ఉంటే రెండవది అనుదానం రూపంలో ఉంటుంది. మహాభారతంలో చక్రవ్యూహం కథ వున్నది. అభిమన్యుడు అందులో ఇరుక్కుపోయాడు. భేదన కళ తెలియక పోవడంవల్ల అతడు మరణించాడు. చక్రవ్యూహంలో ఏ ప్రాకారాలు ఉన్నాయో, ఆ అలంకారిక వర్ణనలా, ఆత్మ ఈ ఏడు చక్రములలో ఇరుక్కుపోయే ప్రమాదం తెలుపబడింది. భౌతిక ఆకర్షణల, భ్రాంతుల, వికృతుల కావలిద్వారాల రూపంలో గూడా చక్రాలను గ్రహించవచ్చు. అందువల్ల చక్రవేధనం గురించి చెప్పబడుతుంది. భాగవత మహత్యంలో దుంధుకారీ ప్రేతము యొక్క వెన్నెముకలోని ఏడు ముడులను భేదిస్తూ ఏడవ రోజున కథా ప్రభావంవల్ల దేవతా దేహాన్ని పొందినట్లు చెప్పబడింది. దీన్ని చక్రవేధనానికి సంకేతంగా భావించాలి.

సాధనలో స్వయంగా విశేష శక్తి ఏదీలేదు. ముఖ్యమైన విషయం నిద్రాణమైన శక్తిని జాగృతం చేయటమే. ఇందులో స్వయం ప్రభావం ఏమీ లేదు. ఉన్నా చాలా తక్కువ. అందుకోసం సాధారణ సాధన విశేషమైన ప్రయోజనాన్ని యివ్వదు. సర్కస్‌లో రింగ్ మాస్టర్ జంతువులుచేత సర్కస్ చేయించటంలోనే అతని చాతుర్యం వుంటుంది. సాధనలన్నీ గూడా కళాత్మకములే. అవి అన్నీ భావన అనే పునాది మీద నిలుస్తాయి. పుష్పించి ఫలిస్తాయి. అందుకే అధ్యాత్మ మార్గంలో ప్రవేశించేవారు ముందుగా తమ దృష్టికోణాన్ని, భావవల్లరిని సంయమంలో వుంచుకొని పరిష్కరించుకోవాలి. దాంతోపాటుగా, ఆలోచనలు, శీలము పరిమార్జన చేయబడాలి. ఇది మొట్టమొదట షరతు, దీన్ని ముందుగా ఆచరించాలి.

ఏ సాధనను ఎంతకాలం చేయాలి ? ఇందుకు మొత్తానికి అందరికి ఒక నిర్ధారణ అంటూ లేదు. ఇది మనోభూమి మీద ఆధారపడి వుంటుంది. ఎవరి వ్యక్తిత్వంలో ఆత్మవాది గుణాలు మొదట్లోనే తిష్టవేసి వుంటాయో, వారికి కొద్ది శ్రమతోనే ఉత్సాహాన్నిచ్చే లాభం కలుగుతుంది. కాని ఏ సత్ప్రవృత్తుల ఆధారంగా ఈ ఉపార్జన చేయబడుతుందో, వానిని ఖర్చు చేయాలి. (వినియోగించాలి). పతితులను ఉద్దరించటానికి, దుఃఖాన్ని నివారించటానిక్, మునిగిన వారిని ఒడ్డుచేర్చడానిక్, ఎక్కేవారిని ఎక్కించటానికి ఈ శక్తి వినియోగింపబడుతుంది. తపస్సుకు బదులుగా పుణ్యం లభిస్తుంది. ఈ విధంగా సంతులనం కలుగుతుంది. యోగులు, యతులు, సౌమ్య, సాత్విక, దేవోపమ జీవితం జీవిస్తారు. వారి దృష్టికోణం స్వర్గంతో సమానమై, జీవన్ముక్తులవలె సంచరిస్తారు. ఆత్మగౌరవం రూపంలో ఆత్మ సాక్షాత్కారం జరుగుతుంది. విశ్వ వసుధ యొక్క కణ, కణంలో వ్యాపించి వున్న పరమేశ్వరుని దర్శనం వివేక చక్షువుల ద్వారా నిరంతరం జరుగుతుంది. ఆది పురుషుడు పురుషోత్తముడుగా నరుడు నారాయణుడుగా మారిన స్థితి.

కాని ఆలోచనలోను, ఆచరణలోనుఆశ్రిత వ్యక్తిత్వం, ఉజ్వలం కాకపోతే, వానియందు భీభత్స స్థాయికి చెందిన నికృష్టత నిండిన కారణంగా రహస్యమయమైన శక్తులను పొగడి మదోన్మత్తుడై, దుర్మార్గాలు చేస్తూ సంచరిస్తాడు. అటువంటివారు రాక్షసులుగా, అసురులుగా, దైత్య వర్గానికి చెందినవారుగా పరిగణింపబడతారు. ధనం, వైభవం, పరాక్రమం మొదలైన శక్తులు సదుపయోగం చేయబడకపోతే, అవి నిలచివుండక చెడుమార్గాలలో వినియోగింపబడతాయి. ఈ విధంగా రహస్యమయమైన ఆంతరిక శక్తుల వికాసం కలిగి సత్ప్రయోజనాలకు వినియోగింపబడకపోతే దుర్వినియోగం జరిగి తీరుతుంది. అధ్యాత్మ యోగ శక్తులు దక్షిణ మార్గంలో ఉపయోగింపబడకపోతే, అవి దుర్మార్గం వేపు తిరిగిపోతాయి. కుకర్ములైన తాంత్రికులు, అఘోరీలు కాపాలికులుకూడా రాక్షసత్వం వేపు తిరిగి, మారణ, మోహన వశీకరణ, ఉచ్చాటనల వంటి ఘోర కర్మలు చేస్తారు. అసురులు సదా దౌర్జన్యం, అపహరణ, దుండగాలు చెలరేగేటట్లు చేయటం కనిపిస్తాయి. వృత్రాసురుడు, హిరణ్యకశిపుడు, మహిషాసురుడు, కంసుడు, రావణుడు మొదలైనవారు అదే పని చేశారు. వారి పరివారం ఖర, దూషణులు, కుంభకర్ణుడు, మేఘనాధుడు, హిరణ్యాక్షుడు, కంసుడు, జరాసంధుడు రక్తబీజుడు అదే చేశారు. అసురులు దేవతలను పీడించారు. వారి వైభవాన్ని కొల్లగొట్టారు. ఋషుల రక్తాన్ని చిమ్మారు.



వారు ప్రజలకు మనస్తాపాన్నే కలిగించారు. స్వార్థం కోసం గొప్ప అనర్థాలను తీసుకువచ్చారు.

అసురులలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం చాలా గొప్పగా దుండగాలు, దోపిడీలు చేసేవారు. రెండవ వర్గం మాయావులు, కపటులు, మోసగాళ్ళు, కుట్రలు పన్నేవారు. దుండగులు తమ పరాక్రమాన్ని ఉపయోగించి దుర్మార్గాలు చేస్తే, మాయావి వర్గానికి చెందినవారు తమ మోసంతో, కుట్రలతో, స్తోత్రాలు చేసి వంచించేవారు. దుండగులు అపకీర్తిని పొందుతారు. వారి వెనుక మాయావి వర్గం నక్కి వుంది. తమ పనులు గడుపుకుంటారు. వారు బయటకి చాలా సాధువులుగా కనిపిస్తారు. ఉదాహరణకు కాలనేమి అనే వాడు మాయావి వర్గానికి చెందినవాడు. స్వయంగా రావణుని కుటుంబానికి చెందిన తాను స్వయంగా దుర్మార్గాలు చేయక ఇతరులను రెచ్చగొట్టి చేయించాడు.

ఆధ్యాత్మిక శక్తులను సంపాదించవలపసిందే. కాని వాటిని మంచి ప్రయోజనాలకు వినియోగించాలి గానీ విలాసం, వైభవం, ఛాతుర్యం, మోసం మొదలైన వాటిని పెంచుకోవడానికి గాదు. కాలనేమి వలె మాయావియై, సాధువుగా కనపడుతూ ఇతరులను రెచ్చ గొట్టి దుర్మార్గాలను చేయించటానికీ కాదు. ఇటు వంటి ఆధునిక రాక్షసత్వం కుండలినీ క్షేత్రంలో గూడా, కాలనేమి ముద్రవేసుకొని బజారులో చౌకబారు భావాలను వెదజల్లి, టోకరాయిచ్చి క్షణంలో తప్పుకుంటుంది.

నిజమైన ఆత్మశక్తి సంపాదిస్తే అది శ్రేయోమార్గమౌతుంది. ఇతరుల మంచిని కోరుతూ తాను మంచిగా ఉంటాడు. ఆత్మ విజ్ఞానం యొక్క మూలభూత దర్శనం ఇది. సాధనను ఆలంబనం చేసుకొని, లభించిన సిద్ధులను, విభూతులకు పరుల హితం కోసం వినియోగించటం.

స్థూల దృష్టితో తెలుసుకుంటే, పరిస్థితులు భావనా స్థితితో ప్రభావితమవుతాయి. ప్రపంచంలో ఏ సంఘటన జరిగినా, అది మన ప్రభావం వల్లనే జరుగుతుంది. ఆత్మ విజ్ఞానం యొక్క మాన్యత చాలా దూరం వ్యాపించింది. వ్యక్తిగత చేతనా తంతువులతో దగ్గరగా, దూరంగా జరిగే పరిస్థితులను గూడా ప్రభావితం చేస్తుంది. మనిషి తన భాగ్యాన్ని తానే నిర్మించుకుంటాడు. వికసించిన స్థితిలో బ్రహ్మాండము యొక్క సూక్ష్మ సూత్ర సంచాలకుడు కాగలడు. ఈ సందర్భంలో తప్పనిసరిగా గుర్తుంచుకోవలసిన విషయం, తన లోపలి, బయటి క్షేత్రాలతో సంబంధం ఉండుటచే పరిష్కారాన్ని మనఃస్థితికి

అనురూపముగా, నిశ్చిత రూపంలో అద్దగించాలి. వికసించిన స్థితిలో అది విశ్వ వ్యాప్తంగా గతి విధులను మరల్చి, మలుపుతిప్పే స్థితికి చేరుకుంటుంది. దీన్ని అతీంద్రియ శక్తి అంటారు. దీన్ని జాగృతం చేసేదెలా ? బలిష్టం చేసేదెలా ? విభిన్న ప్రయోజనాల కోసం వినియోగించేదెలా? దీని పేరు ఆత్మ విజ్ఞానం. దీనినే అతిమానవ, అతి మానస స్థితిగా పేర్కొంటారు. ఈ అతిమానవ స్థితి సామాన్యంగా నిద్రాణంగా వుంటుంది. దీన్నే బ్రహ్మ విద్య అంటారు. కుండలినీ సాధన దీనిని జీవంతమైన, జాగృతమైన స్థితికి తీసుకుపోగలదు.



సాధకుని జీవన్ముక్త స్థితి


పంచకోశ జాగరణ



5

# యోగము యొక్క రహస్యము - సిద్ధికి పరికరములు

ఆత్మను పరమాత్మతో కలవటాన్ని యోగం అంటారు. సంఖ్యలతో లెక్కతో కలిపి చూస్తే దాని బలము ఎన్నో రెట్లు అధికం అవుతుంది. మనుష్యుడు ఒక వానరజాతికి చెందిన పశువు. ఆదికాలంలో అతడు ఆవిధంగానే ఉండేవాడు. న్యూగినీలో ఇప్పటికీ ఆదిమకాలంనాటి సభ్యతను కలిగివున్న ఆదివాసులున్నారు. వారిలో స్త్రీలు, పురుషులు నగ్నంగానే ఉంటారు. ఆహారం రూపంలో వారు జీవజంతువులను, వనస్పతులను కలిపి తింటారు. సభ్యతా, సంస్కారాలకు దూరంగా జీవిస్తారు. వారికి భాష గూడా లేదు. సైగలతోనే పరస్పరం మాట్లాడుతారు. శారీరక దృష్టిలో వారుచాలా బలవంతులు శీతోష్ణాలు వారిని ఏమీ చేయలేవు. మనిషి కూడా ఒక విధంగా అదేవిధమైన ఆదిమసభ్యత మధ్య నివసిస్తాడు. అతడు పొట్టకూటి కోసం, సెక్సు కోసం లోభ, మోహ, మద ప్రవృత్తులతో ప్రవర్తిస్తాడు. ఆదర్శాలను పొందటానికి, మానవ గరిమకు అనురూపంగా ఆచరణ చేయటంలోనూ అతడు విఫలుడవుతున్నాడు.

ఉత్కృష్టత, ఆదర్శవాదిత అనే విభూతులు పరమాత్మ శక్తితో కలుపబడి వున్నాయి. మనుష్యుడు తనంతటతానుగా శ్రద్ధా సముచ్చయంతో పాటుగా, ఆదిమ స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదిగి, సభ్య సంస్కారములు కలిగివుండే స్థితికి చేరుకోగలడు.

భార్యా భర్తలు అన్యోన్యంగా ఉంటూ సంసారాన్ని స్వర్గంగా చేసుకోవచ్చు. అదేవిధంగా ఆత్మపరమాత్మల సంయోగంవల్ల మనుష్య స్థాయి నుంచీ ఎదిగి దేవతలతో సమానం కావచ్చు. అందువల్లనే, యోగసాధన యొక్క మహిమ స్తుతింపబడింది. ఆంతరిక ఉత్కర్ష యొక్క మహత్వం తెలిసినవారు ఇందుకు ప్రయత్నిస్తారు.

యోగం రెండుగా విభజింపబడినది. ఒకటి బహిరంగ యోగం, రెండవది అంతరంగ యోగం. బహిరంగ యోగంలో శరీర సంచాలనము కొరకు అనేక అభ్యాసాలు చేయవలసివుంది. ఆసనములు. ప్రాణాయామములు, బంధములు, ముద్రలు, జపము, హవనము, కీర్తనము మొదలైనవి బహిరంగ యోగం క్రిందికి వస్తాయి. దీని పేరు క్రియాయోగం. ఇందులో ఒక శాఖను హఠయోగమని పిలుస్తారు. ఇందులో క్రియా కృత్యాల జోరు ఎక్కువ. వీని విధానము, అనుశాసనము చక్కగా పాలిస్తే పరిణామం సునియోజితం (organized) గా ఉంటుంది. విశేషంగా ఆరోగ్య సంవర్ధనము, ప్రతిభా ప్రవర్ధనము బుద్ధికుశలత మొదలైన శరీర అవయవాలకు సంబంధించిన ప్రభావం క్రియాయోగం వల్ల ప్రయోజనం కలుగుతుంది. కొద్దిగా మనస్సుకు కూడా కళ్ళెం వేయటం జరుగుతుంది.

రెండవ పక్షం అంతరంగ యోగానికి సంబంధించినది. ఇందులో చెల్లాచెదరయిన మనస్సును, ప్రాణాన్ని, సంయమ శీలంగా, తదేకనిష్ఠగా తయారుచేయటం జరుగుతుంది. కుసంస్కారములను కడిగివేయటం జరుగుతుంది. చింతనను ఉత్కృష్టతతో కలపటం జరుగుతుంది. ధ్యానంలో అనేక విధానాలు ఉన్నాయి. అవన్నీ అంతరంగ యోగం క్రిందికి వస్తాయి.

ధ్యానంలో సాధారణంగా ఒక కల్పింపబడిన కాంతిరూపం మీద భక్తి భావాన్ని ప్రకటిస్తూ ఉంటే నిదానంగా ఆ కాంతికి దగ్గర కావటం జరుగుతుంది. ఇందులో నాదయోగ సాధనలో ధ్వని, ఖేచరీ ముద్రతో సోమరసం త్రాగి రసాస్వాదన యొక్క అనుభవాన్ని పొందటం జరుగుతుంది. చక్ర వేధనము, కుండలినీ ఉత్థానము, గ్రంథి వేధనం వంటి ధ్యానం ప్రధానంగా గల అభ్యాసాలు గూడా అంతరంగ యోగం క్రిందకి వస్తాయి. ఇందులో చింతనకు ఒకదిశ (Direction) యివ్వటం జరుగుతుంది. ప్రత్యక్షంగా క్రియాయోగ సాధనలను చేయవలసిన అవసరం లేదు.

క్రియాయోగం యొక్క పరిధి శరీర సీమలో పని చేయించే ఇంధన శక్తి లేదా సామాన్య అతీంద్రియ శక్తుల వరకు మాత్రమే పరిమితం. ఇంద్రియాలు స్థూలములు. అందువల్ల ఇది శారీరిక అవయవముల లెక్కలోకి వస్తుంది. వాటిశక్తి సామర్థ్యాలు గూడా స్థూలంగానే ఉంటాయి. ఇంద్రియ శక్తులను సూక్ష్మీకరణం చేయటం వలన వింత ప్రయోజనం కలుగుతుందంటే, ఉపకరణాలు లేకుండా మెదడులో జ్ఞానతంత్రులు, ఇతర ఇంద్రియాల



సహాయంతో తమ పని తాము చేసుకొనే దారి కలుగుతుంది. కళ్ళు లేకపోతే, చేతివ్రేళ్ళతో అక్షరాలు, ఇతర వస్తువుల గుర్తించే జ్ఞానం కలుగుతుంది. పరామనోవిజ్ఞానం (Parapsychology) లో దూర శ్రవణం, దూరదృష్టి, ఆలోచనలను పసికట్టటం మొదలైన అతీంద్రియ శక్తులు కలుగుతాయి. ఇదంతా మెదడు ఆడించే ఆట. అంతరంగంగా ప్రత్యక్ష మాధ్యమం లేకుండా వేడి, శబ్దం, వెలుగు, ధ్వని తరంగాలను గ్రహించి, పట్టుకోగలిగే శక్తి హస్తగతం అవుతుంది. దీనివల్ల గూడా భౌతిక లాభం, సాఫల్యం క్రిందనే జమ కట్టడం జరిగింది. వీటిని ఏవో ఆధ్యాత్మిక శక్తులనుకోవటం భ్రమ. పరమాత్మ శక్తియొక్క క్రియా కలాపాలు చాలా అలౌకికమైనవి. రహస్యమయమైనవి. వీటిని భౌతిక భాషతో అర్థం చేసుకోలేము. ప్రఖ్యాత వైజ్ఞానికుడైన ఐన్‌స్టీన్ ఆలోచనలను బట్టి "ప్రాక్టికల్ ఫిజిక్స్" వాస్తవానికి ఒక కుంటి సిద్ధాంతం. అది విరాట్ రహస్యాలను బోధించలేదు. సమస్త విశ్వ బ్రహ్మాండం మీద ఒక వ్యాప్తమైన విరాట్ చేతన ఉన్నది. ఈ చేతనను పరబ్రహ్మ, ఈశ్వరుడు, సృష్టికర్త, విశ్వ సంచాలకుడు అని పిలుస్తారు. రిద్ధి, సిద్ధులన్నీ గూడా సమిష్టిగత వ్యవస్థ యొక్క అద్భుత కార్యకలాపాల క్షణిక దర్శనం మాత్రమే.

ఫిజిసిస్టు, దార్శనికుడు సర్ జేమ్స్ జీన్స్ కథనాన్ని బట్టి, భౌతిక జగత్తునందలి సంఘటనలన్నీ ఒక ప్రణాళికాబద్ధమైన రీతిలో జరుగుతాయి. మనం సంయోగం అని దేన్ని అంటామో, వాస్తవానికి ఇదంతా ఒక మహాగణితజ్ఞుడు, అతి సమర్థుడైన అదృశ్యశక్తి సంరచనగా తోస్తుంది. ఆశక్తినే పరమేశ్వరుడనవచ్చు. ఈ దృశ్య జగత్తంతా యాంత్రికమని అనుకోవద్దు. ఇందులో గల ప్రతి వస్తువు, ప్రతి ప్రాణి, ప్రతి జీవజంతువు చేతనతో తొణికిసలాడతూ క్రియాశీలమై ఉన్నాయి. ఈ సమిష్టి శక్తితో, వ్యక్తిగత శక్తి సరియైన శృతి కలిపి హార్మొనీతో కూడి ఉండటాన్నే యోగం అంటారు.

మహాభారతంలోని అశ్వమేథ పర్వంలో ఒక ఘట్టం ఉన్నది. అందులో దివ్యదృష్టి కలిగిన సంపన్నుడైన సిద్ధ పురుషుడు తన దివ్య చక్షువులతో జీవులచేత శరీర త్యాగం చేయించటం, మరల పునర్జీవితులను చేయటం, ఇంకొక శరీరంలో ప్రవేశపెట్టటం మొదలైన వాటిని చేయగలడు. ఆత్మబల సంపన్నులైనవారు సూక్ష్మ శరీరధారులైన ఆత్మలను, మనుషులతోపాటు కలసి మెలసి, సద్భావం, సహకారం కలిగి వుండేలా చేస్తారు. పరోక్ష జగత్తులో సరాసరి సంబంధం ఏర్పరచుకున్న వారికి త్రికాలజ్ఞానం సునాయాసంగా కలుగుతుంది.

సమయాన్ని అదుపుచేయగలగటం అనే శక్తి కుండలినీ జాగరణ వల్ల లభిస్తుంది, అట్టి వ్యక్తి సాధారణ సామాన్యునివలె జీవన్మరణములతో బంధితుడు గాక ముక్తిని పొందుతాడు. సంత్ జ్ఞానేశ్వర్ సమకాలికుడు యోగ చాంగదేవుడు యోగ సాధనా బలంవల్ల 400 సంవత్సరాలకు పైన జీవించాడు. తరువాత జ్ఞానేశ్వరుల సలహాతో సమాధి పొందాడు. సూక్ష్మ శరీరధారులైన మా గురుదేవులు దుర్గమ హిమాలయాలలో ఉన్నారు. వారికి వయస్సుతో నిమిత్తం లేదు.

మహాత్ములైన త్రైలింగస్వామి వారణాసిలో 280 సంవత్సరాలకు పైగా జీవించి 1944 లో పుష్యశుద్ధ ఏకదాశి నాడు శరీర త్యాగం చేశారు. ఆయన 1664 లో ఒక బ్రాహ్మణ జమీందారీ కుటుంబంలో జన్మించారు. ఆయన పుష్కరక్షేత్రంలో భగీరధస్వామి వద్ద సన్యాసం స్వీకరించారు. గురువుగారు ఆయనకు ఇచ్చిన పేరు గణపతిస్వామి. తరువాత ఆయన త్రైలింగస్వామి పేరుతో విఖ్యాతులైనారు. ఆయన గొప్ప సాధకుడైన యోగి, ఆయన చమత్కారాలు కోకొల్లలు. ఆయన గురించి వివేకానంద స్వామి చాలా విశేషాలు ఉటంకించారు. దయానందుల కాలంలో గూడా ఆయన ఉన్నారు. ఆయన యోగసాధనలో చరమావస్తకు చేరుకున్నప్పటి సంగతి. మహాత్ములు త్రైలింగస్వామి నేపాలు అడవులలో తపోసాధన చేస్తున్నారు. నేపాలు రాజుగారు, తన సేనాధిపతితో కలసి వేటకు వచ్చాడు. ఆయన చేతిలో దెబ్బతిన్న ఒక పులి పారిపోయింది. సేనాపతి దానివెంట తరుముకుంటూ పోయారు. ఆ పులి త్రైలింగస్వామి వారి ఆశ్రమంలో ప్రవేశించి స్వామి చరణములపై తలపెట్టి పడుకున్నది. స్వామీజీ దాని శిరస్సుని నిమురుతుండగా, సేనాపతి, రాజు అక్కడికి వచ్చి ఆ దృశ్యాన్ని చూచి నిశ్చేష్టులైనారు. ఇది ఊరికే కథలా చెప్పుకోటానికే కాదు. తపశ్చర్య ద్వారా సంపాదించిన సామర్థ్యంతో అదృశ్యంగా ప్రవహిస్తున్న ప్రవాహాల దిశ మళ్ళించవచ్చు, భవిష్యత్తును మార్చవచ్చు. జరగవు అనుకున్న వాటిని సంభవం చేయవచ్చు. శాపం, వరదానం అనే శక్తులు దేవతలకు ఉన్నాయని చెప్పుకుంటారు. కాని ఉన్నతస్థాయికి చెందిన యోగులు, తపస్వులు, సిద్ధపురుషులు ఈ శక్తిని కలిగి ఉంటారు. కరెంటు ప్రవహిస్తున్న ఒక తీగను ఇంకొక తీగకు తగిలిస్తే, అందులో కూడా కరెంటు ప్రవహిస్తుంది. పరబ్రహ్మ యొక్క దివ్య శక్తితో తన్ను తాను కలుపుకుంటే తానుగూడా పరబ్రహ్మతో సమానం కాగలడు. పరబ్రహ్మ యొక్క దివ్య శక్తులునివసించే ప్రదేశానికి చేరుకోగలుగుతాడు. అది వినోద పర్యటన లాంటిది కాదు. పరబ్రహ్మతో అతడు భాగస్వామి కాగలడు, భాగస్వామ్యంతో ఎంతటి అధికారం వస్తుందంటే,



ఉపాసకుల వలె భగవంతుణ్ణి వరాలు కోరుకునే అగత్యం లేదు. వాటిమీద అతనికి పూర్తి అధికారం, ఆధిపత్యం లభిస్తాయి.

బహిరంగ యోగం, క్రియా యోగం, దృశ్య జగత్తులో మాత్రమే సంబంధం కలిగి ఉంటాయి. వస్తువులను కదిలించటం, ఆపటం, పెద్దవి చేయటం, చిన్నవి చేయటం, కనిపించని వాటిని కనిపింపచేయటం జరుగుతుంది. కాని అంతఃకరణలోని లోతులలోనికి ప్రవేశించే శక్తి కలగదు. పతనం కావడం కూడా సంభవించవచ్చు. చోరుడు, వ్యభిచారి, జూదగాడు, వ్యసన పరుడు కావచ్చు. ఉన్నతికి తీసుకురావటం, బంధాల నుండి ముక్తి కలిగించటం పూర్తిగా వేరు విషయాలు. శబ్దభేది బాణం లక్ష్యాన్ని భేదిస్తుంది. బాణం వదిలితే ఏ దిశలోనైనా, ఎంత దూరమైనా పోతుంది. దానిపై నియంత్రణ ఉండదు. ప్రయోగం, ఉపసంహారం, ఎంత అవసరమో అంతవరకు నియంత్రించటం అనేవి బాగా సాధన చేసిన అనుభవజ్ఞుడు మాత్రమే చేయగలడు. ఏ దిశలో, ఎంత ఎత్తుకు ఎత్తాలి, ఎంత దూరం పంపాలి అనేది అతని నిర్ణయానికి వదలి వేయాలి. అతనికి చమురు బావుల లోతుకు, సముద్రం లోతులకు వెళ్ళగలిగిన శక్తి వుంటుంది. కప్పగంతులు వేయటం అందరూ చేయగలరు. కాని వాతావరణంలో ఉన్న కవచాలను ఛేదించి అంతరిక్షంలో ప్రవేశించటం, ప్రయాణం చేయటం, హనుమంతుని వంటి శక్తి సంపన్నులకే సంభవం, అంతరంగ యోగంతో ఆత్మను, పరమాత్మ శక్తితో జోడించి ఇటువంటి రిద్ధి, సిద్ధులను పొందవచ్చు. సిద్ధపురుషులను దేవమానవులు అని పిలుస్తారు. వారి వివేకంతో కూడిన అనుకంప, ఎవరినైనా ఉన్నతికి తీసుకుపోవడానికి, సుఖం కలిగించటానికి శక్తిగలిగి నట్టిది. ఇటువంటివారే ఉన్నత స్థాయికి చెందిన సిద్ధులను పొందగలరు.

దృశ్య జగత్తు మాదిరిగానే, అదృశ్య జగత్తు గూడా వ్యాపించివున్నది. దానిని కొంత మనం స్వప్న జగత్తులోనూ, పూర్తిగా నిర్వికల్ప సమాధిలోనూ అనుభవించగలం. శాస్త్రకారులు దానిని లోక-లోకాంతరమన్నారు. అవి సూక్ష్మ స్థాయికి సంబంధించినవి. ఆకాశంలో కనిపించే గ్రహ, నక్షత్రాలలో ఆ లోకాలు లేవు. (స్వర్గం, నరకం, బ్రహ్మలోకం, శివ లోకం, వైకుంఠం అని మనం చెప్పుకొనేవి.) సప్తలోకాల బ్రహ్మాండ స్థితి అదృశ్యమైనది. వాటిని నేత్రాలతోను, ఉపకరణాలతోనూ పట్టుకోలేము. ఈ అదృశ్య లోకాలలో అదృశ్య స్థాయికి చెందిన దేవతలు, పితరులు, సిద్ధులు, ముక్తులు నివశిస్తారు. అక్కడి పరిస్థితికి పదార్థంతోనూ, సంవేదనతోనూ సంబంధం లేదు. వారు వాతావరణంలో గల ఆనందం,

ఉల్లాసం తృప్తి, తుష్టి, శాంతి మొదలైనవి సర్వదా అనుభవిస్తూ ఉంటారు. వారు అదృశ్య లోకాలలోనే పార్షదులుగా ఉంటారు. వారినే జీవన్ముక్తులు అంటారు. బ్రహ్మ ప్రేరణ వల్ల ప్రేరితులై ప్రపంచంలో అసంతులనం కలిగినప్పుడు సంతులనం తేవటానికి వారు మహాపురుషులుగా, ఉద్ధారకులుగా సుధారకులుగా, అవతారకులుగా వస్తుంటారు. వారి స్థూలశరీరాన్ని అవసరమైన పనిని చేసేటంతవరకే అట్టిపెట్టుకుంటారు. దృశ్య జగత్తులో అంతకంటే హెచ్చు మందే నివసిస్తున్నారు. ఏవిధంగా ప్రపంచ ప్రజలకు తమ తమ రీతి ననుసరించి ప్రతిభ, సంపద కలుగుతాయో, అదే విధంగా అదృశ్యలోకాలలో అదృశ్య ఆత్మలు గూడా తమ తమ స్థాయిని అనుసరించి, అగణిత విభూతులను, ప్రముఖ సిద్ధులను, దివ్యసంపదలనూ పొందుతూ వుంటారు. ఆ వైభవాన్నివారు దాచిపెట్టుకోరు. సత్పాత్రులకు, సత్ ప్రయోజనాల కోసం ఉదారంగా వెచ్చిస్తూ వుంటారు.

నరసీమెహతాకు పరమార్థం కోసం ధనం కావలసివచ్చింది. అతని వద్దకు గ్రామస్తులు పంపగా ఒక సాధువు వచ్చాడు. ఈ గ్రామస్తులు నన్ను నీదగ్గరికి పంపారని చెప్పాడు. మేము ద్వారకకు వెళుతున్నాము. మా దగ్గర డబ్బు ఉంటే ప్రమాదం. అందువల్ల ఈ ఏడు వందల రూపాయలు నీవు తీసుకుని మాకు రశీదియ్యి. మేము తరువాత తీసుకుంటాం అని చెప్పాడు. ప్రభువు అనుగ్రహంగా భావించి నరసీ ఆ డబ్బును తీసుకున్నాడు. తరువాత ద్వారకలో సావలియా పేరుతో స్వామి రశీదు తీసుకుని సాధువులకు డబ్బిచ్చాడు. వస్తుతః భగవంతుడే సూక్ష్మ శరీరధారులయిన ఆత్మల ద్వారా, దిశా, నిర్దేశ, దిగ్దర్శనాల ద్వారా, ఉన్నతస్థాయికి చెందిన సాధకులలో ప్రేరణ కలిగించి, దుఃఖితుల, పీడితుల, దుఃఖాన్ని నివారింపచేస్తాడు.

వివేకానందుని మృతాత్మ తనకు ఎన్నో ప్రేరణల నిచ్చిందని, అరవిందయోగి చెప్పారు. 1901 లో రామకృష్ణ పరమహంస ఆత్మ ఆయనను సమిష్టి సాధనకు ప్రేరేపించింది. శ్రీమాత గూడా అదృశ్య శక్తుల ప్రేరణనే పొంది, ఆయన వద్దకు పాండిచేరికి వచ్చి చేరింది. సుకరాత్ తనలో ఒక దయ్యం ఉన్నదనీ, అదే అన్ని పనులు చేస్తుందనీ చెప్పేవారు. అయన చేసిన సత్కార్యాలన్నిటి ప్రసిద్ధిని, ఆ దయ్యానికే ఇచ్చాడు.

ప్రముఖ థియోసఫిస్ట్, అన్వేషకుడు సీ. డబ్ల్యు లెడ్ బీటర్ జీవితాంతం పరోక్ష జగత్తులో పరిశోధనలు సాగించేవాడు. ఆయన కథనం ప్రకారం పితరులు దోషమెరుగని చిన్న పిల్లలను, సజ్జనులను ఆపదలో ఆదుకొని సంరక్షించి కొన్నివిధాల లాభాలను గూడా



సమకూరుస్తారు. ఒకసారి ఒక ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఇల్లంతా కాలిపోయింది. ఒక బాలుడు గాఢనిద్రలో ఉండి, ఆ ఇంటిలో ఉండి పోయాడు. కాని అతడు రక్షింపబడ్డాడు. ఒక దివ్య తేజస్సు అతనిని రక్షించింది. 1956 లో ప్రసిద్ధ పత్రికా రచయిత, లేఖకుడు, బెర్నార్డ్ హటన్ రచించిన హీలింగ్ హండ్స్ అనే పుస్తకంలో ఒక సంఘటన వివరింపబడింది. అతడి దృష్టి పోయి, గ్రుడ్డివాడయినాడు. డాక్టర్లందరూ దృష్టి రాదన్నారు. మిస్టర్ చాప్‌మాన్ అనే అతని ద్వారా ఒక డాక్టరు ప్రేతాత్మ ఆపరేషన్ చేస్తే దృష్టి వస్తుందని విని అతని దగ్గరకు వెళ్ళాడు. చాప్‌మాన్ కళ్ళకు గంతలు కట్టుకొని ఆపరేషన్ చేశాడు. అతనిచేత డాక్టరు ప్రేతాత్మ హటన్‌కు కంటి ఆపరేషన్‌ను చేయించటం జరిగింది. అతనికి దృష్టి వచ్చింది.

దీనివల్ల మనకు అర్థమయ్యే విషయం, అంతరంగయోగ సాధకుడు ఎంత తేలికగా, సూక్ష్మంగా, స్వచ్ఛంగా తయారవుతాడంటే అతడు అదృశ్య జగత్తులోనికి సులభంగా ప్రవేశించగలుగుతాడు. శరీరాన్ని ధరించివున్నా, అతని సూక్ష్మ కారణ శరీరాలు సూక్ష్మ, దివ్య లోకాలలోసంచరిస్తూ వుంటాయి. తమ ప్రయోజనాలకు అనుగుణమైన అదృశ్య సిద్ధి ప్రభావాలను అన్వేషిస్తుంటారు. వారితోపాటు ఘనిష్టత పెరుగుతుంది. కోరిన అనుదానములు తేలికగా హస్తగతమవుతుంటాయి. యోగ సాధనలో ప్రథమ చరణం ఆత్మ శోధనకు సంబంధించినది. వాటిలో సిద్ధపురుషుల అనుదానం వానికి సహజంగా కలుగుతుంది. వాటి సహాయంతో ఆత్మకళ్యాణము, లోక కళ్యాణము కలుగుతాయి. జలము ఆవిరిగా మారుతుంది. స్వేచ్ఛగా ఆకాశంలో విహరిస్తుంది. మేఘంగా మారి తగినచోట వర్షిస్తుంది. అటువంటి శక్తి యోగులకు కలుగుతుంది. మంచి మార్గదర్శకుని సంరక్షణలో నిష్కంటకంగా సాగుతూ, తాము ధన్యులై అనేకులైన ఇతరులను ధన్యులను చేస్తారు. కుండలినీ సాధన ఫలితాలు ఈ విధంగా ఉంటాయి. సిద్ధుల రహస్యమయ విభూతుల వివేచన, కుతూహలంతో జాగృతమై ఆ దిశలో ముందుకుసాగే ప్రేరణ కలిగితే ప్రచండ పురుషార్థానికి సార్థకత కలుగుతుంది.

⑥

# కుండలిని పంచముఖాలు - పంచశక్తి ప్రవాహాలు

వ్యవహార భాషలో, జీవం కలిగివున్న ప్రాణులను జీవధారులుగా పిలుస్తారు. అవి ప్రాణం కలిగి వుండటంవల్ల ప్రాణులని పిలవబడతారు. పదార్థ వైజ్ఞానికులు జీవము యొక్క శక్తిని గ్రహించరు. పంచతత్వాలు, రసాయన ద్రవ్యాలు కలిస్తే జీవమవుతుందని వారి మతం. ఈ సంయోగం కోల్పోతే జీవశక్తి నశిస్తుందని వారంటారు. వారి దృష్టిలో ఆత్మ అనే పేరు గల వస్తువు లేదు. మనుష్యుడు ఒక సంచరించే, మాట్లాడేచెట్టు వంటివాడు.

ఈ పరిభాష తత్వజ్ఞానమనే గీటురాయిపై నికరం కాదు. వారు ఆత్మ యొక్క అస్థిత్వం పరమాత్మ యొక్క చిన్న ఘటన రూపంగా గ్రహిస్తారు. ప్రాణం దీనికి భిన్నమైనది. ప్రాణం ఒక సాహస శక్తి. అందులో ఆంతరిక సాహసం, బహిరంగ పరాక్రమం కలిగివున్న వాడే ప్రాణవంతుడు. ప్రాణవంతుడయితేనే జీవధారికి గౌరవము, మహత్వం కలుగుతాయి. ఇందులో ఏ ప్రాణం గురించి చర్చింపబడుతుందో, అది సామాన్య పరిభాషలో సాహసం అని పిలువబడుతుంది. సాహసం అంటే తాత్పర్యం ప్రతిభ అని. ప్రతిభ అంటే జ్ఞానము, నమ్మకము, బాధ్యత, ధైర్యముల సమ్మేళనము, సమన్వయము. ఆధ్యాత్మిక భాషలో ఈ విభూతుల కలయికను ప్రాణాగ్ని అని పిలుస్తారు. శౌర్యము బలము కలిగినవాడు బందిపోటుకావచ్చు. అతడిని శౌర్యవంతుడైన పురుషార్థిగా పిలవటానికి వీలులేదు. ఇంకా అతడు దైత్యుడు, దుష్టుడు అని పిలవబడతాడు.

ప్రాణవంతుడు కావటం అనేది మనుష్య జీవనంలో గొప్ప ఉపలబ్ధి. ఎవనివద్ద ఈ వర్చస్సు ఉంటుందో, అతడే అనుకరణీయమైన, అభినందనీయమైన పనులు చేస్తుంటాడు.



మహాపురుషుడుగా పిలువబడతాడు. తన సుసంస్కృతమైన వ్యక్తిత్వం వల్ల తాను ఉన్నతుడై, ఇతరులకు ఉన్నతిని కలుగజేస్తాడు. తాను తరించి ఎందరినో తన నావలోనెకెక్కించి తరింపచేస్తాడు.

ప్రాణం ఒక చేతనాశక్తి, జీవం విద్యుత్తు. విద్యుచ్ఛక్తితో పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు నడుస్తాయి. నగరమంతా వెలుగుతోదేదీప్యమానమవుతుంది. ఆ శక్తితో ఎన్నో సౌకర్యాలు కలుగుతాయి. ప్రాణ విద్యుత్తు గూడా సాధారణంగా శరీరం సాయంతో ఎన్నో అసంభవమైన కార్యాలను సంభవం చేయగలదు. దాని నిజస్వరూపాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

ప్రపంచంలో జీవించే ప్రాణుల సంఖ్య లెక్కించటం కష్టం. జల జంతువులూ, ఆకాశ గమనం చేసేవి మాత్రమే కాక లెక్కకు మిక్కిలి భూమిలో ఇంకా సూక్ష్మజీవులుంటాయి. ఒక నీటి చుక్కలో వేలాది సూక్ష్మజీవులుంటాయి. వీటిని లెక్కపెట్టడం అసాధ్యం. వీటన్నిటినీ ప్రాణులు అని పిలుస్తారు.

ఇప్పుడు మనం చర్చించబోయే ప్రాణం యొక్క తాత్పర్యం ప్రతిభ, శక్తి. ఇవి సామాన్య మానవులలో గూడా మనకు కనిపించవు. నాదులలో, కందరాలలో, కల్పనలో ఆలోచనలో ఉన్నతస్థాయికి చెందిన వ్యక్తి మాత్రమే పై కెగరగలుగుతాడు. అతడు సాధారణంగా ఆలోచిస్తాడు. ఏకాకిగా ప్రణాళికలు వేస్తాడు. అద్భుత ఫలితాలను సాధిస్తాడు. వారు మాత్రమే కృతార్థులు కాగలుగుతారు. అందరూ వారిని ధన్యులంటారు.

జీవధారుల సముదాయంలో ప్రాణవంతులకు మాత్రమే విశిష్టత, వరిష్టత కలుగుతాయి. వారు సక్కత్తుగా కనిపిస్తారు. వారు స్వయంగా వెలుగుతూ ఇతరులకు మిరుమిట్లు గొలుపుతారు. ఎందరినో శ్రద్ధాళువులయిన వారిని అనుయాయులుగా చేసుకుంటారు. వారు నడిచే దారి వెంట వారితో ఎందరో కలసి నడస్తారు. దారి లేకపోతే చక్కని కాలిబాటను వేసుకుని ముందుకు సాగుతారు. దారీ తెన్నూ లేనివారు, అమాయకులూ కూడా వారితో కలసి నడిచి గమ్యాన్ని చేరుకుంటారు. అట్టివారు స్వయంగా ఆత్మగౌరవాన్ని అనుభవిస్తూ, ఇతరుల దృష్టిలో దివ్య విభూతులు కలవారుగా మన్నన పొందుతారు. ఇతిహాసాలలో ఇట్టివారిని గురించిన వర్ణనలు చాలా కనిపిస్తాయి. వీరిని మహామానవులుగా నెత్తిన పెట్టుకుని పూజించారు.

జీవనంతో కలసివున్న మస్తిష్కం శరీరం కుటుంబ వైభవం, త్రాసులో ఒక శిబ్బిలో వుంచి, ప్రాణ ప్రతిభను రెండవ శిబ్బిలో వుంచి తూస్తే రెండోదే ఎక్కువ బరువు చూపుతుంది.

అటువంటి వారినే నవరత్నాలని పిలుస్తారు. ఆదర్శాలను ఆలంబనంగా తీసుకుని, త్యాగము, బలిదానము చేయటంవల్ల వారిని నర నారాయణులని పిలుస్తారు. వారి చరిత్రలు ఎందరికో దారి చూపుతాయి. హరిశ్చంద్ర నాటకం చూచిన బాలుడైన గాంధీజీ, తాను హరిశ్చంద్రుడంత గొప్పవాడుకావాలనుకున్నారు. వారుసంకల్పాన్ని పూర్తి చేయగలిగారు. హరిశ్చంద్రుడంత గొప్పవారు కాగలిగారు. సత్యం, అహింస పాటించి రెండవ హరిశ్చంద్రుడు కాగలిగారు.

అటువంటి సాహసం కలగటానికి స్వాధ్యాయం, సత్సంగం, మననం, చింతన, ఆత్మ నిర్మాణం చేసుకోవాలి. మనః స్థితే పరిస్థితిగా మారి తీరుతుంది. ఆధ్యాత్మిక సాధనలో అట్టి ప్రతిభ కలగటానికి ప్రాణాయామం, ప్రాణాకర్షణ వంటివి చేయవలసివున్నది. వాటిలో అన్నిటిలోకి గొప్పది కుండలినీ జాగరణ. ఇది సూర్యోపాసనతో కూడా సాధ్యం. సూర్యుడు భౌతిక శక్తులనే ప్రసాదిస్తాడనుకోవటం సరికాదు. ఆత్మిక దృష్టిలో సూర్యుడు పరమాత్మకు ప్రతీక. అతడు గోలోకంలో ఉండే వేడిని, వెలుతురునూ ఇచ్చే గ్రహంగా మాత్రమే భావించక, అంతరాత్మలో అంతఃకరణలో ఆయన వెలుగు రవ్వగా, సాహసాన్ని కలిగించే అభినవ సృష్టికర్తగా భావించాలి. అతడు స్వయంగా అట్టివాడే. సవిత యొక్క తేజస్విత సాధన, తపశ్చర్య, సఘనశ్రద్ధ, ప్రబల ఇచ్ఛాశక్తి సమన్వయం చేసి ధరిస్తే సాధకుడు నిరాశ పడనవసరం లేదు.

ప్రాణము యొక్క చైతన్య విద్యుత్తు బ్రహ్మాండంలో అంతటా నిండి ఉన్నది. దానిని మనిషి తన సంకల్ప శక్తితో ఎంతటి పరిమాణంలోనైనా గ్రహించవచ్చు. కాని అది మన పాత్రత పైన ఆధారపడి వుంటుంది. జలాశయంలో ఎంతో నీరు వుంటుంది. అందులో ఎంతైనా మనం తీసుకోవచ్చు. కాని మనం తీసుకుపోయే పాత్ర పరిమాణాన్ని బట్టి వుంటుంది.

సూర్యుడు గ్రహనక్షత్రాలన్నిటిలోకి అధిక ప్రకాశం గలవాడు. అది కరెంటుతో వెలిగే బల్బు వంటిది కాదు. తన శక్తితో కాంతితో ఎందరినో జ్యోతిర్మయులను చేయగలడు. ఆయన ప్రభావంతోనే చంద్రుడు అంత కాంతివంతంగా ప్రకాశిస్తున్నాడు. సౌరమండలంలో ఇతర గ్రహాలు గూడా ఆయన ఇచ్చిన ప్రకాశంవల్లనే మనకుకనిపిస్తున్నారు. వృక్షములకు, వనస్పతులకు ఆయన జీవాన్ని ప్రసాదిస్తున్నాడు. ఆయన వల్లనే మొగ్గలు పూలుగా వికసిస్తున్నాయి. కఠోపనిషత్తులో నచికేతునికి ప్రాణం యొక్క గరిమ వివరింపబడి పంచవిధ ప్రాణాగ్ని విద్య ఉపదేశింపబడింది.



ఈ విధంగానే గాయత్రీ మహాశక్తి యొక్క ప్రాణపక్షమూ, శక్తి పక్షమూ కుండలినీ. రెండూ ఒకటే. విద్యుత్తత్వం ఒకటి. ధన, ఋణ విద్యుత్తులు అందులో రెండు భాగాలు. జీవశక్తి, శరీరము, ప్రాణము ఒకటే. దానిలో రెండు భాగాలు, గాయత్రి, కుండలినీ వేరుకాదు. ఒక శక్తి యొక్క రెండు ప్రవాహాలుగా ఒకదానికొకటి సమన్వయకారులుగా సంచరిస్తాయి.

**కుండలిన్యాం సమద్భుతా గాయత్రీ ప్రాణ ధారిణీ**
**ప్రాణవిద్యా, మహావిద్యా, యస్తాంవేత్తి సవేదవిత్**

– యోగ చూడామణి ఉపనిషత్తు

కుండలినియే ప్రాణశక్తిమయియైన గాయత్రి యొక్క ఉత్పత్తిస్థానము. ఈ గాయత్రియే ప్రాణవిద్య స్వరూపిణియైన మహావిద్య. ఎవరు ఈ విద్యను తెలుసుకుంటారో వారు వేదవిదులుగా పిలువబడతారు.

జీవశక్తితోపాటు అయిదు శక్తివంతమైన దేవతలు తమ లక్ష్యాన్ని, ప్రయోజనాలను సాధించటానికి ఉన్నాయి. అవి నిద్రాణమై ఉన్నందున మృతతుల్యంగా పడి ఉంటాయి. ఏ పనీ జరగదు. అందువల్ల జీవుడు దీనుడుగా, బలహీనుడుడుగా ఉండిపోతున్నాడు. ఎప్పుడయితే ఈ సహాయక శక్తులు జాగృతం చేయబడతాయో, అప్పుడు దాని సామర్థ్యం వినియోగించుకోగలిగి మనుష్యుడు సామాన్యుడిగా పడి ఉండక అసామాన్యుడుగా తయారవుతాడు. దుర్దశాగ్రస్తస్థితి వదలి తన గొప్ప గౌరవానికి తగినట్లుగా జీవితాన్ని గడిపే స్థితి కలుగుతుంది. శరీరంలోవున్న పంచతత్వాల విషయం కపిల తంత్రంలో పంచదేవతల రూపంలో ఈవిధంగా చెప్పబడింది.

**ఆకాశ స్యాధిపో విష్ణురగ్నేశ్చైవ మహేశ్వరీ**
**వాయోః సూర్యాః క్షితేరీశో, జీవనస్య గణాధిపః**

ఆకాశతత్వానికి అధిపతి విష్ణువు. అగ్ని తత్వానికి అధిపతి మహేశ్వరీశక్తి. వాయుతత్వానికి అధిపతి సూర్యుడు. పృధ్వీ తత్వానికి స్వామి శివుడు. జలతత్వానికి అధిపతి గణేశుడు. ఈ విధంగా పంచ దేవతలు శరీరము యొక్క పంచతత్వాలకు అధిపతులు.

పంచ ప్రాణులకు గూడా పంచదేవతలు చెప్పబడ్డారు. తంత్రార్ణవంలో ఈ విధంగా చెప్పబడింది.

**పంచదేవమయం జీవ, పంచ ప్రాణమయం శివ**

**కుండలినీ శక్తి సంయుక్తం శుభ్రవిద్యుల్లతోపమం.**

ఈ జీవుడు పంచ దేవతలతో కూడినవాడు. ప్రాణవంతు డైనప్పుడు అతడు శివుడు. ఈ పరికరములు కుండలినీ శక్తి యుక్తములు. వాని ఆకారము మెరిసే మెరుపుతో సమానంగా ఉంటుంది.

మనుష్యుని సూక్ష్మ శరీరంలో ఈ పంచ ప్రాణాలు (1) ప్రాణము (2) ఉదానము (3) అపానము (4) వ్యానము (5) సమానము రూపంలో వికసించి ఉంటాయి. వీటికి అయిదు ఉప ప్రాణాలు ఉన్నాయి. అవి (1) దేవదత్తము (2) కృకలము (3) కూర్మము (4) నాగము (5) ధనంజయము. ఇవి చేతన యొక్క ఐదు మడతలు (layers). వీటి కలయికతో వ్యక్తిత్వం ఏర్పడుతుంది. వీటి స్థాయి యొక్క హెచ్చు తగ్గులను బట్టి వ్యక్తి యొక్క వరిష్టత, విశిష్టత వెలుగొందుతాయి.

ఆధునికతను గోస్టాల్ట్ సైకాలజీని అనుసరించి వ్యక్తిత్వం ఐదు రకాలుగా విభజించబడింది. మానసిక చికిత్సకుడు డా॥ ఫ్రెడరిక్ ఏ వలర్స్ ఈ ప్రతిపాదన చేస్తూ అయిదు పొరలతో (layers) వ్యక్తిత్వం నిర్మితమవుతుందనీ, వీటిని విశ్లేషించి, ఉపయోగిస్తే, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోగలగటం సంభవమేనంటాడు. ఈ ఐదు మడతలూ యివి. (1) క్లీస్ లేయర్, (2) సింథటిక్ లేయర్, (3) ఇంపల్స్ లేయర్, (4) ఇంప్లోజివ్ లేక డెత్ లేయర్, (5) ఎక్స్‌ప్లోజివ్ లేక లైఫ్ లేయర్. నిరర్ధకమైన జీవితంతో ప్రారంభమైన క్లీస్ లేయర్ తన వికాసాన్ని చరమావస్థలో ఒక పేలిపోయిన శక్తిరూపంలోకి తీసుకువస్తుంది. అందులో వ్యక్తి స్వతంత్రుడు, విశ్వసనీయుడు, క్రియాన్వితుడు, నిజాయితీగా జీవించేవాడుగా మారతాడు. గోస్టాల్ట్ పేర్కొన్న ఈ శక్తి ముడతలనే సూక్ష్మ శరీరంలో ఉన్న పంచకోశాలుగా మనం అర్ధం చేసుకోవచ్చు.

బ్రహ్మాండంలో మనకు కనిపించే పదార్థాలన్నీ పంచతత్వాలతో తయారైనట్లుగానే, అదే విధంగా వ్యాపించి వున్న చేతనా ప్రాణరూపంతో గూడా నిండి ఉన్నాయి. ఈ బ్రహ్మాండమంతా పంచచేతనా శక్తులతో నిండి వున్నది. మానవపిండం బ్రహ్మాండంలో ఒక చిన్న ముక్క. బ్రహ్మాండంలో ఉన్నదే పిండాండంలోనూ ఉన్నది. బ్రహ్మాండమంతటా వ్యాపించివున్న పంచప్రాణాలూ, ఈ శరీరంలో గూడా ఉన్నాయి. అవి నిద్రాణంగా, బీజరూపంలో వుంటాయి. బీజంలో వృక్షమంతా సూక్ష్మ రూపంలో వుంటుంది. కాని స్పష్టంగా కనిపించదు. స్త్రీ పురుషుల డింబాణువు (OVUM) , శుక్రాణువు (Spermatozoa) కలసి బాలుని ఆకృతి రూపుదిద్దుకుంటుంది. కాని ఆ రెంటినీ సూక్ష్మదర్శినిలో చూసినప్పటికీ వాటిలో శిశివు యొక్క ఆకృతి మనకు కనిపించదు. సరిగ్గా ఇదే విధంగా సావిత్రి శక్తి యొక్క ఐదు విధాలైన పంచ ప్రవృత్తుల విషయం గూడా ఉంటుంది. దీని స్వరూపం, పరిణామం శరీరంలో దివ్యశక్తి అవతరించినపుడు మాత్రమే అవగతం అవుతుంది. అప్పుడు దాని శక్తిని మనం అర్ధం చేసుకోవచ్చు.



పంచ వైభవాలు యివి (1) బలము (2) ధనము (3) జ్ఞానము (4) విజ్ఞానము (5) కౌశలము. ఈ విధంగా ఇంకెన్నో చెప్పబడ్డాయి. మహాభారతంలో ప్రముఖ యోధులు పాండవులు. శ్రీరాముని సైన్యంలో హనుమంతుడు, అంగదుడు, నలుడు, నీలుడు, జాంబవంతుడు అని ఐదుగురు ముఖ్యసేనాపతులున్నారు. పంచ జ్ఞానేంద్రియాలున్నాయి. పంచ కర్మేంద్రియాలున్నాయి. పంచరత్నాలు, పంచామృతాలు, పంచగవ్యములు, పంచాగ్నులు, ఇటువంటివి ఎన్నో ఉన్నాయి. వేదాంత శాస్త్రంలో పంచీకరణం ముఖ్యమైనది.

కుండలినీ జాగరణ సాధనలో చెప్పబడ్డ పంచకోశాలు, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనంద మయ కోశాలు.

మహాయోగ విజ్ఞానంలో కుండలినీ జాగరణ యొక్క పరిచయం, పంచకోశముల జాగృతి రూపంలో ఇవ్వబడింది.

**కుండలినీ శక్తిరావిర్భవతి సాధకే తథా స పంచకోశేమత్తేజోఽనుభవతిద్రావం**

కుండలినీ జాగృతమయినపుడు, సాధకుని పంచకోశములూ గూడా జ్యోతిర్మయమై ప్రకాశిస్తాయి.

పంచ తత్వాలతో శరీరం తయారయింది. అది సత్వగుణ చేతన యొక్క ఐదు రకాల పొంగు రూపంలో కనిపిస్తుంది. (1) మనో మండలము (2) బుద్ధి (Intellect) (3) ఇచ్ఛ (WILL) (4) చిత్తము (Mind Stuff) (5) అహంకారం (EGO).

పంచతత్వాల రాజసత్వం నుండి పంచ ప్రాణులు ఉత్పన్నమవుతాయి. దీన్నే Vital force అంటారు. పంచ జ్ఞానేంద్రియాలు ఈ ఆధారంపైనే తమ పనులు తాము చేస్తుంటాయి. తత్వముల తామస భాగంతో కాయకళేబరం నిర్మిత మవుతుంది. (1) రసము, (2)రక్తము (3) మాంసము, (4) అస్థి, (5) మజ్జరూపాలలో అవి శరీరంలో పనిచేస్తుంటాయి. మస్తిష్కము, హృదయము, అమాశయము, పుపుషము, గుదము అనేవి విశిష్ట అవయవాలు. అదేవిధంగా పంచకర్మేంద్రియముల ద్వారా పని జరుగుతుంది.

విజ్ఞాన పరిభాషలో పంచప్రాణుల, పం[illegible]శాల వివేచన జరిపినప్పుడు వీటి ప్రతినిధి గుణాలు వ్యష్టి, సమిష్టి వ్యవస్థలు రెంటిలోనూ వ్యాపించి వుంటాయి.

భౌతిక విజ్ఞానంలో గూడా పంచశక్తులకు ప్రముఖస్థానము ఉన్నది.

(1) మహాసత్వము, (2) అల్పసత్వము (3) గురుత్వాకర్షణ, (4) విద్యుదయస్కాంత బలం, (5) యాంటీ మాటర్.

బ్రహ్మాండీయ కణాలు గూడా ఐదు

(1) న్యూట్రినో, (2) క్వార్కస్, (3) పల్సార్స్, (4) ఫోటాన్స్, (5) లెప్టాన్స్ క్వాంటంవేవ్ థియరీని అనుసరించి శక్తి అంతా తరంగాల రూపంలో నడుస్తుంది.

బ్రహ్మాండీయ కిరణాలు ఐదు

(1) అల్ట్రావయొలెట్, (2) ఇన్ఫ్రారెడ్ (3) కాస్మిక్, (4) రేడియో తరంగాలు లేక మైక్రోవేవ్స్ (5) ఇంటర్ స్టెల్లార్ వేవ్స్.

ధ్వని తరంగాలు కూడా ఐదు.

(1) సోనిక్. (2) అల్ట్రాసోనిక్, (3) ఇన్ఫ్రాసోనిక్ (4)హైపర్‌సోనిక్, (5) సూపర్ సోనిక్.

పృథ్విని ఆవరించివున్న ఐదు కవచాలు గూడా వున్నాయి.

(1) లోథోస్ఫియర్, (2) హైడ్రోస్ఫియర్, (3) బయోస్ఫియర్ (4) పీడోస్ఫియర్, (5) ఎట్మాస్ఫియర్. వీటిపైన అయనోస్ఫియర్ 2600 కిలోమీటర్ల ఎత్తువరకు వ్యాపించి వుంటుంది.



ఇందులో గూడా 5 పొరలు (layers) ఉన్నాయి.

(1) ఎండోస్ఫియర్, (2) ట్రోపోస్ఫియర్, (3) స్ట్రాటోస్ఫియర్, (4) ఓజోనోస్ఫియర్, (5) ఎక్సోస్ఫియర్.

పంచశక్తులు జీవభౌతిక క్షేత్రంలో (Biophysical field) లో పని చేస్తాయి. అవి (1) బయో ఎలక్ట్రిసిటీ (జీవ విద్యుత్తు) (2) బయో మాగ్నటిజం, (3) రేడియేషన్ (4) క్రియేషన్ (5) ఇమ్యూనిటీ.

జీవవిద్యుత్తు (bio electricity) లో ఐదు రకాలున్నాయి.

అవి (1) ప్లెక్సస్ ఎలక్ట్రిసిటీ, (2) న్యూరోనల్ ఎలక్ట్రిసిటీ, (3) సెల్యులర్ ఎలక్ట్రిసిటీ, (4) కండక్షన్ ఎలక్ట్రిసిటీ, (5) ఫేషియో ఆక్యులర్ ఎలక్ట్రిసిటీ. వీటినే ఆధ్యాత్మిక పరిభాషలో ఓజస్సు, తేజస్సు వర్చస్సులతో నిండి ఉన్నవిగా చెప్పుకుంటారు.

మస్తిష్కస్నాయు మండలం యొక్క సంచాలనం చేసేవి అయిదు వున్నాయి.

(1) కార్టికల్ న్యూక్లయి, (2) థెలిమస్ (3) హైపోథెలిమస్, (4) మెడుల్లా (5) స్పయినల్ కార్డ్. మస్తిష్కాన్ని క్రియాన్వితంగా వుంచే అయిదు రస స్రావాలున్నాయి. వీటినే న్యూరో హ్యూమరల్ సెక్రెషన్స్ అంటారు. అవి (1) డోపామిన్, (2) ఎండార్ఫిన్, (3) సిరాటోనిన్, (4) ఎన్కెఫెలిన్ (5) గాబా అంటారు. వీటిలో హెచ్చుతగ్గుల వల్లనే మానసిక వ్యాధులు కలుగుతాయి. ఐదు హార్మోను గ్రంథులు వాటి సంగతి పంచకోశాలలోనే వున్నవి. అవి (1) పీనియల్, (2) పిట్యూటరీ (3) థైరాయిడ్. (4) ఎడ్రినల్, (5) గోనెడ్స్. పంచ చక్రాలను గురించి చెప్పేటప్పుడు ఆరవది అయిన థైమస్ గ్రంథి గూడా వస్తుంది.

ఈ విధంగా బ్రహ్మాండ వ్యాప్తంగా, శరీరగతంగా కొన్ని రకాల విభజనలున్నాయి. వీటి క్రియాకలాపాలు సూక్ష్మంగా వుంటాయి. ఈ పంచముఖ శక్తులనే సావిత్రి యొక్క పంచముఖములని, కుండలినీ శక్తి యొక్క పంచకోశములనీ, వాటి అంగప్రత్యంగములనీ గ్రహించాలి. ఇందులో కొన్నింటిపైనైనా నియంత్రణ సాధిస్తే పంచలోకాలలోని, పంచ దేవతల ద్వారా సాధకునిపై దివ్యశక్తిభరిత పుష్ప వృష్టి కురుస్తుంది. కుండలినీ జాగరణ యొక్క ఫలశ్రుతి ఇట్టి విశిష్టతను కలిగి ఉన్నది.

## 7

# ప్రాణశక్తి యొక్క కళేబరము ఈ కాయపంజరము

ఏ కాయకళేబరంలో ప్రాణాగ్ని సముచ్చయ రూపంలో కుండలినీ శక్తి మూడున్నర చుట్టలుచుట్టుకుని పెరుగుతున్నదో, అది స్వయంగా విలక్షణతలో తక్కువదేమీకాదు. రక్తమాంసములతో కూడిన ఈ పిండం అనుపమ కళాఖండంగా చెప్పబడింది. ఇందులో అనంతమైన అలౌకిక శక్తుల భాండాగారము నిద్రాణమై పడివున్నది. స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల రూపంలో ఇందు సక్రియత, విచారణ, భావన, నిష్ఠ, ప్రజ్ఞ, శ్రద్ధల వంటి విభూతులు వెలుగుతుంటాయి. వీటిని జాగృతం, వికసితం చేయడంతో మనుష్యుడు క్షుద్రుడుగాక, మహాత్ముడుగా, నరుడుగాక, నారాయణుడుగా మారతాడు.

పంచతత్వాలతో తయారైన ఈ కాయం, విశ్వబ్రహ్మాండంలో గల అన్నిటికంటే విలక్షణ శక్తిని కలిగివున్న Power House వంటిది. వైజ్ఞానిక శిరోరత్నమైన ఐన్‌స్టీయిన్ తన శక్తి సిద్ధాంతంలో E= MC2 అని ప్రతిపాదించాడు. ఒక పరమాణువు నుండి 3,50,000 క్యాలరీల శక్తి ఉత్పాదన జరుగుతుంది. మనుష్య శకీరం విశ్వ బ్రహ్మాండంలోని సమస్త స్థూల, సూక్ష్మ, అదృశ్యకణ సముదాయంతో నిర్మింపబడింది. సగటున అరవై కిలో గ్రాములు బరువుగల స్థూల శరీరంలో ప్రత్యక్ష రూపంలో, డివ్య తత్వాలతో తయారుచేయబడిన సూక్ష్మ, కారణ శకీరాలలో ఎంత అధికశక్తి భాండాగారం దాగి ఉన్నదో, దాన్ని గురించి అనుమానమేమీ లేదు. శక్తి పుంజం కావటం వల్లనే దాన్ని "జ్యోతిషాం జ్యోతి" అని పిలుస్తారు. "శరీర మాధ్యం ఖలుధర్మ సాధనం" అంటే అర్థం, ఋషుల భాషలో, శరీరము యొక్క సాధన, జాగృతి, సునియోజనలను లోక మంగళ హేతువులనుగా చేయమనే నిర్దేశం.



మనిషి శరీరంలోని అంగ, ప్రత్యంగాల కార్యకలాపాలను గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. హృదయాన్ని తీసుకుంటే, రక్తప్రవాహం నదీ ప్రవాహం వంటిది గాదు. ఒక శక్తివంతమైన వరవడితో, పీడనశక్తితో జోడించిన నీటివలె ప్రవహిస్తుంది. గుండె ఒక నిమిషములో 72 సార్లు కొట్టుకుంటుంది. ఒక్కొక్కసారి గుండె కొట్టుకోటంతో లెక్క పెట్టలేనన్ని విద్యుత్తరంగాలు చలిస్తాయి. వీటిని ఎలక్ట్రోకార్డియోగ్రాం, హిజ్బండల్ కార్డియోగ్రామ్ ద్వారా గమనించవచ్చు. సెకండులో 0.83 కాలం మాత్రమే గుండెకు విశ్రాంతి దొరుకుతుంది.

హృదయంతోపాటు ఊపిరితిత్తులు గూడా జన్మాంతం వరకూ విశ్రాంతి నెరుగవు. అవి 20 నుండి 30 అంగుళాల ప్రమాణంలో గాలిని నింపుకుని చలిస్తూ ఉంటాయి. శ్వాస నిమిషానికి 18 నుండి 20 సార్ల వరకూ వుంటుంది. శరీరానికి ఆక్సిజన్‌ను అందించి, చెడు వాయువును బయటికి నెట్టటం జరుగుతూ వుంటుంది. వాయుకోష్టకముల సంఖ్య వేలల్లో ఉంటుంది. వీటిని ఒకదాని వెంట ఒకటి పేరిస్తే శరీరానికి 55 రెట్లు ఉంటుంది. మూత్రపిండాలు బూడిద రంగు ఆపిల్ ఆకృతిలో 150 గ్రా॥ బరువు వుంటాయి. ఒక్కొక్క మూత్ర పిండం 4 అంగుళాల పొడవు, ఒకటిన్నర అంగుళు ఎత్తు, 2 అంగుళాల వెడల్పు ఉంటుంది. శ్వాసకోశాలు వాయువును శుద్ధి చేసినట్లుగా, ఇవి జలాన్ని శుద్ధి చేస్తాయి. అనవసరమైన నీటిని మూత్రం రూపంలో బయటికి పంపిస్తాయి. వీటిలో 10 లక్షలకు మించిన నాళికలు వున్నాయి. ఒక్క గంటలో ఇవి శుద్ధి చేసిన రక్తం బరువు మన శరీరం బరువుకు రెట్టింపు వుంటుంది.

అమాశయం పని ఆహారాన్ని జీర్ణం చేయటం. ఇది అత్యంతం, జటిలం, విలక్షణం గూడా. ఇది ఒక చిన్న రసాయనశాల వంటిది. ఇందులో ఎన్నో రకాల రసాయన పదార్థాలు వినియోగింపబడతాయి. కళ్ళు, చెవులు అన్నింటి పనీ చూస్తే అన్నీ ఆశ్చర్యజనకంగానే ఉంటాయి.

చర్మం శరీరానికి రక్షణ కవచంగా పనిచేస్తూ వుంటుంది. మనుష్య చర్మాన్ని పరీక్షిస్తే షుమారు 250 చ.అ. వుంటుంది, దీని బరువు షుమారు 3.3/4 కి.గ్రా. వుంటుంది. ఒక చదరపు అంగుళం చర్మంలో 82 అడుగుల పొడవు గల నాడులు వుంటాయి. 12 అడుగుల పొడవుగల రక్తనాళాలు వుంటాయి. రోమకూపాలురోజుకు ఒక పౌను చెమటను బయటికి నెడతాయి. శ్వాసక్రియ ఒక్క శ్వాసకోశాల ద్వారానే కాక చర్మం ద్వారా గూడా జరుగుతుంది. చర్మంలో వ్యాపించివున్న జ్ఞాన తంతువుల పొడవు 450 మైళ్ళు

ఉంటుంది. త్వచయొక్క "మెలేనిన్" రసాయనం చర్మం రంగు తెలుపు, పసుపు, నలుపు రంగులకు కారణభూతమవుతుంది.

సాధారణంగా చర్మం 0.3 నుండి 3 మి. మీ. వరకు మందం ఉంటుంది. అన్నిటీకన్నా పీలగా 0.5 మి. మీ. మందం కాళ్ళ మీద ఉంటుంది. అరికాలిపైన మందం ఎక్కువగా షుమారు 6 మి. మీటర్లు ఉంటుంది. చర్మంలో లెక్కకు మించిన

చిన్న చిన్న రోమకూపాలు ఉంటాయి. సుమారుగా 31/2 కోట్లు ఉండవచ్చు. ఎనాటమీ ఆధారంగా శరీరం 6 పొరలుగా వుంటుంది. నాటీ కార్యక్రమాలు విభిన్నంగా ఉంటాయి.

సువిఖ్యాత వైజ్ఞానికుడు డా॥ లోగన్ క్లేన్‌డేనింగ్ దీన్ని ఒక విలక్షణమైన రహస్యమయ సంరచనగా వల్లిస్తాడు. శరీరం మీద చర్మం అంతటా వ్యాపించి నిష్క్రియంగా ఉండక సక్రియమైన అవయవంగా వల్లిస్తాడు. చర్మము యొక్క ముఖ్యమైన పని స్పర్శ. ఈ సన్నని ఆవరణలో గొప్ప శక్తులు ఇమిడివున్నాయి, ఇవి వికసిస్తే ఇంద్రియాలన్నీ చక్కగా పనిచేస్తాయి. వికసించి, ప్రశిక్షితమైన చర్మం, నాలుక, ముక్కు, చెవులు, కండ్లు చేసే పనులలో అతీంద్రియ శక్తులనువెలికితీయగలడు. రాబోయే రోజుల్లో చర్మం యొక్క శక్తులు నిదానంగా మనకు తెలుస్తాయి. చర్మంతోనే చూడగలగటం, రుచి చూడటం జరుగుతుంది. గ్రుడ్డివారు, చెవిటివారు, చర్మంతో చూడగలరు.

మానవుని మెదడు నిర్మాణం ఇంకా విలక్షణమైనది. 26 చ.అం. పరిణామం గల చిన్న చుట్టలో 3 పౌండ్ల బరువు గల మెదడు భవిష్యత్తుకు వర్తమానానికి సంబంధించిన సమస్త జ్ఞానాన్ని తనలో ఇముడ్చుకుని ఉన్నది కాని, నిద్రాణమైవున్నది. అందులో సంపూర్ణ ఈశ్వరీయ శక్తులు బీజరూపంలో ప్రకాశిస్తున్నాయి. మనిషి మెదడులో 24 కోట్ల కోశాలు తంత్ర పరంగానూ, 2400 కోట్ల, 5 లక్షల తంతువుల గ్రేమేటర్ పేరుతో పసుపుపచ్చ, తెలుపు రంగుల ద్రవం నిండి వుంటుంది. ఈ మెదడు సమస్త శారీరక ప్రక్రియలను, మాంస కండరములను, శ్వాసప్రశ్వాసలను నియంత్రణ చేస్తుంది. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలుగా మనచుట్టూ వ్యాపించివున్న పంచ తన్మాత్రలలో మార్పు, చేర్పులను ఇది గ్రహిస్తుంది. వాటిని విశ్లేషించి, గ్రహిస్తుంది. అంతేగాక పూర్వ విషయాలు, ఇప్పటి విషయాలు, పూర్వజన్మలు, ఈ జన్మ సంస్కారాలు, సుఖ దుఃఖాల అనుభూతులు, అన్నీ మెదడులో ఉంటాయి. దీన్ని వైజ్ఞానికులు గూడా ధృవపరిచారు.



అంతః స్రావగ్రంధులు, బహి స్రావ గ్రంధుల సంరచన, కార్యప్రణాళిక చూస్తే ఒక గారడీలాగా కనిపిస్తుంది. ఈ గ్రంధులు మనిషి శారీరక నిర్మాణానికి సహకరించటమేగాక చేతన, అచేతన మస్తిష్కాలపై గూడా రహస్య రీతిలో ప్రభావం చూపుతాయి.

శరీరంలోని జీవకోశాలు చిన్నవిగా ఉంటాయి. శరీరమంతటా ఈ జీవకోశాల సముద్రం వ్యాపించి వుంటుంది. ఇందులో 65 శాతం జలం. అందులో సైటోప్లాజమ్, నాభిక, జైవిక తత్వాలు తేలియాడుతూ ఉంటాయి. ఈ తత్వాల నిర్మాణంలో కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్, నైట్రోజన్, ఫాస్ఫరస్ మొదలైన ధాతువులు ఉంటాయి. శరీర శాస్త్రాన్ననుసరించి మానవ శరీరంలో 6 కోట్ల కొశికలు ఉంటాయి. వీటి నిర్మాణం భౌతికశాస్త్ర పరిధికి అతీతంగా చెప్పబడింది.

జీవకోశాలలోని సైటోప్లాజం మధ్యలో ఒక మధ్యవర్తినాభి కేంద్రం ఉంటుంది. ఇందులో 23, 24 గుణ సూత్రాలు (CHROMOZOMES) ఉంటాయి. వీటినే GENES అంటారు. ప్రతి జీవకోశంలోనూ ఇది 5000 నుండి 1,20,000 వరకూ వుంటాయి. వీటి సంరచన గూడా D.N.A., R.N.A. రసాయనాలతో జరుగుతుంది. ఇది సూక్ష్మతకు చరమసీమ. వంశానుక్రమరీతి అంతా వీటిపైన ఆధారపడి వుంటుంది. పూర్వీకుల లక్షణాలన్నీ ఇందులో ఉండి సమయానుకూలంగా ప్రకటితమవుతాయి.

మనకు కనిపించేది తల్లి, తండ్రి బాలునికి జన్మనివ్వటం. సంతానం గూడా వారివలెనే ఉంటారు. కాని జీన్స్ (GENES) ననుసరించి, తల్లిదండ్రుల పోలికలతోపాటు ఇంకా అసాధారణమైన విషయాలు పిల్లలు పెద్దవారైన కొద్దీ బయటకి వస్తాయి. సంతతి విలక్షణత ఆశ్చర్యకరంగా ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మికత పరిభాషలో పూర్వజన్మ సంస్కారమని పిలుస్తారు.

మనుష్యుని నిర్మించిన జీవశక్తి యొక్క సామర్థ్యం, చూస్తే అది మనలను నిశ్చేష్టులను చేస్తుంది. బీజం నుండి అంకురం దాని నుండి మొక్క మొక్క నుండి మానుగా పెరగటం ఆశ్చర్యకరంగా ఉంటుంది. వీటికన్నా ఆశ్చర్యం పురుషార్థం వికసించటం.

శుక్రాణువు ఎంత చిన్నదంటే అది సూది మొనలో కొన్ని వేల వంతు వుంటుంది. రతి క్రియలో యోనిలో విద్యుత్ స్పందనలు కలుగుతాయి. వానిచే ఉత్తేజితమై శుక్రాణువు తనసహచరి డింబం (OVUM) కోసం వెదుకుతుంది. దానివేగం చిరుతపులివలె

ఉంటుంది. డింబాణువును పట్టుకోటానికి అది పరిగెత్తటం మనుష్యుడు భూమిచుట్టూ ప్రదక్షిణం చేసినంత పద్ధతిలో ఉంటుంది.

శరీరం లోపల ఇటువంటి రహస్యాలు ఇంతవరకూ ప్రకటితం కాలేదు. హార్మోనులు, వంశానుక్రమం, జీవకోశాల అద్భుత శక్తి సామర్థ్యాలు, అచేతన మనస్సు, భావసంవేదన, అతీంద్రియ సామర్థ్యం, స్వసంచాలిత జీవన పద్ధతి, ప్రభావతేజోవలయం, రసాయనిక పదార్థాలు, ప్రాణాగ్ని రూప దైవీ శక్తిపుంజం, ఏం చేసేదీ మనకు అర్థం కాదు. ఇవన్నీ ఎవరి దర్శకత్వంలో నడుస్తున్నవో ఆ శక్తి సూక్ష్మశరీరంతో జరిగే పనిగా చెప్పి మనలను మౌనంగా ఉంచింది.

మానవ శరీరం విషయంలో వైజ్ఞానికుడు లార్డ్ హెర్బర్టు చెప్పింది.

Who So ever concedes the study of Anatomy, can never be an atheist శరీరక విజ్ఞానాన్ని గ్రహించిన వాడెవడూ నాస్తికుడు కాజాలడు అని. అది పరబ్రహ్మ శక్తి యొక్క ఒక చక్కని చిత్రకారుని, సృజనాత్మకశక్తి రూపంలో స్వీకరించి, మానవ శరీరంలోని, స్థూల, సూక్ష్మములను రెండింటినీ సరిగా, సదుపయోగం చేసుకుని జీవితాన్ని సఫలం చేసుకోవాలి.



జాగృత సూక్ష్మశరీరం సిద్ధుల సముచ్ఛ్రయం



(8)

## షట్చక్రాల బోనులో ఖైదీ - చేతనా మహా సాగరం

మానవ కాయం యొక్క శక్తిని గురించి ఇంతవరకూ జరిగిన చర్చ అంతా సామాన్య జ్ఞానపరిధిలోనికి వస్తుంది. దాని నంతటినీ యంత్ర పరికరాల సాయంతో తెలుసుకోవటం జరిగింది. అది కాయం యొక్క స్థూలపక్షం. దీనినంతటినీ పాథాలజిస్టులు విశ్లేషణ చేసి కాయచికిత్స, శల్య చికిత్సలకు ఉపయోగిస్తారు.

ఇకముందు మనం చేతనాశక్తిని గురించి చర్చిస్తున్నాము. అది స్థూలము, సూక్ష్మము గూడా. స్థూలం ఎంతవరకంటే ప్రాణము పోయినప్పుడు శరీర యంత్రాంగమంతా స్తంభిస్తుంది. సూక్ష్మ విషయం అది చేసే చిన్న, పెద్ద పనులు, విశ్వ చేతనతో ముడిపడి ఉంటాయి. ఈ విశ్వమంతటా వ్యాపించివున్న శక్తిని గ్రహించటం, వదలివేయటం జరుగుతూ వుంటుంది. వ్యక్తిగత చేతన, విశ్వచేతనలో ఒక అంగం కావటంవల్ల, దాని నుండి సతతమూ అనుదానం కలుగుతూ, ఆదానప్రదానాలు జరుగుతూ వుంటాయి. కుండలినీ శక్తిని గురించి చర్చించేటప్పుడు సూక్ష్మ చేతనాశక్తి యొక్క వివేచన ఈ సందర్భంలో చేయబడుతుంది.

మానవ శరీరంలో ఎన్నో కేంద్రాలు ఉన్నాయి. వాటిలో జీవనీశక్తి ప్రాణ (ఊర్జ) చిమ్మబడుతూ ఉంటుంది. వీటిని మర్మస్థానాలని పిలుస్తారు. వీటి సంఖ్య ఏడువందలు. ఈ స్థానాలలో ప్రాణశక్తి హెచ్చుతగ్గులు కలిగినప్పుడు స్వాస్థ్యం కొరవడుతుంది. వ్యక్తికి అనేక రోగాలుకలుగుతాయి. చికిత్సావిజ్ఞానంలో మర్మస్థానాలకు విశేష ప్రాధాన్యత ఇవ్వబడింది. జపాన్, చైనా దేశాల్లో యాక్యూపంక్చర్, యాక్యూప్రెషర్ చికిత్సా ప్రణాళిక ఈ మర్మస్థానాలపైన ఆధారపడివున్నది.

సుప్రసిద్ధ వైజ్ఞానికుడు కార్ల్‌ఫ్రీడ్ "The Vital Centres of Mind" అనే గ్రంథంలో మర్మస్థానాలలో తాంత్రికతంతువులు అధికంగా కేంద్రీకృతమై ఉండటంవల్ల ఈ కేంద్రాలన్నీ ఒక దానితో ఒకటి సంబంధం కలిగి వుంటాయని పేర్కొన్నారు. మర్మస్థానాలేగాక శరీరంలో ఏడు ప్రముఖ కేంద్రాలున్నాయి. వాటిల్లో ప్రాణశక్తి, అతీంద్రియ శక్తుల వైభవం నిద్రాణంగా పడిఉన్నది. ఈ స్థానాలను చక్రములు (Plexus) అని పిలుస్తారు. ఈ కేంద్రాలలో జ్ఞానతంతువులు ఎక్కువగా గుమిగూడి ఉంటాయి. స్థూల, సూక్ష్మ శరీరాలు కలిపే చోట ఈ చక్రాలు ఉన్నాయి.

యూరపీయ ప్రఖ్యాత మనోవైజ్ఞానికుడు పెరాసెల్సస్ అనే ఆయన శరీరంలోని సూక్ష్మ కేంద్రాలను ASTRUM (తారా) నామంతో పేర్కొంటూ వీటిని శక్తిపుంజాలుగా చెప్పారు. ఆయన చెప్పేదాని ప్రకారం ఈ సూక్ష్మ కేంద్రాల ఆధారంగా గ్రహ, నక్షత్రీయ, బ్రహ్మాండీయ శక్తులు మనుష్య శరీరంలో అవతరిస్తాయి.

యోగాచార్యులు శక్తి కేంద్రాలను కమలములనే పేరుతో పిలుస్తారు. ఆ విధంగా హృదయ కమలం, నాభికమలం, సహస్రార కమలం మొదలైనవి వాడుకలోనికి వచ్చాయి. వాటిని ఆంగ్లపరిభాషలో ప్లెక్సస్‌లని (Plexus), జపాన్ జెన్ ధర్మంలో క్యూసేస్ అనీ పిలుస్తారు. చైనాకు చెందిన టావో ధర్మంలో చక్రములు విశ్వ బ్రహ్మాండంలో తిరిగే నర-నారులు యాంగ్-ఇన్ శక్తుల ఏకత్రీకరణ - సమ్మేళన కేంద్రాలుగా పేర్కొన్నారు.

సర్ జాన్ ఉడ్‌రఫ్ అనే ఆయన Power As Reality లో వి.జి. రేల్ అనే ఆయన The Mysterious Kundalini లోనూ, శ్రీ దాస్ గుప్తా గారు History of Indian Philosophy వాల్యూమ్ "8" లోనూ, ఇవాన్స్ వాంటూజ్ Tibetan Book of Great Liberation లోనూ, H.G. Wells Mythology of Soul లోనూ ఈ సూక్ష్మ శరీర సంరచనను వర్ణించారు. వీటికన్నిటికి ఆధారం భారతీయ యోగులు, ఋషులు దర్శనకారులూ తంత్ర శాస్త్రంలో వివరించిన విషయాలే ఉన్నాయి. యోగ కుండల్యుపనిషద్, యోగార్ణవ తంత్రం, కులార్ణవ తంత్రం, శారదా తిలకం మొదలైన గ్రంథాలలో కుండలినీ, ఇడ, పింగళ, సుషుమ్న, మేరుదండం, మూలాధారం, సహస్రార రూపంలో రెండు కేంద్రాలకు సంబంధించి చేసిన వివేచన, విజ్ఞాన సమ్మతమైన భాషలో కొంత వరకు వివరింపబడుతుంది.



సుషుమ్న వైజ్ఞానిక స్థాయివిద్యుతీయ ద్విధ్రువ కేంద్రం (Electric Dipole) గా గ్రహించబడింది. దాని క్రింద భాగం ఋణ విద్యుత్తుతో కూడినది. పైభాగం సెరిబ్రం పేరుతో ధన విద్యుత్తుతో కూడినది. కాడా ఈక్వినా (Equina) మూలాధార చక్రం స్థితీ ఒకటే. ఈ విధంగా సెరిబ్రంలో వెలిగే విద్యుత్‌స్ఫులింగాల శోభ (Ascending Reticular Activating System) సహస్రారం సమకక్షగా చెప్పబడింది. అసామాన్య స్థితిలో, ప్రవాహం క్రిందనుండి పైకి పారినప్పుడు దీన్ని కామబీజమునుండి బ్రహ్మబీజం వరకూ యాత్రగా చెప్పబడింది. మేరుదండరూప దేవయాన మార్గం ఇదే. అలంకారిక రూపంలో ఈ అంగములకు విభిన్న నామములు యివ్వబడ్డాయి. ఇది సూక్ష్మ విద్యుదయస్కాంత తరంగ ప్రవాహం. వైజ్ఞానికుల ననుసరించి శరీరంలో అన్ని చోట్లా కలిపి సెంటీమీటరుకు లక్ష వోల్టుల విద్యుత్తు ప్రవహిస్తుంటుంది. ఇతర జీవ జంతువులలో జననేంద్రియం నుండి, శ్వాసమార్గం ద్వారా ప్రతిక్షణం ఈ శక్తి క్షీణిస్తూ చివరకు నశించిపోతుంది. మనిషి మాత్రం ఈ సామర్థ్యం విధాతతో కూడి ఉండి, స్ఖలనంతో పతనమైపోకుండా, ఊర్ధ్వగామిగా, యోగాభ్యాసంతో చక్రబంధనం చేస్తూ, సహస్రారాన్ని జాగృతం చేసి తన తేజోవలయాన్ని పెంపొందించుకోవచ్చు.

చక్రాలు ఆరు. ఏడవదైన సహస్రారం ఇందులోకి రాదు. దాన్ని సహస్రదళ కమలమని గూడా పిలుస్తారు. క్రింద నుండి పైకి ఈ చక్రాల క్రమం ఎనాటమీతో సంబంధం కలిగి ఉన్నది దాని సంక్షిప్త వివరణ .....

మూలాధారచక్రం సుషుమ్న (Spinal Cord Central Canal) క్రింద మొనవద్ద వెన్నుముక యొక్క Coccigial Area, Perinium లో గుదమునకు, జననేంద్రియానికి మధ్య భాగంలో ఉంటుంది. దీనిపైన KADA EQUINA నుండి వచ్చే Sacral Nerve Routes ఒక గుత్తిగా తయారై Sacral లేక Pernneal Plexus తయారవుతుంది. ఈ నాడుల గుత్తులలో ప్రవహించే విద్యుత్ప్రవాహం సుడిగాలి వలె శక్తివంతమైన సుడిగుండం వలె ఉంటుంది. ఈ సూక్ష్మ విద్యుత్ ప్రవాహాన్నే మూలాధార శక్తి అని పిలుస్తారు. దీనిపని, ఉత్పాదన, ప్రజననం (Production and Creation). కుండలినీ మహాశక్తి మూడున్నర చుట్టలు చుట్టుకొని ఇక్కడ నిద్రాణమై ఉంటుంది. దీనిని 4 దళములు గల కమలంగా యోగి జనులు చూస్తారు. ఈ నాలుగు వృత్తులు పరమానందం, సహజానందము, యోగానందము, వీరానందములకు ప్రతీకలు, ఇక్కడ శబ్దబ్రహ్మ యొక్క

కంపన కలిగినప్పుడు "లం" శబ్దం ఉత్పత్తి అవుతుంది. ఈ చక్రం యొక్క తన్మాత్ర గంధం, తత్వం పృధ్వి.

ఇక్కడ నుండీ ఎగువ వైపుకు యాత్ర చేసేటప్పుడు తరువాత చక్రం స్వాధిష్ఠానం. ఇది మూలాధార చక్రానికి 4 అంగుళాల పైన Hypogastrium స్థానంలో ఉన్నది. దీనివద్ద ఉన్న Plexus సుషుమ్నకు రెండువైపులా ఉన్న Sympathetic Ganglion లేక సుషుమ్న యొక్క నాడిగుచ్ఛకములతో కలసి ఏర్పడుతుంది. దీనితో కలసివున్న అంతరిక అవయవం ఎడ్రినల్ గ్రంధి. దీని నుండి ఎడ్రినల్ హార్మోను ఉత్పత్తి అవుతుంది. ప్రతి కూలతలను ఎదుర్కొనే శక్తి దీనివల్ల కలుగుతుంది. ఉత్సర్జన, విసర్జన దీనివల్ల జరుగుతాయి. ఈ చక్రం జాగృతం కావటంవల్ల బలిష్ఠత, స్ఫూర్తి పెరుగుతాయి. ఆలస్యము, ప్రమాదము. అవజ్ఞ, అవిశ్వాసం మొదలైన దుర్గుణాలు పోతాయి. ఇక్కడ ఉన్న కమలం యొక్క దళాలు ఆరు. బీజమంత్రం "వం". ఈ చక్రం యొక్క తన్మాత్ర రసం. తత్వం జలం. మూలాధారం, స్వాధీష్ఠానం ఒక సంభావంలోనికే వస్తాయి. వీటికి సంబంధించిన గ్రంధి రుద్రగ్రంధి.

మూడవ చక్రం **మణిపూరము.** శరీర నిర్మాణ దృష్టిలో ఇది నాభి స్థానంతో వెన్నెముక యొక్క Lumbar Region లో ఉన్నది. దీని పైన Solar Plexus ఉన్నది. Sympathetic Ganglion లేక Vegas Nerve యొక్క నాడీగుచ్ఛకాలతో కలసి ఏర్పడుతుంది. దీనికి సంబంధించిన గ్రంధి Pancreas ఇక్కడ హార్మోన్లు గాక Enzymes తయారవుతాయి. ఈ చక్రం జాగృతం కావడంవల్ల సంకల్పబలం, పరాక్రమం పెరుగుతాయి. జీర్ణక్రియలో సహాయపడుతుంది. మనోవికారాలు తగ్గి, పరమార్ధ కార్యాలలో శ్రద్ధ పెరుగుతుంది. నాభివద్ద వున్న ఈ కమలానికి పది దళాలు ఉన్నాయి. దీని బీజమంత్రం "రం" తన్మాత్ర రూపం. తత్వం అగ్ని. దీని జాగరణవల్ల శరీరంలోని మూడు అగ్నులు జాగృతమై ఊర్ధ్వ గమనంలో సహాయపడతాయి. ఈ చక్రము యొక్క అద్భుత శక్తిని తన చక్రామెషిన్‌తో జపానుకు చెందిన డా॥ హిరోషిమా మోటయామా గ్రాఫ్ పైన చిత్రించ గలిగారు. టిబెటీయులు దీన్ని మణిపద్మంగా పిలుస్తారు.

నాలుగవది అనాహత చక్రం. ఇది హృదయస్థానం వెనుక Cardiac Plexus స్థానంలో ఉన్నది. ఇది Sympathetic Ganglion లేక సుషుమ్న, వేగస్ నెర్వ్‌తంత్రులు కలసి ఒక వలగా తయారై హృదయ క్షేత్రమంతటికీ శక్తినిస్తుంది. దీనికి 12 దళాలు. Peace



Maker కి శక్తి దీనివల్లనే కలుగుతుంది. దీనినే భావమండలమని పిలుస్తారు. కళాత్మక భావనలు, రసానుభూతి, కోమల సంవేదనలు ఇక్కడే ఉత్తత్తి అవుతాయి. దీని జాగరణ వల్ల ఉదారత, సహకారిత, పరమార్ధ పరాయణత, వసుధైక కుటుంబిక భావనలు కలుగుతాయి. దీనితో థైమసు (Thymus) గ్రంధి కలసి ఉంటుంది. ప్రాణధారణ, సునియోజన దీని ముఖ్యమైన పని. ఈ చక్రం యొక్క బీజమంత్రం "యం". అనాహతనాదం, శబ్దబ్రహ్మల కేంద్ర స్థానమిది. శబ్దము దీని తన్మాత్ర. వాయువు దీని తత్వం. అనాహతము, మణిపూరము కలసి సూర్యఖండము, విష్ణుగ్రంధిగా పిలువబడ్డాయి.


కంఠంలో విశుద్ధి చక్రం ఉన్నది. థైరాయిడ్ (Thyroid) గ్రంధి వెనుక Pharengial లేక Laryngial Plexus దీనికి సంబంధించినది. ఈ చక్రం జాగృతం కావటంవల్ల అతీంద్రియ సామర్థ్యం యొక్క నిద్రాణమైన బీజాంకురం విచ్చు కుంటుంది. ఈ చక్రం సూటిగా అచేతన మనస్సు లేక చిత్తమండలం పైన ప్రభావం చూపి మెదడులోని కుడిభాగంలో గల Silent Area ను జాగృతం చేస్తుంది. ఇక్కడ ఉన్న కమలానికి 16 దళాలు ఉన్నాయి. బీజమంత్రం "హం". స్పర్శ దీని తన్మాత్ర, ఆకాశం దీని తత్వం.

ఆజ్ఞాచక్రం ఆరవది, చివరది. విశుద్ధి, ఆజ్ఞాచక్రం కలసిన చంద్ర సమూహం, బ్రహ్మగ్రంధిగా తయారవుతుంది. దీని బీజమంత్రం "ఓం". తత్వం మనస్సు. ఇది రెండు దళాలను కలిగి ఉంటుంది. పీనియల్, ఇది పిట్యూటరీ గ్రంధుల కలయికతో ఏర్పడుతుంది. భ్రూమధ్యంలో ఈ రెండు గ్రంధులూ వున్నాయి. శరీరమంతటా గతివిధులు దీనివల్లనే కలుగుతాయి. దీని జాగరణ వల్ల దివ్యచక్షువు తెరుచుకుంటుంది. Hypothalamus లో జాగృతి కలిగినప్పుడు మస్తిష్కం యొక్క అన్ని పొరలూ విచ్చుకొంటాయి. వ్యష్టిశక్తి సమిష్టి చేతనతో సంబంధం ఏర్పరచుకోవటంలో సామర్థ్యం కలుగుతుంది.

సహస్రారం, కుండలినీ జాగరణ మహాయాత్రలో చివరి మజిలీ. ఇది మెదడు మధ్య Internal Capsule లేక Activating System లో ఉంటుంది. ఇక్కడ నుండి స్ఫులింగ సహస్రం చెలరేగుతాయి. అందువల్ల దీన్ని సహస్రారమని పిలుస్తారు. దీనినే బ్రహ్మలోకం, బ్రహ్మరంధ్రం అని పిలుస్తారు.

ఆజ్ఞాచక్రం దీని ఉత్పాదన కేంద్రం కావటం వల్ల కలసి ఉంటుంది. సహస్రారం

ఉత్తరధృవం. బ్రహ్మాండీయ (విశ్వ) చేతనతో కలసి బ్రహ్మానంద సుఖాన్ని కలుగజేస్తుంది. సహస్రార జాగరణ యొక్క అర్థం అన్ని Grey Matter కేంద్రముల జాగరణ. సుషుమ్న నాడి మూలాధార చక్రంతో ఆరంభమై పైకి వస్తుంది. దాని ఇరుప్రక్కల పింగళ, ఇడానాడులు ఉంటాయి. ఇడ ఎడమవైపున ఉండి చంద్రనాడి అని పిలవబడుతుంది. పింగళ కుడివైపు ఉండి సూర్యనాడి అని పిలవబడుతుంది. ఇవి + ve, - ve charges కలిగి వుంటాయి. ఈ రెండూ సుషుమ్నతో కలసి గంగ, యమున, సరస్వతుల త్రివేణి సంగమంగా మూలాధారం వద్ద, ఆజ్ఞాచక్రం వద్ద విలసిల్లుతుంది. ఇడా, పింగళులు Para Sympathetic Systems కు ప్రతినిధులు. వస్తుతః కుండలినీ శక్తిని గురించి స్థూల Anatomy శబ్దాలతో వర్ణన అసంభవం. అయినా ప్రయత్నించటం జరిగింది. కుండలినీ Serpent Power, జీవనశక్తి, Fire of Life ఇలా ఇంకా ఎన్ని పేర్లో ఉన్నాయి. షట్చక్రముల, కుండలినీ జాగరణ వల్ల అద్భుత ఊర్ధ్వశక్తి ఉత్పత్తియై, బ్రహ్మవర్చస్సుతో సంపన్నం చేస్తుంది.



షట్చక్రముల జాగరణ – కుండలిని పైకిపోవుట



# ⑨

## ఏడు రత్న కోశముల రాశి ఈ దైవ శరీరము

కుండలిని గురించి చర్చించేటప్పుడు చాలాసార్లు షట్చక్రాలను గురించిన ప్రసంగం వస్తుంది. సహస్రార చక్రం, సహస్రదళ కమలం వీనిలో ముఖ్యమైనవి. అన్నిటికన్న పైన ఉన్నది పెద్దది. ఇది సూత్ర సంచాలనం (Direction) చేస్తుంది. అందువల్ల అసామాన్యమైనది. వెన్నెముకలోనున్న ఐదు చక్రాలు, భ్రూమధ్యంలో గల ఆజ్ఞాచక్రంతో సహస్రార రూపంలో మస్తిష్కంలో గల మొత్తం ఏడు చక్రాలు విడివిడిగా ఉండి శక్తి చెల్లా చెదురుగా ఉంటుంది.

సప్తలోకాలు వర్ణింపబడ్డాయి. ఇవి భూః భువః స్వః మహః, జనః, తపః అని పిలవబడుతున్నాయి. ఇస్లాం ధర్మములో గూడా ఖుదా ఆకాశంలో ఏడవ పొరపై ఉన్నట్లు చెప్పబడింది. పృథ్వి ఒక్కటే అయినా దానిమీద గూడా ఇసుక, రాళ్ళు, వృక్షములు, వనస్పతులు ఖనిజములు, ప్రాణులు, జల చరములు అనేవి ఏడు రకాలు వున్నాయి.

ఏడు లోకాల పైన ఆకాశంలోకి చూస్తే, గ్రహ నక్షత్రాలలో ఎక్కడా ఏమీ కనిపించవు. క్రిందకు చూసినా కూడా అంతే. అవి మనుష్య శక్తిలో మాత్రమే కనిపిస్తాయి. పైన క్రింద ఎక్కడ చూసినా విశ్వము యొక్క శక్తి అంతా పిండంలోనే ఉన్నది. అందువల్ల ఎక్కడో వెదకటం కంటే, తనలోనే అన్వేషిస్తే పరిచయం కలుగుతుంది.

ఆయుర్వేదం ప్రకారం శరీరంలో సప్తధాతువులున్నాయి. రసము, రక్తము, త్వచ, మాంసము, అస్థి, మేధో, శుక్రములు. అవి ప్రత్యేకంగా కనిపించినా, ఒకదానితో ఒకటి సంబంధం కలిగి వున్నాయి. ఈ ఏడు కలసి సమగ్ర శరీరం తయారవుతుంది. వ్యక్తి శక్తిని గురించి యోచిస్తే అందు ఏడు విస్తృతులున్నాయి. అవిపొడవు, వెడల్పు ఎత్తులతో కూడి హాలో గ్రఫీ యొక్క మూడు విస్తృతులు గాక నాల్గవది Time Sense (Special

Orientation), ఐదవది Anti Matter పరోక్షజగత్తు యొక్క పదార్థం ఉన్నది. ఈ పరోక్ష పదార్థం అనే ఐదోది, వ్యక్తిగతంగా ఛాయశరీరం - అతీంద్రియ సామర్థ్యం మొదలైన రూపాలతో కనిపిస్తుంది. ఆరవది విచారణ. ఏడవది సంవేదన. రసోవైసః, బంధన ముక్తిగా గ్రహించవచ్చు. మొదటి నాలుగూ జడములు, చివరి మూడూ చేతనములు.

శ్రీరామచంద్రుడు వాలిని చంపే ముందు, సుగ్రీవునికి ఒకే బాణంతో ఏడు తాటిచెట్లను పడగొట్టి చూపించాడు. తన పరాక్రమం యొక్క ప్రమాణం చూపాడు. ఆ ఏడు తాడిచెట్లు వస్తుతః సూక్ష్మ శరీరంలోని ఏడు చక్రాలు. వీటి వేధనము సరిగా జరగకపోవటంవల్ల అభిమన్యుడు పద్మవ్యూహం నుండి బయట పడలేకపోయాడు. ఈ రీతిగా కుండలిని బహుమూల్య సంపద. ఇది చక్రాల రూపంలో ఉన్న బోనులో బంధింపబడి ఉన్నది.

ఏడు చక్రాలు ఈ విధంగా ఉంటాయి. (1) మూలా ధారము, (2) స్వాధిష్ఠానము, (3) మణిపూరము, (4) అనాహతము, (5) విశుద్ధము, (6) ఆజ్ఞా, (7) సహస్రారము. బ్రహ్మరంధ్రంలో ఊర్ధ్వగమనంలో చివరి మజిలీ సహస్రార చక్రం లేదా సహస్రదళ కమలం, సహస్రఫణ సర్పంగా చెప్ప బడింది. ఏడు ఎండోక్రయిన్ గ్రంథుల్లోనూ, మాస్టర్ గ్లాండ్‌గా పిట్యూటరీ మన్నించబడింది. ఆరు చక్రాలు, ఆరు ఋతువుల వలె ఒక క్రమంలో ఉండి, ప్రత్యేకంగా ఉంటాయి. ఆ చక్రాలు, ఆరు మజిలీ రాళ్ళుగా ఉండి, ఏడవ మజిలీ, రాయిగాకా దేవాలయముగా నిర్మింపబడుతుంది. (సప్త ప్రాకారాలలో ఏడవది, మధ్యది దేవాలయం)

ఈ ఏడు చక్రాలనే ఒక తరహాకు చెందిన యోగులు సప్త శరీరాలుగా మన్నిస్తారు. (1) స్థూలశరీరం (Physical Body , (2) సూక్ష్మ శరీరం (Etheral Body) , (3) కారణ శరీరం (Astral Body) ,(4) మానస శరీరము (Mental Body) , (5) ఆత్మిక శరీరం (Spiritual Body , (6) దేవ శరీరం (Cosmic Body) , బ్రహ్మ శరీరం (Divine Body) , ప్రత్యక్షంగా కళ్ళతో స్థూలశరీరాన్ని చూడవచ్చు. సూక్ష్మ చక్షువులతో గ్రహిస్తే మరో లోపలి శరీరంలో ఆలోచనలు జన్మిస్తుంటాయి. రాగద్వేషాలు, మానావమానములు, తన-పరాలు, సంతోషం - దుఃఖం, కలయిక - విడిపోవడం, చేదు - తీపి మొదలైన అనుభూతులు కలుగుతాయి. ఇది ఈథరిక్ శరీరం. దీన్నే థియోస ఫిస్టులు ఈథరిక్ డబుల్ అని పిలుస్తారు. ప్రాణమయకోశంతో సమానంగా భావిస్తారు. కాని అది ఇంత



కంటె విస్తృతపరిధిలో ఉంటుంది. ఇది Bioplex రూపంలో చూడబడింది. Man Visible - Invisible లో దీన్ని గురించి Lead Beater వివరిస్తాడు. దీన్నే అయనోస్ఫియర్ అని గూడా అంటారు.

మూడవ శరీరం ఆలోచన, తర్కం, బుద్ధి, ప్రజ్ఞలకు సంబంధించింది. దీని వికా.. వల్ల వ్యవహారం, సభ్యత, మాన్యత, అభిరుచి, సంస్కృతి కలుగుతాయి. కోమల భావ సంవేదనలు మేలుకుంటాయి. కరుణ, దయ, ఉదారత, ఆదర్శవాదిత ఈ శరీరంలో నివసిస్తాయి. నాల్గవ శరీరం మానస శరీరం. ఇందులో మహత్వాకాంక్షలు ఉంటాయి. సాహసం, పరాక్రమం పరిపక్వమవుతాయి. దీని ఆధారంగా వ్యక్తి, తాను మహాత్ముడుగా గానీ, పతితుడుగా గానీ కాగలడు.

ఐదవ శరీరం, ఆత్మిక శరీరం. ఇది అతీంద్రియ శక్తుల భాండారం. అచేతన మనస్సు ఇందులోనిదే. ఆరవది దేవశరీరం. దీనితో ఋషులు, తపస్వులు, యోగులు, సంయములుగా తయారవుతారు. భూసురులని పిలవబడే మహామానవులకు ఇది కర్మ భూమి. ఏడవ శరీరంలో స్వ-పర భేదం నశిస్తుంది. ఆత్మవత్సర్వ భూతాని, వసుధైక కుటుంబిక భావనలు జాగృత మౌతాయి. ఆత్మస్వరూపం తెలిసి బ్రహ్మానుభూతి కలుగుతుంది. స్వర్గ-ముక్తుల క్షేత్రం ఇదే.

శివ పురాణంలో మహా పరాక్రమవంతుడైన స్కందుని, (కార్తికేయుని) జన్మ చరిత్ర వర్ణన ఉన్నది. అసురులను నిర్జించటం కోసం దేవశక్తుల స్థైర్యం కోసం శివునికి కుమారుడు కలగవలసిన ఆవశ్యకత కలిగింది. దేవతల ప్రార్థనను స్వీకరించి శివుడు తన రేతస్సును అగ్ని రూపంలో విసర్జించాడు. రేతస్సుకు తన గర్భంలో స్థానం కల్పించాడు. పార్వతి దాన్ని ధరించలేకపోతే వైశ్వానరుడు నారీ రూపంలో ధరించాడు. స్కందుడు జన్మించగానే, అంతటి తేజస్సును ఎవరు ధరించి, పెంచి, పోషించగలరనే ప్రశ్న వచ్చింది. పార్వతికి అనుభవం లేదు. ఆ పనిని ఆరు కృత్తికలు స్వీకరించాయి. పెంచి, పెద్ద చేశారు. ఆరుగురు కృత్తికల పాలు త్రాగడం కోసం ఆరుముఖాలు వచ్చాయి. అందువల్ల కార్తికేయునికి షడాననుడని పేరు. సమర్థుడు కాగానే దుర్దాంతదస్యులను పరాజితులను చేసి దేవశాసనాన్ని స్థాపించాడు.


ఈ స్కంద అవతరణమే, కుండలిని మహాశక్తికి సంబంధించి షట్చక్రముల వర్ణన. రేతస్సు శివుని కుండలిని. దానిని అంతరాళంలో వైశ్వానర శక్తిమాత్రమే గ్రహించగలిగింది.

షట్చ్రక్రములు, షక్కృత్తికల రూపంలో స్తన్యానిచ్చాయి. ప్రచండ ఆత్మిక క్షేత్రంతో మహా పరాక్రమవంతమై జాగృతమైన కుండలినీ శక్తి గల సిద్ధసాధకుడు దేవ ప్రయోజనములను పూర్తి చేస్తాడు.

వెన్నెముకలో సూక్ష్మభాగంలో ఉన్న ఈ ఆరు చక్రాలను, విద్యుత్తును ధరించి పంపే ట్రాన్స్‌ఫార్మర్‌లతో పోల్చవచ్చు. వీటి పని రహస్యమయ ఊర్జను సూక్ష్మ జగత్తుతో ఆకర్షించి, స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల విభిన్న ఆవశ్యకతలను పూర్తిచేస్తాయి. ఈ దివ్యశక్తుల సమన్వయ పుంజాన్నే Logos అని ఇంగ్లీషులో అంటారు.

తంత్ర విధానాన్ననుసరించి, విశ్వంలో ప్రముఖ శక్తులను ఏడురకాలుగా విభజించారు. అవి పరాశక్తి, జ్ఞాన శక్తి, ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, కుండలినీశక్తి, మాతృకాశక్తి, గుహ్యాశక్తి. వీటన్నిటి కలయిక "Grand Unification of Forces" అని పిలవబడి భౌతిక అనుసంధానంతో నడుస్తుంది.

ఆధ్యాత్మిక క్షేత్రంలో వర్ణింపబడ్డ సప్తలోకాలు, సప్త సముద్రాలు, సప్తద్వీపాలు, సప్తకులపర్వతాలు మొదలైనవన్నీ దీని వర్ణనయే దీంతో భూగోళానికి సంబంధం లేదు. ఇది ఆధ్యాత్మిక క్షేత్రానికి సంబంధించిన శక్తి ప్రవాహాల వర్ణన. ఇది ఏడు రత్న భాండారముల ఖైదు. వీటి అనుభవం ప్రత్యక్షంగా, పరోక్షంగా మనుష్యునికి కలుగుతుంది.



కారణ శరీరం యొక్క సివాసస్టైట్ హృదయం (పేస్‌మేకర్)



(10)

# కుండలినీ వశీకరణ - బ్రాహ్మీ చేతన క్రియా కలాపం

మనుష్య శరీరంలో సచేతనా విద్యుత్ భాండాగారం ఉన్నది. దీని నుండి మనుగడ సాగించటానికి విధానం ఏర్పాటు చేయబడింది. ఆహారం తీసుకోవటం, నిద్రపోవటం, కాలకృత్యాలు, వినోదం మొదలైన వాటికి ఇందులో కొంత వినియోగించబడుతుంది. అభ్యాసానికి అనుగుణంగా ఇది వినియోగింపబడుతుంది. మిగిలిన సామర్థ్యం నిద్రాణంగా ఉంటుంది. అది జాగృతం చేయబడ, సరిగా వినియోగంలోకి తీసుకురాబడితే గొప్ప మహత్తర కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చు. ఎంతో ఆశ్చర్యకరమైన స్థితికి వికసింపచేసుకునే అవకాశం ఉన్నది. అటువంటి వ్యక్తుల గతివిధులు విభూతులు విలక్షణంగా ఉంటాయి. సాధారణంగా, సమగ్ర శరీరంలో మెదడులో వ్యాపించివున్న విద్యుచ్ఛక్తి ప్రమాణంలో ఏడు శాతం మన దైనందిన జీవితంలో కార్యకలాపాలకు వినియోగింపబడుతుంది. మిగిలినదంతా కుండలినీ జాగరణ ప్రక్రియతో సూక్ష్మంగా తయారవుతుంది. ఈ భాండారంలో ఎంత పోగుచేసుకుంటే అంత సుసంపన్నులవుతారు.

వైజ్ఞానికులు నిర్ధారించిన ప్రకారం మానవ మస్తిష్క నిర్మాణం అత్యంత జటిలమైనది. అందులో ఒక్కొక్క న్యూరాన్ 60,000 జినెప్సులతో కలిసి వుంటుంది. ఒక న్యూరాన్ నుండి ఇంకొక న్యూరానుకు సంకేతాలు గంటకు 360 మైళ్ళ వేగంతో అందుతుంటాయి. ఈ సంకేతాలు మెదడులోని విద్యుచ్ఛక్తి సాయంతో అందుతాయి. స్వీడన్‌కు చెందిన జీవవిజ్ఞాని హోల్డర్ హయిడేన్ చెప్పేదాన్ని బట్టి ఈ విద్యుత్తు వల్లనే చింతన, కోరికలు, జ్ఞానతంతువులు సంవేదనాశీలములవుతాయి. ప్రతిభ, పరాక్రమం వివేకం, జాగృతం కావటం ఈ కోరికల స్ఫురణ వల్లనే.

సువిఖ్యాత మనిషి, వైజ్ఞానికుడు ఐయిన్‌స్టీన్ ననుసరించి, మానవస్మృతి కోశంలో వంద వేలకోట్ల సూచనలు సంగ్రహింపబడే శక్తి వున్నది. Encyclopedia Britannica లో 30 సంపుటాలలో వున్న విషయాలన్నిటికీ కలిపి ఇవి అయిదు రెట్లు. పదివేల కోట్ల న్యూరాన్లు, వందవేళ కోట్ల సినేప్స్ సమూహంతో నిర్మితమైన మెదడు అద్భుత విలక్షణతకు భాండారం, ఒక Magic Box ,డా॥ డి.పి. రఫ్, ఎల్.హెచ్. స్నేడర్, డా॥ విలియం హోరావిజ్, డా॥ మార్టన్, డబ్ల్యుబార్ మొదలైన పెక్కుమంది వైజ్ఞానికులు, విశేషజ్ఞులు, మస్తిష్కం యొక్క విలక్షణతకు చకితులై, ఇటువంటి సూపర్ కంప్యూటర్‌ను తయారు చేయడం మానవులకు అసాధ్యం అన్నారు.

కొంత కొంత విలక్షణ ప్రతిభ కొందరిలో బాల్యంలోనే కాన వస్తుంది. ఇది జాగృతమైన కుండలిని యొక్క చమత్కారము.

శంకరాచార్యస్వామి మూడు సంవత్సరాల వయస్సులోనే మాతృ భాషయైన మళయాళాన్ని నేర్చుకున్నాడు. తల్లిదండ్రుల నుండి విని పురాణాదులన్నిటినీ వంటబట్టించుకున్నాడు. 5 సంవత్సరాల వయస్సులో ఆయనకు యజ్ఞోపవీత సంస్కారం జరిగింది. విద్యాధ్యయనానికి పంపబడ్డాడు. 7 సంవత్సరముల వయస్సు వచ్చేసరికి, వేదవేదాంగ పారంగతుడైనాడు. 8 సం॥ల వయస్సులో సన్యాసం స్వీకరించాడు. కొన్ని దినాలలోనే సిద్ధయోగి అయినాడు, 16 సం॥ల వయస్సు వరకూ ప్రముఖ గ్రంథాలకు భాష్యములను వ్రాసి పూర్తిచేశాడు

భారతీయ సంస్కృతి యొక్క పురాతన ఇతిహాసాలు ఈ యదార్థమునకు సాక్షులు. ఆత్మిక ప్రగతి క్షేత్రంలో ఋషిగణం జీవితారంభం నుండే అగ్రగాములుగా ఉండేవారు. ఇటువంటి లెక్కించలేనన్ని సంఘటనలు మనం చదవవచ్చు. ఇదంతా జాగృత అవిజ్ఞాత సంపద యొక్క మెరుపు మాత్రమే.

ఇందులో కొన్ని అతిశయోక్తులు ఉండవచ్చు. కాని ఈ మధ్య గూడా అటువంటి సంఘటనలు జరిగాయి. గ్రాహంబెల్ 20 సం॥ల వయస్సుకే టెలిఫోన్‌ను తయారుచేయగా విల్సన్ రైట్ 32 సం॥ల వయస్సుకు విమానం తయారుచేశాడు. యాలివీట్‌లే 28 సంవత్సరాల వయసులో పత్తినుండి గింజలను వేరుచేసే యంత్రాన్ని (GIN) కనిపెట్టగా 32 సం॥ల వయస్సులో బ్లేస్‌పాస్కల్ కాల్క్యులేటర్‌ను తయారుచేశాడు. జేమ్స్ క్రిష్టన్ 12 సంవత్సరాలకే అరబ్, గ్రీకు, యహూదీ, హైమీషియో సహా ప్రపంచంలోని అనేక భాషలను చదివాడు. ఇవన్నీ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోకి ఎక్కాయి.



ప్రసిద్ధి కవి గెటె (Goethe) 24 సంవత్సరాల వయస్సు నాటికే Thoughts in the Disteto of Jesus Christ into Hell వ్రాశాడు. విక్టర్ హ్యూగో 24 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి 3000 కవితలు వ్రాశాడు. సంత్ జ్ఞానేశ్వర్ 25 ఏళ్ళకే జ్ఞానేశ్వరీ భగవద్గీతా భాష్యం వ్రాశాడు. సికిందర్ 20 ఏళ్ళకు విశ్వ విజయ యాత్రకు బయలుదేరాడు. అగ్బర్ చక్రవర్తి 18 ఏండ్లకే రాజ్యపాలన ప్రారంభించాడు. అశోక చక్రవర్తి 20 ఏళ్ళకు, శివాజీ 29 ఏళ్ళ వయస్సుకు సింహాసన మెక్కారు.

కుండలినీ విజ్ఞానము యొక్క అనుసంధానము, వివేచనము వస్తుతః నిద్రాణమైన శక్తిని జాగృతం చేసే విజ్ఞానం మాత్రమే. దానిని ఏదో ఒక యోగసాధనల ద్వారా చేయగలిగితే శారీరిక బలిష్టత. మానసిక ప్రతిభ అసాధారణ రూపంలో పెరుగుతాయి. శౌర్యము, పరాక్రమము, సాహసము వంటి గుణములు స్ఫూర్తి, తత్పరత, తన్మయత, ప్రతిభ అసామాన్యంగా తయారవుతాయి. వాని ద్వారా జరిగే కార్యకలాపాలు బహుముఖ సాఫల్యతను తీసుకు వస్తాయి.

మనుష్యులందరి ఆకృతి సాధారణంగా ఒకటిగానే ఉంటుంది. కాని ప్రకృతిలో చాలా తేడా ఉన్నది. ఎంతో మంది అనామకులుగా జీవితాన్ని గడిపివేస్తున్నారు. అట్టి పరిస్థితులలోనే జన్మించిన కొందరు ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకొని ఏటికి ఎదురీది గొప్పవారవుతారు. వారి మనోబలం అటువంటిది. ఇది జాగృతమైన మనస్థితి.

శరీరం మీద మనస్సు ప్రభావం అపరిమితంగా ఉంటుంది. ప్రాణ విద్యుత్తు తగినంతగా సరఫరా కానిస్థితిలో మన శరీరం యొక్క కార్యకలాపాలన్నీ డీలాపడి, నీరసంగా ఉంటాయి. పరిణామం రోగంగా, దుర్బలతగా బయటపడుతుంది. అందుకు గాను మందులు పుచ్చుకోవలసివస్తుంది. మందులు పుచ్చుకోవడంవల్ల రోగం తన స్వరూపాన్ని మార్చుకుంటుంది కాని పోదు. పూర్తి నివారణ కావాలంటే శరీరంలోని విద్యుత్ భాండారాన్ని పెంచుకోవాలి. రుగ్మత చెందిన అవయవాల మీద దాన్ని ప్రయోగించాలి.

మనస్సులో లోభ మోహాల ఆలోచనలను. వాసనా తృష్ణలను ఖాళీ చేస్తే మనుష్యుడు ప్రతిభావంతుడు, తేజస్వి అగ్రగామి మహామానవులలో ఒకడుగా పరిగణింపబడతాడు. అటువంటివాడు సాధారణ పరిస్థితులలో గూడా సాధన, సహకారం లేనప్పటికీ తన వ్యక్తిగత ఆకర్షణ ద్వారా ప్రపంచంలో దేనినైనా తనవైపుకు ఆకర్షించుకోగలుగుతాడు.

అటువంటి తేజస్వి తన సామర్థ్యాన్ని పెంచుకుని, పిల్లనగ్రోవి వాదనవలె గుంపులను కూర్చుకుని ఉన్నతోన్నత స్థితికి తీసుకుపోగలడు. అది ఆంతరిక సాహసం యొక్క ప్రతిఫలం. దీనినే కుండలిని అని పిలుస్తారు, ఇది జాగృతం కావటంతో మనుష్యుడు నిర్భయంగా నిశ్చితంగా తయారై కష్టాలకు, సమస్యలకు, దాడులకు వ్యతిరేకంగా అవలీలగా పోరాటం సాగించగలడు.

ఇంద్రియశక్తి సర్వవిదితమే చేతులు, కాళ్ళు, కళ్ళు, ముక్కు జిహ్వ మొదలైన వాటివల్ల అన్ని పనులూ జరుగుతాయి. వీటి వెనుక ఒక అదృశ్యమైన పొర ఉన్నది. అది ప్రాణం. ప్రాణం యొక్క ప్రత్యక్ష అనుభవాన్ని మనం పొందలేము కాని అది లేదని చెప్పలేము. ఈవిధంగా ఇంద్రియాల యొక్క సామాన్య కలాపాలకు అతిరిక్తంగా విశేషశక్తి ఉన్నది. దీనినే అతీంద్రియ సామర్థ్యం అంటారు. ఇది సాధారణంగా దృగ్గోచరం కాదు. అంత శక్తి పెంపొందించుకున్నవానికి అతీంద్రియ శక్తులు అలవడతాయి.

పూర్వజన్మ స్మృతులు, తన యొక్క ఇతరుల యొక్క భవిష్యత్తును గురించిన జ్ఞానం దూరంగా జరిగే సంఘటనలను మీడియం లేకుండగానే గ్రహించటం, ఇతరుల ఉద్దేశాలను, ఆలోచనలను పసికట్టటం మొదలైనవన్నీ అతీంద్రియ శక్తులలోకి వస్తాయి. వీటికి పరామనోవిజ్ఞానంలో గూడా స్థానం ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా ఈ స్థాయికి చెందిన అనేక ప్రమాణాలున్నాయి. యోగ శాస్త్రానన్నుసరించి కుండలినీ సాధనలో సహస్రార చక్రం వద్ద అసాధారణ ప్రతిక్రియ కలుగుతుంది. అతీంద్రియ శక్తులు తమ నిద్రను వదలి, సక్రియం కావటంతో ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలను చూడవచ్చు. వినవచ్చు, తెలుసుకోవచ్చు. అవి సామాన్య స్థితిలో అసంభవాలుగా కనిపిస్తాయి. అంతరిక్షంలో జరిగే సంఘటనలు, ధ్వనులు, ప్రకాశ కిరణాలు మనం గ్రహించలేనివి. స్థూలంగా పనులు జరగటానికి మాత్రమే ఇంద్రియాలు ఉపకరించే విధంగా నిర్మితమైనాయి. అతీంద్రియ సామర్థ్యం వికసితమైన కొద్దీ సృష్టి రహస్యాలు తెలుస్తాయి. అది యోగాభ్యాసంలో సిద్ధులైనవారికి కలుగుతుంది. అది ఎవరి పూర్వజన్మ సంచిత సంస్కారాలను బట్టి వారికి తగినంతగా సాధ్యం. కొంత ప్రయత్నం మీద కూడా ఆధారపడి ఉంటుంది.

కుండలినీ సాధన వల్ల కలిగిన అతీంద్రియ సామర్థ్యానికి భారతీయ ఇతిహాసంలో ప్రమాణాలు చాలా ఉన్నాయి.



సంజయుడు రాజమహలులోనే ఉండి మహాభారత యుద్ధాన్నంతటినీ చూడగలిగాడు. ధృతరాష్ట్రునికి వివరించగలిగాడు.

చైతన్య మహాప్రభువు కృష్ణ భగవానుని లీలాభూమికను దివ్యదృష్టితో చూడగలిగారు. ఆయన బెంగాలులో బయలుదేరి బృందావనం వచ్చి అక్కడ తీర్థాన్ని స్థాపించారు.

వివేకానంద స్వామి ఇంగ్లండులో ఉన్నప్పుడు జంషెడ్జీ టాటా ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన కోసం అక్కడికి వెళ్ళాడు. స్వామిని కలిశాడు. లోహ, ఖనిజం, బొగ్గు, నీరు ఎక్కడ దొరుకుతాయని అడిగాడు. స్వామీజీ దివ్య దృష్టితో చూచి, బీహారులోని సింగ్భుం జిల్లాలో సాక్చీ నది ఒడ్డున ఫ్యాక్టరీని స్థాపించమని చెప్పారు. అక్కడ కావలసినవన్నీ సమకూర్చటం జరిగింది.

శరీర క్షేత్రంలో, మనోక్షేత్రంలో అనేక రకాలైన చక్రాలు, గ్రంధులు, ప్లెక్సెస్, నాడుల దివ్య ప్రవాహాలున్నాయి. అవి కొన్ని స్థూల శరీరంలో, కొన్ని సూక్ష్మ, కారణ శరీరాలలో ఉన్నాయి. వీటిని జాగృతం చేయటానికి వివిధ స్థాయిలకు చెందిన తపశ్చర్యలు, యోగసాధనలు, చేయవలసి ఉన్నది. వీటిని తనంత తానుగా చేయటం కష్టసాధ్యం. ఎవరైన తగిన మార్గదర్శకుల సహాయం దొరికితే, స్వల్ప కాలంలో, సులభంగా సాధించవచ్చు.

పైన చెప్పినదంతా కేవలం ఆ యదార్థాలను గురించిన చర్చ మాత్రమే. అవి శరీరానికి, మనస్సుకూ సంబంధించినవి వీటిని సమున్నతం చేయటంతో కుండలినీ సాధనలో సాఫల్యం కలుగుతుంది. దీనిపైన, విశ్వచేతన, బ్రహ్మచేతన అనే రెండు క్షేత్రాలున్నాయి. వాటిని శక్తివంతం చేయటంవల్ల ఆత్మ విద్యుత్తరంగాలు గొప్ప పనులు చేస్తాయి.

విశ్వ చేతననే ప్రకృతి అంటారు. శాస్త్రకారులు దీనికే మాయ అనే పేరు పెట్టారు. ఇది సృష్టి యొక్క అన్ని కార్యకలాపాలను సంచాలనం చేసి వ్యవస్థితం చేస్తుంది. శాస్త్రజ్ఞులు ఈ ప్రకృతి చేతన యొక్క పై పొరలను తెరచి అనేక రహస్యాలను కనుగొన్నారు. కాని అసలు రహస్యాల ముందు ఇవి పర్వతం ముందు గడ్డిపరక వంటిది. తెలుసుకోవలసింది చాలా ఉన్నది. వాటిని బహుధా యంత్ర పరికరములతో బుద్ధి కుశలతతో కనుగొనటం అసంభవమే. ఇందుకు మనుష్యుని జాగృతమైన చేతన ఎంత సూక్ష్మతమం కావాలంటే ప్రకృతి అంతరాళం లోనికి భూతద్దంతోవలె చూడగలగాలి. ఈ స్థాయి కుండలినీ క్షేత్రంలో ప్రచండతను ఉత్పన్నం చేసి పొందాలి.

సంతానోత్పాదనకు సంబంధించిన ఒక శాఖ యౌన సంబంధమైన సీమను అతిక్రమించి. గుణసూత్రాలు, Genes వరకూ వెళ్ళగలిగింది. దీనికి Genetics అని పేరు. సాధారణంగా పశు ప్రాణులవలె మనుష్యులకు కూడా పిల్లలు కలుగుతారు. కాని వారి అంతరంగంలో ఉన్నత శ్రేణికి చెందిన విశేషాలు కలుగజేయటం మానవుని చేతిలో లేదు. శరీరం రంగు. పోలికలు, ఆకృతి వరకే పైకి తెలుస్తుంది. శిశువు యొక్క అంతరంగాన్ని తెలుసుకోలేము. వ్యక్తిత్వంలో గల విశేషాలను తెలియజేయలేము. ఇది సాధారణ తార్కాణం. పురుషసంసర్గంతో పనిలేకుండానే ప్రతిభాశాలురైన పుత్రులను కన్న సంఘటనలు మన పురాణాలలో కోకొల్లలు.

కుంతి సూర్యుని శక్తితో కర్ణుని, యమధర్మరాజు శక్తితో యుధిష్ఠిరుని, వాయువు వల్ల భీముని, ఇంద్రుని వల్ల అర్జునుని కన్నది. మాద్రికి ఈ విద్య తెలిపి అశ్వినీ దేవతలు వల్ల నకుల, సహదేవులను జన్మింపజేసింది. ఈ విధంగానే అంజనీమాత వాయుదేవుని అనుగ్రహంతో హనుమంతుని కన్నది. ఈ విషయంలో 21వ శతాబ్దిలో జెనెటిక్ ఇంజనీరింగ్ చాలా ప్రగతిని సాధిస్తుంది. ఇప్పుడే కాదు, సకల సద్గుణోపేతులైన కుమారులను ప్రయోగాల వలన జన్మింపజేయటం పురాణకాలంలోనే జరిగింది. రామ, లక్ష్మణ, భరత, శత్రఘ్నులు ఈవిధంగా జన్మించినవారే. ద్రుపదుడు యజ్ఞం చేసి, ద్రౌపదిని, ధృష్టద్యుమ్నుని పొందాడు. ద్రౌపది సౌందర్యం, సాహసం సాటిలేనివి. ధృష్టద్యుమ్నుడు పాండవసేనాపతి.

వృత్రాసురుడు గూడా యజ్ఞతంత్రంతో జన్మించినవాడే. అతని శరీరం మీద ఎటువంటి అస్త్ర, శస్త్రాలూ ప్రభావం చూపలేకపోయినాయి. అధ్యాత్మ సాధనతో ప్రాణవంతుడైన దధీచి మహర్షి వెన్నెముకతో వజ్రాయుధాన్ని తయారుచేసి దానితో ఇంద్రుడు అతన్ని చంపాడు. ప్రాణవంతమైన వాతావరణంలో సాధనవల్ల జాగృతమైన ప్రచండ జీవవిద్యుత్తు గర్భస్థ శిశువులో విలక్షణమైన ప్రతిభను జాగృతం చేస్తుంది. ఈ ఆధారంతోనే వాల్మీకి మహర్షి ఆశ్రమంలో లవకుశులు, కణ్వాశ్రమంలో భరతుడు, జమదగ్ని ఆశ్రమంలో పక్షిరాజు ఉదయనుడు జన్మించి అత్యంత ప్రతిభావంతులైనారు.

విశ్వ ప్రకృతి యొక్క ఒక పరంపరాగత యుక్తి దొర్లి వస్తుంది. ఇందు పరిమితమైన లేదా వ్యాపకమైన పరివర్తన చేసే శక్తి విశ్వచేతన యొక్క స్పర్శవల్ల సంభవిస్తుంది. విశ్వ చేతన వల్ల అపరిమితమైన ప్రభావం కలుగుతుంది.



దక్షిణేశ్వరంలో ప్రకృతిపై చేతన యొక్క ప్రభావం చర్చించబడింది. ప్రకృతిలో ఒకరకం చెట్టు, ఒకరకం పూవునే పూయించగలదని ఒక భక్తుడన్నాడు. రామకృష్ణ పరమహంస చేతనా శ్రేణిలో ఒకే చెట్టుకి ఎన్ని రకాల పూలైన పూస్తాయన్నారు.

మరునాడు ఆ భక్తుడు వచ్చి పూలతోటలో ఒకే గులాబీ చెట్టుకి ఒక పూవు ఎర్రగా, ఒకపూవు తెల్లగా పూయటం చూచి ఆశ్చర్యపోయాడు. శక్తి సంపన్నులైన మహాపురుషులకు ఇది చిన్న విషయం. సామాన్య జనులకు విశ్వాసం కలిగించటానికి ఇట్టి సంఘటనలను వారు కలుగజేస్తారు. అవి ప్రదర్శనకు కాదు.

భగీరథుని తపస్సువల్ల సురగంగ నేలకు దిగి వచ్చింది. అది ప్రకృతి చేతనపై, మానవ చేతన యొక్క అధికారాన్ని సూచిస్తుంది. అత్రి మహర్షి భార్య అనసూయాదేవి చిత్రకూట క్షేత్రంలో తన తపోబలంతో సురగంగ యొక్క ఒక పాయయైన మందాకిని ప్రవహింపజేసింది. అది ఎప్పుడు గూడా సంభవమే.

బ్రాహ్మీచేతననే పరమాత్మ శక్తి అని పిలుస్తారు. అది సృష్టికి అధిపతి. అంతేకాక అది తన యొక్క సమగ్ర ప్రకృతి యొక్క మూసను మానవకాయ కళేబరంలో ఉంచింది. బ్రహ్మాండంలో ఉన్నదే పిండాండంలో ఉన్నది. పరమాత్మలో చూడ గలిగినదాన్నే ఆత్మలోనూ చూడవచ్చు.

పరమాత్మ ఒక ఒంటరి వ్యక్తి కాదు. ఆయనతో లెక్కింపలేనన్ని సూక్ష్మ, కారణ శరీరాల ఆత్మలు కలసి వున్నాయి. వాటిలో కొన్నింటి స్థాయి సాధారణమైనది. కొన్ని ప్రముఖ దేవ శక్తుల పంటివి. ఏవీ స్వచ్ఛందం కావు. మాలలో పూసలవలె అన్నీ గుది గుచ్చబడి ఉన్నాయి. విద్యుత్తు ఎన్నో తీగల సముదాయంలో ప్రవహిస్తూ ఉంటుంది. కాని ఎక్కడా కనిపించదు. ఈ విధంగానే కుండలిని పరాప్రకృతి యొక్క అన్ని క్షేత్రాలతో మాత్రమేగాక, పరమాత్మతో కలయిక ఉన్న అన్ని స్థాయిలలోని ఆత్మలతో అవశ్యకత ననుసరించి సంబంధం పెట్టుకుంటుంది. ఈ సంబంధాన్ని పెట్టుకోటం దురుద్దేశం కాదు దాని వెనుక మహత్వపూర్ణ కారణం వున్నది. అది ఈ సంబంధ సూత్రం సాయంతో జరుగుతుంది. అది ఇంధనాన్ని ముట్టుకొని అగ్నిగా మారటం వంటిది.

ఎక్స్చేంజి నుండి ఏ ఇంటికైనా టెలిఫోన్ కనెక్షన్ పెట్టుకోవచ్చు. ఏ నగరంలో, ఏ వ్యక్తితోనైనా మాట్లాడవచ్చు. ఈ రీతిగానే బ్రహ్మచేతనతో సంబంధం ఏర్పరచుకుంటే

విశ్వంలో ఏ వ్యక్తినైనా, ఏ ప్రాణికైనా తన సందేశాలు, సంకేతాలు, ఆలోచనలు, ఆదేశాలు పంపవచ్చు. తన శక్తికొలదీ, కోరికకొలదీ జవాబు కూడా పొందవచ్చు.

బ్రహ్మ మండలమే బ్రహ్మరంధ్రం. దీనిపై సహస్రార కమలం వుంటుంది. దీన్నే ఉత్తరధృవం అంటారు. బ్రహ్మాండీయ చేతన-ప్రకృతి శక్తియొక్క శరీరంలో వున్న క్షేత్రం మూలాధారం. విద్యుత్ప్రసారణకు మూలకేంద్రం ఇదే. మూలాధారం నుండి సహస్రారం వరకూ గల దేవయానమార్గాన వెన్నుముకనది కలుపుతుంది, అదే బ్రహ్మదండం. షట్చక్రాలు, ఇడ, పింగళ, సుషుమ్నల త్రివేణి సంగమం ఇదే. కుండలినీ మహావిజ్ఞానం యొక్క పూర్తి అవగాహన ఈ చిర, పురాతన విద్య యొక్క మహత్వం, సాధనా, పరాక్రమాల వల్లనే పొందవచ్చు. చేతనపై నియంత్రణ సాధించవచ్చు. మానవ సామర్థ్యం యొక్క రహస్యాన్ని తెలుసుకోవచ్చు.



సృష్టికి సమిష్టితో సంబంధము



(11)

## కుల కుండలినీదేవీ - కందమూల నివాసినీ

కుండలినీ శక్తిని విద్యుత్తుతో, శక్తితో, తేజస్సుతో పోల్చవద్దు. **"తటిల్లతా సమరుచిర్విద్యుల్లే ఖేవభాస్వర,"** సూత్రంలో దీన్ని విద్యుల్లతగా జ్యోతిర్మయంగా వివరించారు. ఈ విధంగానే ఇంకొకచోట **"తటిల్లేఖా, తన్వీ, తపనశశిం, వైశ్వానరమయీ"** రూపంలో వర్ణించబడింది. ప్రచండ అగ్నిశిఖ వలె దివ్య వైశ్వానరాగ్నికి సమతుల్యం. యోగ కుండలిన్యుపనిషత్తు ప్రకారం

"మూలాధారస్య బ్రహ్మాత్మతేజో మధ్యే వ్యవస్థితా

జీవశక్తిః కుండలాఖ్యా ప్రాణాకారాయ తైజసే"

మూలాధార మధ్యంలో ఆ ఆత్మతేజము, బ్రహ్మతేజోరూపీ కుండలినీ నివసిస్తుంది. అదియే జీవనీశక్తి, తేజోరూపిణి, ప్రాణశక్తి ....

ఈవిధంగా మహాయోగ విజ్ఞానంలో వివరింపబడినది. మూలాధార చక్రంలో ఆత్మజ్యోతి అగ్ని రూపంలో సాక్షాత్కారిస్తుంది. స్వాధిష్ఠాన చక్రంలో అది ప్రవాళాంకురము వలె కనిపిస్తుంది. మణిపూరంలో విద్యుత్తు వలె మెరుస్తుంది. నాభిచక్రంలో అది విద్యుల్లత వలె ప్రకాశిస్తుంది. హృదయ కమలమైన అనాహత చక్రంలో అది లింగాకృతి కలిగి ఉంటుంది. కంఠ (విశుద్ధ) చక్రంలో శ్వేతవర్ణం కలిగి తాలుచక్రంలో, శూన్యాకార ఏకరస అనుభూతి కలుగుతుంది. భూచక్రంలో బొటనవేలి ప్రమాణంలో వెలుగుతున్న దీపశిఖ వలె ఉంటుంది. ఆజ్ఞా చక్రంలో ధూమ్రశిఖవలె, సహస్రార చక్రంలో మెరిసే గొద్దలివలె కనిపిస్తుంది.

ఈ అలంకారిక వ్యాఖ్య కుండలినీ మహాశక్తి యొక్క విద్యున్మయా శక్తియొక్క ఒక దృశ్యం మాత్రమే. వైజ్ఞానిక ప్రతిపాదనల ప్రకారం కుండలినీ శక్తిని, మానవీయ విద్యుత్తు యొక్క ఒక ప్రచండమైన అంశగా చెప్పుకోవచ్చు. తుపాకీ మందుతో పువ్వొత్తులు వెలిగించవచ్చు, డైనమైటుతో పర్వతాలను పగలగొట్టవచ్చు. మానవీయ విద్యుత్తు యొక్క తేలికఅంశ. మానవముఖ మండలం చుట్టూ తేజోవలయంగా కనిపిస్తుంది. దాని ఉగ్ర రూపం తృతీయ నేత్రమైన ఆజ్ఞాచక్రాన్ని తెరచి శివుని ద్వారా కామదహనం చేయబడ్డ సంఘటనలో కనిపిస్తుంది. దమయంతి శపిస్తే ఆటవికుడు భస్మమైపోయాడు. సగరుని వేయిమంది పుత్రులు బూడిదగా మాడిపోయారు. గౌతముని కోపానికి ఇంద్రునికీ, చంద్రునికీ దుర్గతి పట్టింది. యాదవకులం దూర్వాసుని శాపంతో సర్వనాశనమయింది. ఈ ప్రచండ రూపాల్ని ధరించే మానవీ విద్యుత్తే కుండలినీ. దీన్ని ఆధ్యాత్మిక డైనమైటుగా పిలవవచ్చు. సాధారణ శక్తి మానవుని కణకణంలోనూ ద్యోతకమవుతుంది. అది మెదడులో, హృదయంలో, జననేంద్రియంలో ఎక్కువగా ఉంటుంది. ఈ మూడు అగ్నులనే వైదిక భాషలో ఆహితాగ్ని, దక్షిణాగ్ని, గార్హపత్యాగ్నులుగా, పిలుస్తారు. అవే మహాకాళీ, మహాచండీ, మహాదుర్గలు. సామాన్య శక్తి ఇద్దరు మనుషుల సాన్నిధ్యంలో ఎక్కువ శక్తి గలవాని నుండి, తక్కువ శక్తి గలవానిలోనికి ప్రవహిస్తుంది. సత్సంగ, దుస్సంగాల రూపంలో దీని మంచి, చెడు ప్రభావం వుంటుంది. నరనారీ సంయోగంలో ఈ శక్తి, క్రీడ కల్లోలాల రూపంలో వుంటుంది. తపస్వులు ఈ యోగాగ్నితో తపస్సు చేస్తారు. జఠరాగ్ని భోజనాన్ని జీర్ణం చేస్తుంది. వీర్యంగా మారుస్తుంది. కామాగ్ని చేత పీడింపబడ్డ స్త్రీ, పురుషులు దీపపు పురుగుల వలె నశిస్తారు. వాణిలోని అగ్ని శత్రువులను, మిత్రులను తయారు చేస్తుంది. శాప, వరదానాల నిస్తుంది. ఓజస్సు, తేజస్సు వర్చస్సుల ప్రకాశం వ్యక్తిలో ప్రతిభను పెంచి పరిరక్షితుని చేస్తుంది. బ్రహ్మాగ్ని సహస్రదళ కమలంలో వుంటుంది. ఆత్మకు పరమాత్మ దర్శనం చేయిస్తుంది. హృదయంలోని భావాగ్ని దయ, కరుణ, మైత్రి, సేవ రూపాలలో ప్రకటితమవుతుంది. కాలాగ్ని మరణానికి కారణం చూపుతుంది. మందాగ్ని వల్ల సోమరితనం, రోగం వస్తాయి. ఇటువంటి ఎన్నో అగ్నులు శరీరంలో ఉన్నాయి. ప్రకృతి అగ్ని విజ్ఞానం 13 అగ్నులను వర్ణిస్తుంది. వాటి ప్రభావం వాటికి ఉన్నది. ఇందులో ప్రాణాగ్ని కుండలిని. దీనివలన జీవనీశక్తి, సాహసం, ధైర్యం మనుష్యుని కణ కణంలో నిండుతుంది. ఈ నిద్రాణమైన శక్తి శరీరంలో ఆరు తాళాలతో బంధింపబడ్డట్లు చెప్పబడింది. ఈ ఆరు తాళాలే షట్చక్రాలు. ఇవి సుడిగుండాలవలె,



నాడీగుచ్ఛాలుగా (Plexus) విద్యుత్ప్రవాహ రూపంలో శరీరంలో ఉన్నాయి. శాస్త్రకారులు చక్రాలను గురించి ఎవరి వర్ణన వారు చేశారు.

శాంభవీతంత్రంలో తాళంచెవితో తాళం తీసి, ఇంటిలో ప్రవేశించినట్లు, కుండలినీ జాగరణ అనంతరం, సుషుమ్నా మార్గంలో, బ్రహ్మలోకం చేరవచ్చునని చెప్పబడింది. తైత్తిరీయ అరణ్యకంలో చక్రాలను దేవలోకాలుగా వర్ణించారు. సౌందర్యలహరిలో ఈ మహాశక్తిని గురించి వ్యాఖ్యానిస్తూ, ఆది శంకరాచార్యులు ఆజ్ఞాచక్రము, సహస్రారములను బ్రహ్మచేతనకు ప్రతినిధులుగా చెప్పారు. షట్చక్ర వేధనం చేసిన తర్వాత కుండలినీ శక్తి ఏవిధంగా బ్రహ్మలోకం వరకూ పోతుందో, పరబ్రహ్మతో విహరిస్తుందో ఈవిధంగా వర్ణింపబడింది.

మహీ మూలాధారే కిమపి మణీపూరే హుతావహః
స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి
మనోరపి భ్రూమధ్యే సకలమపి భిత్వాకులపథం
సహస్రారే పద్మే సహరహసి పత్యావిహరసి

హే ! కుండలినీ ! నీవు మూలాధారమందు పృథ్వి యొక్క, స్వాధిష్ఠానంలో అగ్ని యొక్క మణిపూరంలో జలంయొక్క అనాహతంలో వాయువు యొక్క విశుద్ధంలో వాయువు యొక్క వేధనం చేస్తూ, ఆజ్ఞాచక్రంలో మనస్సుకు ప్రకాశానిస్తావు. తరువాత సహస్రార కమలంలో పరబ్రహ్మతో విహారం చేస్తావు. యోగ దర్శనంలో సమాధిపాదం 36వ సూత్రంలో "విశోకా-జ్యోతిష్మతీ" అని చెప్పబడింది. ఇది కుండలినికి సంకేతం. ఈ జ్యోతిష్మతి ప్రకాశవంతమైనది గనుక, మనుష్యుని దుఃఖ శోకముల నుండి నివృత్తుని చేస్తుంది.

33 లేక 33 కోట్ల దేవతలు హిందూధర్మంలో మన్నింపబడ్డారు. ఈ 33 మేరుదండంలోని 33 బొంగరాలు లేదా కుండలుగా అర్థంచేసుకోవచ్చు. వీటిని కశేరువులు లేక వెర్టిబ్రె అని పిలుస్తారు. మేరుదండం (Spine) పామువలె ఉంటుంది. ప్రతి రెండు కశేరువుల మధ్య ఒక మాంసనిర్మితమైన పరుపులాంటిది ఉంటుంది. దీనిపై కశేరువుల, సూత్రముల కలయిక ఉంటుంది. అందువల్ల ఇవి కదులుతూ, ఏ ప్రక్కనైనా తిరుగుతాయి. వీటిని అయిదు భాగాలుగా విభజించవచ్చు.

(1) గ్రీవా- Cervical 7 కశేరువులు (2) వీపు - Thorax 12 కశేరువులు, (3) నడుము- Lumbar 5 కశేరువులు, (4) త్రిక ప్రదేశం - Sacral 5 కశేరువులు, (5) పుచ్చికాస్థిచంచు- Coccix 4 కశేరువులు. ఈ 33 ముక్కలలో నిండివున్న శక్తిని దేవశక్తితో పోల్చవచ్చు.

మేరుదండం బోలుగా ఉంటుంది. కాని డోలువలె, తొర్రవలె ఉండదు. దాని నిండా మస్తిష్కీయ మజ్జ వుంటుంది. ప్రతి కశేరువుకూ వెనుక కుడి, ఎడమల వైపున అర్ధవృత్తాకార రంధ్రాలుంటాయి. అందులో నుండి చిన్న నాడీతంతువులతో నిర్మితమైన పెద్దనాడులు వెలుపలికి వస్తాయి. మేరుదండం యొక్క క్రిందిభాగం శంఖు ఆకారంలో ఉండి, Filam Terminal అని పిలవబడుతుంది. Coccix లో (పుచ్చికాస్థి) కశేరువులు ఎంత చిన్నవో అంత వెడల్పు. అవి లోపల బోలుగా ఉండక ఒక దానితో ఒకటి కలసి ఉంటాయి. ఈ నాలుగు కశేరువులు కలసి అండాకృతి కలిగి మొగ్గవలె ఉంటాయి. దీన్ని Coccix అని పిలుస్తారు. దీన్ని గొలోక కుండలినీ యోగంలో "కందము" స్వయంభూలింగము అని పిలుస్తారు.

చక్రముల వరుస ఈ విధంగా ఉంటుంది. (1) చంచు ప్రదేశం Coccix - మూలాధారము (2) త్రిక ప్రదేశం Sacral స్వాధిస్ఠానము (3) కటిప్రదేశం - Lumbar - మణిపూరము (4) వక్షస్థలం - Thorax - అనాహతము (5) గ్రీవా - Cervical విశుద్ధము, మేరుదండం - Spine ఇంతటితో [illegible]ప్తమవుతుంది. ఆజ్ఞాచక్రం మస్తిష్క అగ్రభాగాన ఉన్నది. సహస్రారం మెదడు మధ[illegible] మధ్యన ఉన్నది.

చక్రవేధన, చక్రశోధన, చక్ర పరిష్కారం, చక్ర[illegible]ణ, మొదలైన పేర్లతో ఈ గుహ్య కేంద్రాల శక్తి ప్రకటించే ప్రయత్నం చేయాలి.

ఇందులో ఒక విషయం గ్రహించాలి. ఆధ్యాత్మిక విద్యలో శరీర విజ్ఞానాన్ని విశుద్ధ రూపంతో సూక్ష్మ విద్యా రూపంలో అర్థం చేసుకోవాలి. స్థూల శరీరంలో గూడా వాటి ప్రతీకలను, ఛాయలను చూడవచ్చు. కాని ఏ శారీరక అంగాన్ని సూక్ష్మ శరీరంతో ముడిపెట్టవద్దు. ప్రతీకలుగా, ప్రతినిధులుగా మాత్రమేచూడాలి. శరీరంలోని వివిధ అంగాలలో ఆ సూక్ష్మశక్తుల నీడలను మాత్రమే చూడాలి.

మూలాధార శబ్దంలో రెండు భాగాలున్నాయి. మూల + ఆధారము. మూలం అంటే జడం - Base. ఆధారం అంటే సహాయం - Support. జీవన శక్తికి



మూలభూతమైన ఆధారం కావటంవల్ల ఆ శక్తి మండలం మూలాధారంగా పిలవబడుతున్నది. అది సూక్ష్మ జగత్తులో ఉండటంవల్ల అదృశ్యంగా ఉంటుంది. అదృశ్యంగా ఉన్నవాటి ప్రతీక చిహ్నాలు ప్రత్యక్ష శరీరంలో గూడా ఉంటాయి. పిట్యూటరీ, పీనియల్ గ్రంథుల రూపంలో అజ్ఞాచక్రం ఎలాపనిచేస్తున్నదీ మనకు తెలుసు. బ్రహ్మ చక్రం స్థానం మీద హృదయం యొక్క గతిశీలత మనం చూస్తున్నాం. మూలాధార శక్తిని మేరుదండం (Sacral Plexus) లో చూడవచ్చు. తన చేతనాత్మక విశేషతల కారణంగా అది ఆపద, గౌరవాల ప్రాప్తం కావటం ఏ దృష్టితో చూసినా ఉపయుక్తమే. ప్రాణము యొక్క ఉనికి మూలాధారంలో దాని విస్తరణ, ప్రవర్తన వితరణ మేరుదండం ద్వారా జరుగుతుంది.

మూలాధారానికి కొద్దిగా పైన, స్వాధిష్ఠానానికి కొంచెం క్రిందుగా శరీర శాస్త్రాన్ననుసరించి Prostate Gland వున్నది. శుక్రమండలం ఇదే. ఇందులో ఉత్పన్నమయ్యే తరంగాలు కామప్రవృత్తిని కలిగిస్తాయి. ఇందులో ఉత్పన్నమయ్యే హార్మోను వీర్యోత్పాదనకు బాధ్యత వహిస్తుంది. స్త్రీలకు గర్భాశయం గూడా ఇక్కడనే ఉన్నది. సుషుమ్న కింద భాగంలో Lumbar Sacral Plexus నాడీ గుచ్ఛకాలున్నాయి. జననేంద్రియం ద్వారా మూత్రవిసర్జన, కామోద్దీపన రెండూ ఈ గుచ్ఛం యొక్క నియంత్రణలోనే ఉంటాయి. దీనిలో కొద్దిగా గడబిడ కలిగితే, రెండు క్రియలూ అస్తవ్యస్తం అవుతాయి. బహుమూత్రం, నపుంసకత్వం, కాముకత మొదలైన వాటికి కారణం బహుశా ఇందులోనే ఉండవచ్చు. జీవనోపయోగకరమైన ప్రేరణలకు కేంద్రం ఇదే. దాన్నీ కందమనీ, కుండమనీ, కామబీజమనీ పిలుస్తారు. కందమంటే కూర్మమని గూడా అర్థం. అందువల్ల కూర్మావతారానికీ, దీనిని ప్రతినిధిగా భావించవచ్చు. ఇది కాళ్ళు ముడవటానికి, జాపటానికి ఉపకరించే శక్తి ధారలను ఉత్పత్తి చేస్తుంది. కందం యొక్క ఆకృతి అండంవలె వుంటుంది. దీని కాళ్ళు, చేతులు ముడవటం తాబేలువలె చేస్తుంది. సముద్రమథనం కథలో మందరపర్వతం కవ్వంగా ఉపయోగించబడింది. ఆ పర్వతం క్రింద భగవంతుడు తాబేలు అవతారంలో ఉండి భారాన్నంతటినీ మోశాడు. ఈ కూర్మము లేక కందము యొక్క అంతర్గత్తు మంధనము, శక్తి ఊర్ధ్వగమనం రూపంలో అలంకారిక వ్యాఖ్య.

షట్చక్రాల విషయం వివరించే పండితులు అంతఃస్రావనీ గ్రంథుల సమూహంగా వాని స్థూల ప్రతీకను తెలుసుకున్నారు. వారి ననుసరించి, స్త్రీ, పురుషులలో ఈ చక్రాలలో ప్రవహించే ఒక మోటైన, స్థూల ప్రతిక్రియ పురుషోచిత దృఢత్వం, స్త్రీ యోచిత కోమలత్వాల

రూపంలో వికసితం కావటం గమనించారు. కాని ఇది సామాన్య జీవిత కార్యకలాపాలకు ఒక అంశ మాత్రమే. అందువల్ల దీన్ని Endocrine Glands లేదా దాని నుండి ఉత్పన్నమవుతున్న హార్మోనులక్షేత్రం యొక్క మేజిక్ పెట్టెగా దీన్ని భావించడం అతిశయోక్తి కాదు. ఈ ఆరు హార్మోను గ్రంధులు ఇవి.

(1) పీనియల్ (సిరోటోనిక్, మెలెటోనిక్), (2) పిట్యూటరీ (Growth Hormone) (3) థైరాయిడ్ (థైరాక్సిన్), (4) థైమస్ (Reproductive Hormone) (5) ఎడ్రినల్ (ఎడ్రినలిన్ A.C.T.H.), (6) గొనాడ్స్ (Testosterone Estrogene).

సాధారణంగా సర్పిణి, కుండలిని, సహస్రారం, ఆజ్ఞాచక్రం మొదలైనవి కుండలినికి సంబంధించిన అవయవాలు, నిద్రాణంగా ఉండటంతో, క్రియారహితంగా ఉండటం జరుగుతున్నది. నిద్రలోనూ, మూర్ఛలోనూ, మానవుడు చనిపోయిన వానివలె ఉంటాడు. స్పృహ ఏమాత్రం ఉండదు. ఏ వస్తువునైనా ఎత్తగలుగుతాడు. కాని జ్ఞానం వుండదు. లజ్జానివారణకు కప్పుకున్న వస్త్రం తొలగినప్పటికి గూడా తెలియదు. మెలకువ రాగానే మళ్ళీ తన సామర్థ్యం, జ్ఞానం తిరిగి వస్తాయి.

శరీరంలో ఉన్న విద్యుచ్ఛక్తి యొక్క సామాన్య ప్రవాహం నిష్క్రియంగా పడి ఉంటుంది. సాధన ద్వారా జాగృతమైతే, చురుకుతనంతో కూడినదై, స్థితిలో గొప్ప మార్పును పొందుతుంది.

మురళిలోనికి గట్టిగా గాలిని ఊదితే చక్కని స్వరాలు వినవస్తాయి. ఎండిన వెదురు ఒకదానితో ఒకటి రాపిడివల్ల మాట కూడా వస్తుంది. రైలు, మోటారు మొదలైన శకటాల వెనుక ఆకులు, గడ్డిపరకలు, ధూళి పరుగిడుతుంటాయి. నది మధ్యలో రాళ్ళు అడ్డువచ్చినపుడు నీరు ఎగిసిపడుతూ ఉంటుంది. పిండి మిల్లు రేకులు తిరిగేటప్పుడు పిండి విసరటం జరుగుతూవుంటుంది. జలపాతం ఎత్తునుండి క్రిందికి దూకుతుంది. దాని వేగంతో విద్యుచ్ఛక్తి తయారయ్యే డైనమోలు తిరుగుతాయి. గాలివాన, సుడిగాలి, సుడిగుండాలవల్ల అసాధారణమైన శక్తి కలుగుతుంది. చక్రములు జాగృతమై ఉత్తేజితమైనప్పుడు వాటి ద్వారా స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు మూడూ పొంగుతాయి. తమ అసాధారణ శక్తిని ప్రదర్శిస్తాయి.

విభిన్న ఆధ్యాత్మ గ్రంథాలలో కుండలినీ విషయంలో అనేక అభిప్రాయాలు వ్యక్తంచేయబడ్డాయి. త్రిపుర తంత్రంలో ఈ విధంగా చెప్పబడింది. "భోగాలనిచ్చే దేవతలు



మోక్షాన్ని ఇవ్వరు. మోక్షాన్నిచ్చే దేవతలు భోగాలను ఇవ్వరు. కాని కుండలినీ రెంటినీ ఇస్తుంది."

మహాయోగ విజ్ఞానంలో ఈ విధంగా చెప్పబడింది. ఎవరి మూలాధార శక్తి నిద్రాణమై ఉంటుందో వాని ప్రపంచం నిద్రించి ఉంటుంది. ఎవరి కుండలినీ జాగృతమయ్యిందో అతడు భాగ్యాన్ని జయించినట్లే.

మహాతంత్రంలో సుప్రసిద్ధమైన కథ ఒకటుంది. భీష్మ పితామహుడు సూర్యుడు దక్షిణాయనంలో ఉన్నన్నాళ్ళూ, మరణించదలచలేదు. ఉత్తరాయణం వచ్చిన తరువాత దేవయాన మార్గంలో పయనించదలచాడు. ఈ విషయం కుండలినీ గురించినదే. దక్షిణాయానం కుండలినీ అగ్ని అయితే బ్రహ్మరంధ్ర శక్తి ఉత్తరాయణం. దేవయానం మేరుదండ మార్గమే, భీష్ముని కుండలినీ జాగరణ ప్రక్రియ సగం వరకే జరిగింది. దాన్ని పూర్తి చెయ్యటానికి అంపశయ్య మీద వుండి, పదే పదే ప్రయత్నం చేశాడు. పని పూర్తయిన తరువాత శరీరాన్ని త్యజించాడు.

అధర్వవేదం 19/37/1లో చెప్పబడింది. "హే ఆత్మాగ్ని ! నీ ద్వారా నేను లోపల నా ప్రకాశాన్ని, తేజస్సును, బలాన్ని ప్రతిభను, పరాక్రమాన్నీ, ఓజస్సునూ అన్నింటిని పొందాను. హే ! అగ్నీ ! నీ ముప్పది మూడు విభాగాలూ నాపై అనుగ్రహాన్ని కురిపించుగాక !"

యజుర్వేదం 12/7లో చెప్పబడింది. "హే దివ్యాగ్ని ! నీవు ఆయువు, వర్చస్సు, సుసంతతి, ధనం, మేధ, రతి పౌరుషం కలిపి మాపై అనుగ్రహం కురిపించు".

ఆధునిక మనోవిజ్ఞానం కుండలినీని అచేతన మనస్సు యొక్క ప్రసుప్త శక్తిగా గుర్తించింది. చైనా, జపాను దేశాలలో యోగాభ్యాసం చేసేవారు దానికి "చీ" యొక్క శక్తిగా పేర్కొన్నారు. అమెరికాకు చెందిన డా॥ లీసెనేల్యా తన "Kundalini Psychosis and Transcendense లో కుండలినీ మహత్వం గురించి పేర్కొంటూ దాని జాగరణ వల్ల మనుష్యునిలో క్రియాశీలత పెరుగుతుందన్నారు. వ్యక్తిత్వం సుదృఢమై గుహ్య మస్తిష్కంలో నిద్రాణమైన సామర్థ్యం విస్తారమవుతుందన్నారు.

బృహదారణ్యోపనిషత్తులో ఈవిధంగా చెప్పబడింది. "ఈ కాలాగ్ని కుండలినీ అధోగామిగా వున్నపుడు మనుష్యుని అశక్తుని చేస్తుంది. ఊర్ధ్వగామియైనప్పుడు గొప్ప సిద్ధులనిస్తుంది బ్రహ్మలోకానికి చేరుస్తుంది".

స్కంద పురాణంలో ఒక కథ వున్నది. సృష్టి ప్రారంభించటానికి ముందు బ్రహ్మ చాలాకాలం కఠోర తపస్సు చేశాడు. అందువల్ల ప్రచండమైన అగ్ని ఉత్పన్నమయింది. అది భూమిపై బడి భూమిని దహించసాగింది. పైకిలేచి ఆకాశాన్ని దహించసాగింది. నిప్పురవ్వలు పైకిలేచి దశ దిక్కులనూ దగ్ధం చేయసాగాయి.

అగ్ని బ్రహ్మతో అన్నది, నేను ఆకలిగా వున్నాను. నాకు భోజనం పెట్టమని. బ్రహ్మ తన శరీరంలో ఒక్కొక్క అవయవాన్నీ అగ్నికి ఆహారంగా సమర్పించాడు. అయినా అగ్నికి తృప్తి కలగలేదు. "ఆకలి ఆకలి" అనటం మొదలు పెట్టింది. బ్రహ్మదేవునికి ఉపాయం తట్టలేదు. నీవు కాముకులైన వారి శరీరంలో ప్రవేశించి వాని సమస్త ధాతువులను ఆరగించు అన్నాడట. అగ్ని ఆ విధంగా చేసింది. కాముకుల నెందరినో ఆశ్రయించి వారిని భక్షించినా ఆకలి తీరలేదు. అప్పుడు ప్రజాపతి అగ్నిని ఋషుల అంతః కరణలో ప్రవేశించమని ఆదేశించాడు. అక్కడ అమృతం ఉండటంవల్ల త్రాగి, అగ్ని తృప్తి చెందింది.

దీని భావం, కుండలిని కామక్షేత్రంలో ప్రవేశిస్తే దాన్ని శిథిలం చేస్తుంది. దానిని దివ్య ప్రయోజనాలకై ఉపయోగిస్తే ప్రసన్నమై ఆశ్రయమిచ్చినవానికి గూడా ప్రసన్నతను కలుగజేస్తుంది.

కుండలినీ దావానలంగా పిలవబడుతుంది. ఇది అరణ్యాన్ని దహిస్తుంది. బడబానలంగా పిలవబడుతూ సముద్రంలో జ్వలించి నీటిని దహిస్తుంది. భూమిలోని మధ్యవర్తి అగ్ని, భూకంపాలను తెస్తుంది. అగ్ని పర్వతాలను జ్వలింపజేస్తుంది. మనుష్యుని ఆధారభూతమైన శక్తి కుండలినీ బ్రహ్మాండీయ చేతనాశక్తితో కలసినపుడు విశ్వభాండారం నుండి తన కోరిక, అవసరాల ననుసరించి, శక్తిని తీసుకొని ధరిస్తుంది. మూలాధారంలో నివసించే నిద్రాణమైన సర్పిణీ అగ్ని కుండంలో పడి పదే పదే విషాన్ని వెడలగ్రక్కుతుంది. ఈ విషాన్ని అమృతంగా మార్చాలి. అందువల్ల అమృతపానం, సోమపానం చేసి ఊర్ధ్వగామి కావచ్చు. ఇదే కుండలినీ సాధన.



(12)

# కుండలిని ఒక ప్రచండ ప్రాణశక్తి

సాధారణంగా క్రింద పడటం అనేది చెడు అర్థంలోనూ, పైకి లేవటం మంచి అర్థంలోనూ తీసుకుంటాం. ఈ సిద్ధాంతం మరింతగా కాయశక్తి క్షేత్రంలోనూ, విశేషంగా జననేంద్రియ శక్తిలోనూ సరియైనది. మూలాధారాన్ని యోనిగాను, సహస్రారాన్ని లింగంగానూ ఆధ్యాత్మిక క్షేత్రంలో అలంకారిక వివేచన చేయబడింది. కాని వాస్తవానికి అది సరి కాదు. మూలాధారములో నిబిడీకృతమై వున్న శక్తిని, కాముక కార్యకలాపాలకు ఖర్చుచేయక దాన్ని మస్తిష్కంలోనికి పంపి దాన్ని సునియోజనం చేసి సద్జ్ఞాన సంవర్ధనకు ధ్యానం ద్వారా జాగృతం చేయాలి. నిద్రాణంగా వున్న కుండలినీ శక్తి శివలింగం చుట్టూ చుట్ట చుట్టుకుని పడి వుంటుంది. సమున్నత స్థితిలో వికసిస్తే అది పైకిలేచి మస్తిష్కంలోని Grey Matter లో వున్న సూక్ష్మ స్నాయు తంతుజాలమైన సహస్రారంపై విరాజిల్లుతుంది. ఒక చిన్న శివలింగం ఊర్ధ్వగమనం తరువాత కైలాస పర్వత రూపంలో ఉంటుంది. ఒక సహస్రదళ కమలం రూపంలో అది వికసిస్తుంది. క్రమంగా మస్తిష్కంలో నిద్రాణమైవున్న అన్ని కేంద్రాలు జాగృతమవుతాయి. అదే అణోరణీయాన్ మహతో మహీయాన్ అనే వర్ణన.

ఈ నియంత్రణలో మేరుదండాన్ని ఆశ్రయించవలసి వుంటుంది. దాన్ని ఆధారంగా తీసుకుని సుషుమ్న యొక్క చేతనా ప్రవాహాన్ని ఉచ్చస్థాయికి చెందిన ప్రయోజనాలకు ఉపయోగిస్తే విషయానందంతో పోలిస్తే వెయ్యిరెట్లు ఆనందం, బ్రహ్మానందం కలుగుతుంది. బంధాలు, ముద్రలు, ప్రాణాయామం, ఆసనాలు, ఈ ఉద్దేశంతోనే చెప్పబడ్డాయి. సిద్ధాసనం లేక వజ్రాసనం వేసి, శక్తిచాలనీముద్ర, విశిష్ట బంధాలు ప్రాణయోగం వీటిని ఆశ్రయించి మూలాధార శక్తి యొక్క ఉద్దీపన జాగరణ, ఊర్ధ్వగమనం, పూర్ణతా కేంద్రంతో కలిపే

ప్రయత్నం చేయాలి. ఈ ప్రయోగాలన్నీ హఠ యోగానికీ, క్రియాయోగానికీ సంబంధించినవి. కుండలినీ జాగరణలో ప్రాథమిక స్థితికి సంబంధించినవి. భ్రాంతి వశంతో ఈ ప్రక్రియలు కొంత తెలిసి చేస్తే ఇది "ఛోక్"ని ఉపయోగించి చల్లబడిన మోటారును వేడిచేసే ప్రక్రియ వంటిది జరుగుతుంది అంతే.

ఇక్కడ ఒక విషయం స్పష్టంగా తెలుసుకోవాలి. కుండలినిని కామబీజం అని గూడా అంటారు. దీని ప్రతీక రూపంలో శివలింగం ప్రతిష్ఠింపబడినది. శివలింగానికి అభిషేకం చేసేటప్పుడు మూడు చిల్లులు గల కలశాన్ని పైన తగిలించి బొట్టు బొట్టుగా శివలింగంపై అభిషేకం జరిగే ఏర్పాటు చేస్తారు. స్త్రీ యోనిలో మదనాంకురం ఉన్నట్లుగానే, పురుష శిశ్నం అధోభాగంలో స్త్రీ యోని ఉంటుంది. ఈ వైపరీత్యం జాగృతమవటంతో లింగ పరివర్తన ప్రక్రియ జరుగుతుంది. స్త్రీ పురుషుడుగా, పురుషుడు స్త్రీగా మారుతారు. దీనివల్ల ప్రసుప్త క్షేత్రాలలో శక్తి ఆవేశిస్తుంది. కామావేశం దీనివల్లనే కలుగుతుంది. ఇటువంటి పని జరుగకుండా మస్తిష్క మండలి జ్ఞాన రూపంలో ఉన్న అమృతం క్రిందికి బొట్లు బొట్లుగా పడి శాంతి కలిగిస్తుంది. ఈ అమృతాన్ని సోమరసం అంటారు. ఖేచరీముద్రలోని, సోమరసం సాధనలో సోమరసపాన ప్రక్రియ జరుగుతుంది.

రుద్రాభిషేకం చేయటానికి జలఘటాన్ని ఉంచే టీపాయిని ఇడ, పింగళ, సుషుమ్నలకు ప్రతీకగా గ్రహించవచ్చు. రుద్రాభిషేకాన్ని కుండలినీ జాగరణ ప్రక్రియకు ఒక దృశ్య ప్రతీకగా గ్రహించవచ్చు. ఈ అలంకారిక వర్ణన వల్ల కుండలినికి అధిపతియైన శివుడు ప్రత్యక్ష, సమర్థ పరమేశ్వరుడుగా ప్రతిపాదింపబడినది. ఆయన నివాస స్థానం కైలాస పర్వతం. మానస సరోవరం వలె పవిత్రముగా గుర్తించాలి. అంతేగాని నీచమైన నరనారీ యోని, లింగాలుగా భావించవద్దు. దాని పవిత్రత, మహత్వాల ఉన్నత భావాలను మనసులో వుంచుకొని, దాని సదుపయోగకరమైన శక్తిని చక్కగా వినియోగించే ఆరాధనలో నిమగ్నులం కావాలి. సాహసం, కళాభిరుచి, లాలిత్యం, కర్మ అనే సద్గుణాలు ఈ భావనా కేంద్రముల ప్రజనన మాత్రంతో నిలువక స్త్రీ పురుషులు జననేంద్రియముల సమీపాన ఉన్న శివ-శక్తులను ఉన్నత ధర్మముల కొరకు వినియోగించాలి.

హఠయోగ సాధన చేసేటప్పుడు ఈ ప్రవచనాలను అశ్లీల కల్పనతో జోడించి, సంభోగంతో సమాధి అని పిచ్చివాగుడు వాగుతున్నారు కొందరు. అది సరికాదు. ఇది పెడత్రోవ పట్టించటమే. హృదయము, మస్తిష్కముల వలెనే ఇవి పవిత్రస్థానాలే. వాటిని



కలుషితం చేయవద్దు. వీటిని మరీ మరీ పవిత్రంగా ఉంచటానికి బ్రహ్మచర్య పాలన చేయాలి. ఊర్ధ్వరేతస్కులు కావాలి. ఈ మర్యాదను స్త్రీ, పురుషులిరువురూ సమానంగా పాటించాలి. శాస్త్రకారులు కుండలినీ ప్రకృతిని వర్ణిస్తూ కామకళను గురించి చెప్పారు. దాని భావం కాముకతను గురించి కాదు. శరీరంలో ఉల్లాసాన్ని పెంపొందించే శక్తి అని అర్థం. మూలాధారాన్ని కామబీజంగా చెప్పారు. సహస్రారాన్ని జ్ఞానబీజంగా వర్ణించారు. రెంటి సమన్వయం వల్ల, పరిష్కారం వల్ల, వివేకం జాగృతమవుతుంది. జీవితం సర్వాంగపూర్ణంగా వికసించి, వ్యక్తిత్వం రూపుదిద్దబడి, చింతన చక్కబడటం జరుగుతుంది. కుండలినీయోగం ఇందుకుగాను సాధనగా రూపుదిద్దబడింది.

శ్వేతాశ్వతరోపనిషత్తులో కుండలినిని యోగాగ్నిగా, నచికేతాగ్నిగా వర్ణిస్తూ దానిని యజ్ఞాగ్నితో పోల్చబడింది. ఎవరి శరీరంలో ఈ దివ్యాగ్ని ప్రజ్వలితమవుతుందో వారి శరీరాలకు రోగాలు అంటవు. మనస్సులో క్షోభపుట్టదు. చైనిక యోగ ప్రదీపికలో లోహేస్ దీన్ని Spit Fire అని పిలిచాడు. దీన్ని ఆత్మ యొక్క రగిలింపబడిన అగ్నిగా వర్ణించాడు.

పాశ్చాత్య యోగవిద్యా విశారదుడైన సర్ జాన్ ఉడ్రోఫ్ దీనిని అని Spit Fire పేర్కొన్నాడు. థియోసాఫికల్ సొసైటీ వ్యవస్థాపకురాలు శ్రీమతి బ్లావెట్స్కీ దీన్ని విశ్వవ్యాప్తమైన వైద్యుతీయ శక్తి Cosmic Electricity అన్నది. ఇది సెకండుకు 3,45,000 మైళ్ళ వేగంతో కదులుతుంది. విద్యుత్తరంగాల వేగం సెకనుకు 2,88,000 మైళ్ళు. సైంటిస్టులు చెప్పిన దాని ప్రకారం ఆలోచనా తరంగాల వేగం దీనికి ఏడురెట్లు. 22,88,009 మైళ్ళు ప్రతి సెకనుకు పరుగులు పెడతాయి. అవి ఒక్క క్షణంలో ఆలోచనతో భూమి చుట్టూ 40 సార్లు ప్రదక్షిణ చేయవచ్చు.

ఆధ్యాత్మిక శక్తి కలిగితేనే, కుండలిని సంపూర్ణంగా శారీరక విద్యుత్తుతో కలసిపోతుంది. డా॥ వసంత్ జీ రేలే తన గ్రంథం The Mysterious Kundallni లో దీన్ని Nerves Force అన్నాడు. దీనికి సర్ జాన్ ఉడ్రోఫ్ ఉపోద్ఘాతము వ్రాశారు. అందులో కుండలినీ శక్తి Veges Nerve పై ఉండి Gund Potential కన్నా గొప్ప శక్తివంతమైనదని పేర్కొనబడినది. కుండలిని Dynamic Real గా వర్ణింపబడింది. దాని ప్రసుప్త శక్తిని ఇవల్యూషన్ ప్రక్రియకు బదులు విపరీత ఇవల్యూషన్ ప్రక్రియతో పైకిలేపి సున్నితంగా, సమున్నతంగా చేయవచ్చునని చెప్పబడింది. రేలే చెప్పినదాని ప్రకారం కుండలిని

సాధారణంగా స్థిర రూపంగా ఉంటుంది. గత్యాత్మిక రూపంలో ఇది ప్రాణశక్తిగా మారుతుంది. హఠయోగ ప్రదీపికలో, శివసంహితలో, షట్చక్ర నిరూపణలో, ఇతర గ్రంథాలలో ఇది బ్రహ్మాండమంతటా వ్యాపించియున్న సమిష్టిగత మహత్వ చేతనాశక్తి యొక్క వ్యష్టిరూపంగా వర్ణింపబడినది.

హఠయోగం తెలిసిన పాశ్చాత్య వైజ్ఞానికుడు శ్రీ హడ్రస్ తన ప్రసిద్ధ గ్రంథం Science of Seership లో పవిత్రమైన మనస్సుతో, కామనారహితంగా సుయోగ్యుడైన, యోగం తెలిసిన గురువుయొక్క దర్శకత్వంలో కుండలినిని జాగృతం చేయవచ్చునన్నాడు. దీనికి విరుద్ధమైతే కుండలినీశక్తి క్రిందికి ప్రవహించి విషయ వాసనలలో ఇరుక్కుపోతాడు. ఇది వాసనా తృప్తికి, స్వార్థ ప్రయోజనాలకు ఖర్చు చేయబడుతుంది.

జైన యోగాచార్యులు కుండలినీ శక్తిని "తేజోవేశ్యం" గా వర్ణించారు. అందువల్ల రెండు ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. అతి తక్కువ ఆహార పానీయాలతోనే తపస్సు చేయ గలగటం, రెండవది సూర్యోపాసనతో శక్తి సంచయం చేసుకోవటం. తేజోవేశ్యం నుండి వచ్చే ప్రవాహమే సూక్ష్మశరీరంగా భావింపబడింది. అదే కుండలినీశక్తికి స్థావరంగా చెప్పబడింది. తేజోవేశ్యాన్నే సావిత్రీ సాధనగా గుర్తించాలి.

కుండలినీ శక్తిని గురించి వ్యాఖ్యానిస్తూ యోగవిజ్ఞానులు, Voice of Silence మౌనభాష అన్నారు. లోకులు లోకాగ్నిని గురించి, విద్యుచ్ఛక్తిని గురించి తెలుసుకున్నారు. ఉపయోగించుకుంటున్నారు. Spiritual లేక Meta Physical అగ్నిని గురించి తెలిస్తే ఆత్మిక క్షేత్రానికి సంబంధించిన అనేక సిద్ధులు లభిస్తాయి.

డా॥ స్కాంట్ చెప్పినదాన్ని బట్టి అది Crystal అనీ, దాని సాయంతో, జీవనీరూపమైన Transistor పలుకుతుందని వర్ణింపబడింది. శరీర శాస్త్రజ్ఞులు తమ రీతిలో వ్యాఖ్యానిస్తూ, దానిని Spinal Cord మూలాధారం యొక్క Ganglion Lumbar రూపంలో నిరూపించారు. దానిని Generator, Dynamo Battery, Magnet లతో పోల్చారు. అందరి భావనా ఒకటే. ఈ కామక్షేత్రంలో ఒక ఉడుకుతున్న కుండం ఉన్నదనీ అది పైకి లేస్తే కలిగే ప్రజ్వల అసాధారణంగా వుంటుంది.

డా॥ హెన్రీ లిండల్ బ్రహ్మాండమంతా వ్యాపించివున్న చేతనా విద్యుత్తు మరియు భౌతిక జగతిలో పనిచేసే విద్యుత్ప్ర వాహాలను వ్యాఖ్యానిస్తూ మానవ శరీరంలో పనిచేసే



విద్యుత్తు ప్రసంగం కూడా తీసుకువచ్చాడు. బ్రహ్మాండంలో పృధ్వికి నలుదిక్కులా విద్యుదయస్కాంత ప్రవాహాలు ఒక వలవలె వ్యాపించి వున్నాయనీ, అందలి ధన విద్యుత్తు మూడు లక్షల ఓల్టులకు సమానమనీ, ప్రతి జీవప్రవాహములో మీటరుకు 5 ఓల్టులు సగటున ఉంటుందనీ, ఈ బ్రహ్మాండీయ విద్యుత్తు యొక్క వ్యష్టిరూపమే కుండలినీ శక్తిగా మేరుదండంలో ప్రకాసిస్తుందనీ చెప్పబడింది. డా॥ లిండల్ చెప్పినదాన్ని బట్టి జీవకోశాలు, నాడీతంతువులూ, విభిన్న అవయవాలూ పనిచేసేటప్పుడు కొంత విద్యుత్తు ఖర్చువుతూ వుంటుంది. ఈ విద్యుత్ గుండె నుండి గాక మెదడు నుండి లభిస్తుంది. అదే జీవనానికి ఆరంభం, ఆధారం, అంతం గూడా. కాని అది ఏకాకి కాదు. మేరుదండం పైభాగాన మస్తిష్కీయ Grey Matter , సుషుమ్న యొక్క Kada Equina రెండూ ఈ ప్రాణ విద్యుత్తును తయారు చేయడంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాయి. మెదడులోని Grey Matter లో Reticular Activating System రూపంలో విద్యుత్ స్ఫులింగాలు నిరంతరం ఉత్పన్నమవుతాయి. ఆ విద్యుత్తులో ఎక్కువభాగం ఆక్షేత్రంలోనే ఉంటుంది. దీనికి దక్షిణ ధృవమనీ, కామకేంద్రమనీ పేరు. డా॥ హిరోషీ మోటయామా తన A.M.I. Machine తో విద్యుత్ యొక్క Solid Ratio ఈ కేంద్రబిందువు పైనే నిర్ధయించారు. వైజ్ఞానికులు కామకేంద్రం పైన విస్తృతంగా పరిశోధన జరిపారు. అందుకు కారణం కుండలినీక్షేత్రం జీవన సంచారం యొక్క మహత్వపూర్ణ క్షేత్రం కాబట్టి, నూతన ప్రాణిని ఉత్పన్నం చేసే సాధన సామాగ్రితో నిండి వుండటంవల్ల దాని శక్తి మహత్వం. ఇతర అవయవాల కంటే విశేషంగా సంవేదనాశీలము, శక్తి సంపన్నములు కూడా. Sacral Plexus, Kada Equina ల నిర్మాణం మెదడుతో సమానంగా అత్యంత క్లిష్టంగా, ఫిజియాలజీ దృష్టిలో గొప్పగా భావింపబడింది. ఈ విషయంలో శ్రీ ఈ సనేలా తన రచన లో Kundalini Psychosis and Transceudence లో డా॥ డి. ఇ. ఉల్రీజ్ "The Machinery of Brain" లో డా॥ సి. నారాంజీ, ఆనీస్టీర్ సైకోటోజీ ఆఫ్ మెడిటేషన్‌తోనూ భిన్న రూపాలలో వ్యక్తం చేశారు.

డా॥ కారింగ్టన్ తన "ఆధునిక మనోవిజ్ఞానం భారతీయ దర్శనం" లో ప్రాణ పరమాణువులతో కూడిన శరీరం ఉండటం, ఉండకపోవటం కుండలిని పైనే ఆధారపడినట్లుగా ఎన్నో ఉదాహరణలను వివరించారు. శరీరంలో కుండలినీ శక్తి సంబంధం ఉన్నంత సేపూ శరీరంలో ప్రాణం ప్రసరిస్తుంది. దీనికి సంబంధించిన ప్రయోగం యోగుల శరీరంలో ధ్యాన సాధన చరమావస్థయైన సమాధి ప్రాప్తించిన

విషయంలో బయటికి వచ్చే Ideoplazm, Psychoplazm రూపంలో చేయబడింది, వైజ్ఞానికులుచెప్పేదాన్ని బట్టి భాస్వవస్తతో శరీరంలో నుండి ఇది బయటికి వచ్చేస్తూ, శిరస్సుపైన, అంగుళులచుట్టూ, నాడీచక్రాలు జననేంద్రియాల చుట్టు ప్రక్కల ఎక్కువ ఘనంగా వ్యాపించి ఉంటుంది. రష్యన్ వైజ్ఞానికుడు సేమియన్ కార్లయిన్ ద్వారా Biological Plasma Body అధ్యయనం, చిత్రాలు తీయటం (Kerlian Photography) అనంతరం సూక్ష్మ శరీరం కుండలినీ ప్రాణశక్తి విషయంలో శాస్త్రీయంగా ఎంతో తెలుసుకోబడింది. ఇమాన్యువల్ స్వీడెన్‌బర్గ్ అనే అయన ఈథర్ దృశ్యం మేఘం వలె ఉంటుందని దాన్ని ప్రత్యేక ఫిల్టర్‌తో హైఓల్టేజి ప్రొజెక్షన్ ద్వారా చిత్రాలను తీశాడు. వైజ్ఞానికులు దాని నిర్మాణం సాలెగూడువలె వాసన ఓజోన్‌తో కలసి ఉన్నట్లుగా తెలుపబడింది. జీవనీశక్తి హెచ్చు తగ్గులను బట్టి దీని సాంద్రతలో హెచ్చుతగ్గులుంటాయి. భావనలు గూడా దీన్ని ప్రభావితం చేస్తాయి. దీని ఉనికి యొక్క ప్రత్యక్ష ప్రమాణం లాయల్ వాట్సన్ తన రచన Super Nature లో తెలియజేశాడు. అందులో ఒక వ్యక్తి ఒక అంగాన్ని కోల్పోతే గూడా ఆ అంగం యొక్క ప్రత్యక్షానుభూతి నొప్పి, మంట, దురద రూపంలో అనుభవించటం విశదీకరించాడు. Fantom Limb Effect పేరుతో తెలుపబడే ఈ విషయం ప్రమాణంగా సూక్ష్మశరీరశక్తి Ectoplazm రూపంలో తయారవుతుంది. అదే అన్నిరకాల సంవేదనలను ప్రత్యక్ష జ్ఞానతంతువులు లేకపోయినప్పటికీ మనుష్యుడు అనుభవం పొందుతాడని చెప్పబడింది.

Tibetan Book of Dead, Chinese Book of Soul అనే గ్రంథాలలో ప్రత్యక్ష శరీరం, ప్రాణ శరీరం, వీటి శక్తి తడవ తడవకూ తెలుస్తుంటాయని చెప్పబడింది. కాని అవి విడి విడి అస్తిత్వాన్ని కలిగి ఉంటాయి. అవసరాన్ని బట్టి కొత్త ప్రాణశరీరం నిర్మింపబడుతుంది. ఈ విధంగా మనుష్యుడు ఒక్కొక్కసారి రెండవ శరీరం మనుగడను అనుభవిస్తాడు. డా॥ సీల్, జె. టేలర్ తమ గ్రంథం The Positive Sciences of Ancient Hindus లో హిందూధర్మ సాధనా విధానం, కర్మకాండ ప్రాణ శరీరాన్ని ఎక్కువగా ఉపయోగించి సుసంపన్నమవుతాయని ఈ ప్రాణ శరీరాన్ని దివ్య చక్షువులతో చూడవచ్చుననీ చెప్పబడింది. కొంత కాలం క్రిందట Theosophist పత్రికలో ఒక లేఖ Anatomy of Tantras లో ఈ విషయం వివరింపబడింది.

థియోసఫిస్ట్, వైజ్ఞానికుడు లెడ్‌బీటర్ వెన్నెముకలో వున్న షట్చక్రాల వివేచన తన The Chakras అనే గ్రంథంలో వ్రాస్తూ ప్రాణ శరీరం ఒక విశేష రూపమైన విద్యుత్తుతో



తయారవుతుందనీ, కాయశక్తిలో విరాజిల్లుతూ వుంటుందనీ, అది గూటిలో పక్షివలె వుంటుందనీ వివరిస్తాడు. ఎందరో ఇతర వైజ్ఞానికులు ప్రాణాన్ని Fire of Life అని పిలుస్తారు. ఈ అగ్ని ఎంతగా శరీరంలో ఉంటే అంత చైతన్యం, ఉత్సాహం, సాహసం, ప్రతిభ ఉంటాయి. ఇది తగ్గితే పిరికితనం, నిరుత్సాహం, సోమరి తనం పెరుగుతాయి. ఈ విద్యుచ్ఛక్తిని ప్రయత్న పూర్వకంగా ఎక్కువ చేసుకోవాలి. యోగా భ్యాసాలు ఈ ఉద్దేశ్యంతోనే రూపొందించబడ్డాయి. కుండలినీ యోగం, ప్రాణవిద్య పైనే ఆధారపడి ఉన్నది.

కుండలినీ జాగరణ యొక్క సారాంశం, నిఖిల బ్రహ్మాండంలో ప్రాణ చేతనను కలిపి ఉన్నతస్థాయికి చెందిన శక్తిని పొందాలి. ఈ సామర్థ్యాన్ని కోరిన ప్రయోజనాలకు ఉపయోగించుకునే విధంగా అభ్యాసం చేయాలి. ఈ సామర్థ్యం సంయమంతో పెరుగుతుంది.

యూరోపియన్ తాంత్రికులు జేకబ్ బహుంకు గొప్ప ఖ్యాతి ఉన్నది. అతని జర్మన్ శిష్యుడు జార్జిమిషేల్ వ్రాసిన గ్రంథం Theosophic Practica లో కుండలినీ జాగరణ, షట్చక్రాల ప్రసంగంలో దీన్ని రహస్యంగా ఉంచాలని చెప్పబడింది. దానికి కారణం దీన్ని అధికారులు కానివారు కాజేసి దుర్వినియోగం చేస్తారని, అటువంటిది జరిగితే దానివల్ల తమకూ, ఇతరులకూ గూడా హాని కలుగుతుంది.



సమిష్టియొక్క సాధన

# (13)

# తీసుకోవటం తేలికే, ఇవ్వటం కష్టం

ఇచ్ఛాశక్తి, సంకల్పబలం, ఏకాగ్రత, అనుశాసనం, సామాన్య జీవనానికి యోగసాధనలు. వీటిని సాధారణ శ్రద్ధతో వికసితం చేసుకోవచ్చు. ఏకాగ్రత, తన్మయత్వం, మానసిక సాధనతో పొందవచ్చు. తన దైనిక కార్యకలాపాలలో సమన్వయం సాధించగలిగితే మనస్సుకు ఏకాగ్రత లభిస్తుంది. ఇంతటితో చాలదు. శక్తిని ఇతరులపై ప్రయోగించటానికి విశేష స్థాయిలో సామర్థ్యాన్ని పెంపొందిచుకోవలసి వున్నది. దీనికి విశిష్ఠ సాధన అవసరం.

రేడియో కార్యక్రమాలు వినిపించటానికి మామూలు ట్రాన్సిస్టర్ చాలు. కాని ప్రసారం చేయటానికి శక్తివంతమైన ట్రాన్స్‌మీటర్ కావాలి. మామూలు దృశ్యాలను కళ్ళతో చూడవచ్చు. దూరదేశాలలో జరిగే వింతలు చూడాలంటే టెలివిజన్ కావాలి. అవి ప్రసారం చేయాలంటే శక్తివంతమైన ట్రాన్స్ మీటర్ కావాలి. సమీపంలో ఉన్నవారి మాటలు చెవులతోనే వినవచ్చు. దూరంగా ఉన్నవారితో మాట్లాడటానికి టెలిఫోన్ ఉపయోగించాలి. దానికి శక్తివంతమైన బ్యాటరీ కావాలి. తీగలు కావాలి మామూలు నడకకు కాళ్ళే చాలు. వేగంగా పోవాలంటే మోటారు సైకిళ్ళు, కార్లు, బస్సులు కావాలి. వాటికి పెట్రోలు, డీజెలు కావాలి, ఆధ్యాత్మిక రంగం విషయంలో గూడా అంతే. గ్రహణం సులభమే కాని ప్రేషణ దుర్లభం. సంపాదించటం, ఖర్చు చేయటం తేలిక. దాచిపెట్టటం, నిల్వచేయటం కష్టం. ఇతరుల నుండి శక్తి పొందటం తేలిక. మనసును ఏకాగ్రం చేస్తే చాలు. రోజువారి కార్యక్రమాలను అభిరుచితో, తన్మయత్వంతో చేస్తే మనస్సుకు ఏకాగ్రత లభిస్తుంది. గారడీ, సర్కస్, ఇంద్రజాలం ఇవన్నీ మనస్సును ఏకాగ్రం చేసి సాధించి ప్రదర్శించేవే. అన్నీ అరకొరగా, బద్ధకంతో అలసత్వంతో చేస్తే కుదరదు. ఎవరిద్వారానైనా



ప్రసారం చేయవద్దు. భావ సంవేదనలను, ఆధ్యాత్మిక సామర్థ్యాన్ని మనస్సును ఏకాగ్రం చేసి గ్రహించవచ్చు.

సముద్ర జలం ఆవిరిగా మారి, మేఘాలుగా రూపొందటం క్లిష్టమైన దీర్ఘకాలిక ప్రక్రియ. కాని వర్షం క్షణంలో కురుస్తుంది. మిన్నూ, మన్నూ ఏకం చేస్తుంది. కుండలినీ శక్తిని జాగృతం చేయటం కష్టం. అందుకు సంయమం, సాధన చాలా అవసరం, కష్టపడి సాధించిన శక్తిని కూడబెట్టుకొని, దానిలో కొంత భాగాన్ని ఇతరులకు ఖర్చు చేయటానికి సమస్యలుంటాయి. ధనం కూడబెట్టటం కష్టం. కాని కూడబెట్టిన సొమ్ముని దానం చెయ్యటం మొదలుపెడితే దివాలా తీయటానికి ఎక్కువ కాలం పట్టదు. కాని, సాధన చేసేవాడు కొంత ఇతరులకు ఖర్చు చేయటం తప్పదు. ఆధ్యాత్మిక రంగంలో ఇది తరతరాలుగా వాడుకగా ఉన్న విషయం.

శరీరంలోని కొన్ని భాగాలను ఇతరులకు దానం చెయ్యటం జరుగుచున్నది. హృదయం దానం చెయ్యటం నేత్రదానం, రక్తదానం, కిడ్నీ దానం చెయ్యటం ఉన్నది. ప్రాణ ఉపార్జన చేసి అందులో కొంత భాగం ఇతరులకు ఇవ్వటం కూడా జరుగుతుంది. దీనినే ఆధ్యాత్మిక పరిభాషలో శక్తిపాతం అంటారు. ధనికుడు పేదవానికి ధనం దానం చేసినట్లు శక్తివంతుడు, బలహీనునికి శక్తిదానం చేయవచ్చు. ప్రాణ దానం చేయవచ్చు.

శక్తిపాతాన్ని గురించి యోగా చూడామణీ, తేజ బిందూపనిషద్, జ్ఞాన సంకల్పనీతత్వం, హఠయోగ సంహిత, కులార్ణవ తంత్రం, ఘేరండ సంహిత, రుద్రయామళతంత్రం, యోగకుండల్యుపనిషత్తు, శారదా తిలకం మొదలైన గ్రంథాలలో విస్తృత వర్ణన ఉన్నది. ఇది ప్రబలమైన ప్రాణశక్తిగలవారు, సామర్థ్యాన్ని ఇతరులకు పంచటం వంటిది. దానంలో ఎవరో ఒకరికి కొంత డబ్బు ఇవ్వవలసి ఉంటుంది. అదే విధంగా సమీపంలో ఉన్నవారికి ఈ శక్తి లభించటం లేదా ఉద్దేశ్య పూర్వకముగా దానం చేయటం జరుగుతుంది.

మండుతున్న పొయ్యి దగ్గర కూర్చున్నవారికి వేడి తగులుతుంది. అదేవిధంగా దగ్గరగా కూర్చుంటే, ఒకరి శక్తి ఒకరికి సోకుతుంది. స్త్రీ పురుషుల మధ్య కామ ప్రకోపం కలుగుతుంది. అందువల్ల యోగులు స్త్రీసాన్నిధ్యాన్ని ఒప్పుకోరు. దూరంగా వుంటారు. సంస్కారం లేనివారితో కలసి తిరిగితే తమ సంస్కారం కోల్పోవటం జరుగుతుంది. కాని కావాలని కొందరు ఇతరులను బాగుచేయటానికి ఆ పని చేయటం వేరు. అటువంటి సమయాలలో గూడా, శక్తిని పొందినవాడు దాన్ని అనాధలకు వాడవచ్చు. అప్పుడు శక్తినీ వాపసు తీసుకోవడం కూడా జరుగుతుంది.


ఎందరో వ్యక్తులకు ఇతరుల సందేశాలు అందుతూ ఉంటాయి. స్వప్నాల ద్వారా గూడా సందేశాలు అందుతాయి. చిత్త ఏకాగ్రతవల్ల గూడా ఇట్టి సందేశాలను పొందవచ్చు. ఆకాశంలో చరిస్తున్న అనేకానేక తరంగాలలో, తమ గుణ, కర్మ, స్వభావాలను బట్టి తగిన వానిని గ్రహించటం జరుగుతుంది. ఇది ఆశ్చర్యకరమైన విషయం.

కొందరు భవిష్యత్తును తెలుసుకొని చెప్పటం, కొందరు ఇతరుల ఆలోచనల్ని పసికట్టటం, మరికొందరు గతంలో జరిగిన సంఘటనల్ని వల్లించటం చూస్తూనే ఉన్నాం. అందులో అదృశ్య ఆత్మల సందేశాలు, సంకేతాలు లభిస్తాయి. రోగ నివారణకు సందేశాలు వస్తాయి. కఠిన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

కొందరు విశేషంగా సాధన చేయకపోయినా అతీంద్రియ సామర్థ్యం కలిగి ఉంటారు. దానికి కారణం వారికి పూర్వజన్మ సంస్కారం కావచ్చు. ఇతరుల అనుగ్రహంవల్ల కావచ్చు. కాని సాధనతో అతీంద్రియ సామర్థ్యం కలిగితే, కనిపించే దృశ్యాలు వాస్తవానికి ప్రతిబింబాలుగానే ఉంటాయి. అది యోగసాధన కాకపోయినా సరే, కారణం లేకుండా మాత్రం అతీంద్రియ శక్తి లభించదు.

శక్తిపాతం చేయడానికి తగిన పాత్రతను పొందినవాడు సామాన్యుడైనప్పటికీ, శక్తివంతునితో సమానుడవుతాడు. వాటిని సత్ప్రయోజనాలకు వినియోగించడంవల్ల లాభం పొందుతాడు.

శక్తి పాతంతో ఉన్నత స్థాయికి చెందిన సాఫల్యాలను పొందటం సత్యమే. కాని ఉచితంగా ఎవరూ, దేనినీ పొందరాదు. శక్తికి బదులుగా భక్తినైనా సమర్పించి తీరాలి.



సమిష్టి చేతనను వ్యష్టిలో కలుపు న్యూరాన్



**14**

# దివ్యశక్తులతో నిండిన కుండలిని-చక్ర సముదాయం

జీవితం ఒక యజ్ఞం. దీనికి పురోహితుడూ, దేవతలూ ఉంటారు. దీనినంతటినీ శాస్త్రకారులు ప్రవచించారు. కుండలినీ యజ్ఞాన్ని గురించి మాండుకోపనిషత్తులో 2/1/8 మంత్రంలో సప్త ప్రాణములూ కుండలిని నుండి పుట్టాయని చెప్పబడింది. అగ్ని యొక్క ఏడు జ్వాలలు దానితో ప్రకటితమవుతాయి. సప్త సమిధలంటే అవే, ఏడు హవిస్సులు. వాని శక్తి సప్త లోకములలోనూ వ్యాపించి ఉన్నది. అవి ఉన్నత ప్రయోజనములకై పరమేశ్వరునిచేత సృష్టింపబడ్డాయి.

సప్తలోకాలూ దేవీభాగవతంలో మరోవిధంగా వర్ణించబడ్డాయి. అందులో భూలోకంలో ధరిత్రి, భువర్లోకంలో వాయువు, స్వర్లోకంలో తేజస్సు. మహర్లోకంలో మహనత, తపోలోకంలో తపశ్చర్య, సత్యలోకంలో సిద్ధవాణి-వాక్సిద్ధి రూపంలో సప్త శక్తులు నిండి ఉన్నాయి. ఈవిధంగా కుండలినీ యోగంలోని చక్రసముదాయంలో అవి అన్నీ వస్తాయి. వాటివల్ల భౌతిక, ఆత్మిక ప్రయోజనాలు సిద్ధిస్తాయి.

మానవ కాయం ఒక విధంగా భూలోకంతో సమానమే. ఇందులో ఉన్న మూలధార చక్రం పృధివితోనూ, సహస్రార చక్రం సూర్యునితోనూ పోల్చబడ్డాయి. వానిమధ్య జరిగే ఇచ్చి పుచ్చుకోవటాలు మేరుదండం ద్వారా జరుగుతాయి. సూర్యుని వేడిమితో భూమిమీద పనులన్నీ జరుగుతాయి. బ్రహ్మరంధ్రం బ్రహ్మాండానికి ప్రతీక. సూర్యుని తేజస్సును ధరించటంవల్లనే పృధ్వి యందలి బహుమూల్య జడచేతన సంపద ప్రవాహం ఉత్పన్నమై మనగలిగే సామర్థ్యం కలుగుతున్నది. సరిగ్గా ఇదే విధంగా సహస్రారలోకం, బ్రహ్మాండీయ చేతన యొక్క అవతరణ కేంద్రం. ఈ భాండాగారంలో మూలాధారానికి తగినంత స్థాయిలో సామర్థ్యం, సర్వదా కలుగుతుంది.

ఈ అనుదానం ఏవిధంగా వర్షిస్తుంది ? అనేదానికి ఒక నిదర్శనం, ధృవ ప్రదేశంలో దొరుకుతుంది. అక్కడ సూర్యుని యొక్క ఇతర గ్రహాల యొక్క మహత్వపూర్ణ శక్తిధారలు నిరంతరం వర్షిస్తూ ఉంటాయి. సాధకుని గ్రహణశక్తిని బట్టి ఎంతైనా పొందవచ్చు.

భూమి యొక్క ఉత్తర ధృవక్షేత్రం (ఆర్కిటికా) షుమారు 50 వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యముంటుంది. దక్షిణ ధృవ ప్రాంతం (అంటార్కిటికా) షుమారు 30 వేల చదరపు కిలో మీటర్ల వైశాల్యం కలిగి ఉన్నది. ఉత్తర ధృవంలో ప్రభ మేరు ప్రకాశ రూపంలో వస్తుంది. అది చిత్ర విచిత్రంగా కనిపిస్తుంది. ఆ ప్రకాశం (Aurora Borialis) రెండు ధృవాల వద్ద తన విలక్షణ రూపంలో ఏవిధంగా కనిపిస్తుందో అది దర్శిస్తేనే తెలుస్తుంది.

ధృవప్రకాశం సూర్యకిరణముల వక్రత కారణంగా, విచిత్ర రూపంలో సెర్చిలైటు వలె కనిపిస్తుంది; మాయమవుతూ ఉంటుంది. ఉత్తర ధృవం వద్ద కాంతి ఎక్కువగా ఉంటుంది. ఉత్తర ధృవం వద్ద ఎస్కిమో జాతి మనుష్యులు, ఎలుగుబంట్లు, రెయిన్‌డీర్, చేపలు మొదలైన ప్రాణులు నివసిస్తాయి. దక్షిణ ధృవంలో పెంగ్విన్ పక్షులు నివసిస్తాయి. వీటి ప్రకృతిలో అంతులేని ప్రేమ నిండి ఉంటుంది. ఉత్తర ధృవవాసులైన ప్రాణులలో ఎస్కిమోలకు విపరీతమైన సహన ప్రకృతి ఉంటుంది.

ధృవక్షేత్రాలపైన, సూర్యకిరణాలవల్ల అనేక విచిత్రాలు కనిపిస్తాయి. ఉత్తరధృవ యాత్ర చేసిన జాన్‌బాయర్డ్ ఒకసారి సూర్యుని పూర్తిగా ఆకుపచ్చ రంగులో దర్శించాడు. అక్కడ దూరంగా వున్న వస్తువులు గాలిలో ఎగురుతున్నట్లు కనిపిస్తాయి పొదల కన్నా ఎత్తుగా కనిపిస్తాయి. ఇదే విధంగా చంద్రుడు మంచుగడ్డ మీద, గాలిలోనూ, ఆకాశంలోనూ విడివిడిగా కనిపిస్తాడు. ఎన్నో సూర్యులు ఒక్కసారి ప్రకాశిస్తున్నట్లు కనిపిస్తుంది. ఉత్తర ధృవంలో ఆరునెలల కాలం రాత్రిగా ఉంటుంది. సూర్యుడు సంవత్సరంలో 16 రోజులు మాత్రమే పూర్తిగా కనిపిస్తాడు. చంద్రుడు ఒక్కొక్కసారి సూర్యునితో సమానమైన ప్రకాశంతో కనిపిస్తాడు. కాంతి రంగులు మారుతూ కలగూర గంపగా కనిపిస్తుంది. ఒక్కొక్కసారి టార్చి వెలుతురువలె దూరం వ్యాపిస్తుంది. అయస్కాంతపు తుఫానులు తరచుగా వస్తూ వుంటాయి. అక్కడ శక్తి ప్రవాహం ఉప్పొంగిపడుతుంది. ఉత్తర ధృవం యొక్క కాలుష్యం, అణుధూళి దక్షిణ ధృవంలో నుండి విసర్జించబడుతుంది. ఒక ధృవం లోతుగా ఉంటే రెండవది ఎత్తుగావుంది. శబ్దాలు చాలాదూరం వినిపిస్తాయి. కొన్ని శబ్దాలు దగ్గర వారికి గూడా వినిపించవు. ఇదే వివరణ మూలాధారం - సహస్రారం విషయంలో గూడా వర్తిస్తుంది.



మెదడు ఉత్తర ధృవమైతే, జననేంద్రియ మూలమైన మూలధారం దక్షిణ ధృవం. రెంటి పరిస్థితులు, విశేషతలు వీటి ప్రభావాన్ని అలాగే చూపిస్తూ, జననేంద్రియాలకు, మెదడుకు సంబంధించిన విశేషతలకు ఆధారంగా ఉంటాయి. కామవాసన ప్రభావం గూడా మెదడు నుండే ప్రసరిస్తుంది. అది మూలాధారం మీద పడి ఉత్తేజం కలిగిస్తుంది. ఈ ఇచ్చి పుచ్చుకోవటంలో నియంత్రణ కలిగించదానికి మేరుదండంలో ఒక పొడవైన మార్గం ఉండి అందులో షట్చక్రాలు ఉన్నాయి.

పౌరాణిక కథలు ఎన్నో కుండలినీ యోగాన్ని గురించి తెలియజేస్తాయి. ఈ విశాల విశ్వం శేషనాగు పడగలపై నిలచివున్నది. అంటే శరీరం మూలాధారంలో ఉన్న సర్పం మీద నిలచివున్నది. ఈ స్థానంలో గడబిడ కలిగితే, మనుష్యుడు అశక్తుడై, నపుంసకుడవుతాడు. విష్ణు భగవానుడు శేషనాగంపైన శయనిస్తాడు. శంకరుని మెడలో సర్పం ఉంటుంది. ఇది బ్రహ్మరంధ్రం యొక్క వర్ణన. ఈ సర్పం ఒకరికొకరికి సహకారం కలుగజేస్తుంది. ధరించిన వానికి ఆశక్తి నొసగి లాభాన్వితుని చేస్తుంది. విష్ణువు, శివునితో కలసియే ఉన్నందున ఈ వర్ణన చేయబడింది.

మూలాధారంలో నిద్రాణమైన మహాసర్పిణి స్త్రీ తత్వాన్ని ప్రకటిస్తే, సహస్రారంలో వెలుగొందే నాగము పురుషుడు. రెంటికీ వాటి వాటి గొప్పతనం ఉన్నది. రెండూ కలిస్తే మేరు దండం ద్వారా కుండలినీ యోగంతో అపరిమితమైన శక్తి లభిస్తుంది.

రతిక్రియ వల్ల కలిగే క్షణికానందం, మస్తిష్కంలో నుండి ప్రసారమైన బ్రహ్మానందంలో ఒక చిన్న అంశ మాత్రమే. రెండు క్షేత్రాలూ సాధారణంగా నిద్రిస్తూ ఉంటాయి. ఒక్క కుదుపుతో మాత్రమే నిద్రలేస్తాయి.

మూలాధారంలో ఉన్న కుండలినీ వల్ల ప్రాణప్రవాహం, జీవనీశక్తి, సృజన, ప్రేరణ, జిజీవిష (బ్రతకాలని కోరిక), ఉత్సాహం, వినోదం, క్రీడ, పౌరుషం ప్రకటితమవుతాయి. ఆ క్షేత్రం నిద్రాణమై ఉంటే నిరుత్సాహం, నిరాశ, ఆశక్తత ప్రకటితమవుతాయి.

కుండలిని ఊర్ధ్వలోక సహస్రార చక్రంవల్ల బుద్ధి, విచారణ వివేకశీలత, స్నేహము, శ్రద్ధ, భక్తిభావన, ఆదర్శవాదము, సంయమము, నిష్ఠ, సద్భావనలు కలుగుతాయి.

కాముకత్వం ఎక్కువగా ఉంటే రెండు క్షేత్రాలు బాగా దెబ్బ తింటాయి. శారీరకంగా, మానసికంగా అశక్తత కలుగుతుంది. మితంగా ఉండటంవల్ల, సత్ప్రయోజనాలకు వినియోగించటంవల్ల అసాధారణ ఫలితాలు కలుగుతాయి.

కుండలినీ శక్తి స్థూల శరీరంలో ప్రజననము, క్రీడావినోదాలకు కారణమని చెప్పబడింది. దాని గంభీర స్వరూపం సూక్ష్మ శరీరంలోనే చూడగలుగుతాయి. శరీరాన్ని చీల్చి చూస్తే చక్రాలుగాక, నిర్ధారిత స్థానంలో నాడీగుచ్ఛకాలు కనిపిస్తాయి. దాని ఎనాటమీ అంతా ఇంతకుముందే చెప్పబడింది. చక్రాలు వస్తుతః విద్యుత్ప్రవాహాల ప్రతీక కేంద్రాలుగా గ్రహించాలి.

ఆ దివ్య ప్రవాహాలను, రక్తప్రసరణ, నాడీ చక్రాలు, జ్ఞాన తంతువులుగా ప్రవాహకోశ స్ఫులింగాలుగా మాత్రమే అర్థం చేసుకోకూడాదు. వాని మాన్యతలను ఆవిధంగా తలిస్తే, వాస్తవ స్థితిగతులు అర్థం కావు. సత్యమును సరిగా వివేచన చేయలేము. ఇది చేతనాత్మక ప్రాణ ప్రవాహానికి సంబంధించింది. భౌతిక విద్యుత్తు మాత్రమే కాదు, అది కొయ్యమీద, రబ్బరు మీద ప్రభావం చూపలేదు. ప్రాణ చేతనలోనేగాక జడంలో గూడా గతి ఉంటుంది.

కుండలిని ప్రసక్తి, యోగవాసిష్టం, యోగ చూడామణి, దేవీ భాగవతం, శారదాతిలకం, శాండిల్యోపనిషత్తు, ముక్తికోపనిషత్తు, హఠయోగ సంహిత, కులార్ణవతంత్రం, యోగినీతంత్రం, బిందూపనిషత్, రుద్రయామళ తంత్రం, సౌందర్య లహరి వంటి గ్రంథాలలో విస్తృతంగా వర్ణింపబడింది. కాని దానివల్ల సాధన చెయ్యటం, సాధనా విధి విధానాన్ని తెలుసుకోవటం, లక్ష్యాన్ని నిర్ణయించుకుని ముందుకు సాగటం అంత తేలికైన విషయం కాదు. అందువల్లనే ఋగ్వేదంలో ఋషులు చెప్పిన మాట "ప్రాణాగ్నీ ! నా జీవితంలో ఉషోదయాన్ని కలిగించి, అజ్ఞానాంధకారాన్ని దూరం చెయ్యి. దేవశక్తులను ఆకర్షించుకునే బలాన్ని కలుగజేయి".

త్రిశిఖి బ్రహ్మోపనిషత్తులో శాస్త్రకారుడు "యోగసాధనలో జాగృతమైన కుండలినీ విద్యుత్తుతో సమానంగా గర్జిస్తూ మెరుస్తూ ఉంటుంది. పరుగులు పెడుతుంది".

అజిత్ ముఖర్జీ తన రచన "The Tantric Way" లో, స్వామీ అగేహానంద రచనలు "తాంత్రిక పరంపరల యౌనూర్జా హేస్ జాక్సన్ వ్రాసిన "పాశ్చాత్య మనోవిజ్ఞానం-భారతీయ యోగసాధన", ఒమర్ సన్ గారు వ్రాసిన "తంత్ర-యౌన యోగం", అఖిల్‌హాస్ వ్రాసిన "కామెంట్రీ ఆఫ్ హఠయోగ ప్రదీపిక", ఫిలిఫ్ రాఖెన్ వ్రాసిన "తాంత్రికళ", జాన్‌బ్రైట్ వ్రాసిన "చేతనా సీమాంతం". హెన్ రిగ్టిమర్ వ్రాసిన "భారతీయ ధర్మం యొక్క ఉపాఖ్యానము-ప్రతీక", సర్ జాన్ ఉడ్రఫ్ వ్రాసిన "సర్పెంటైన్ పవర్' లలో కుండలినీయోగం



విషయంలో ఆధునిక మనోవిజ్ఞానం పరా మనోవిజ్ఞానం, సాధనా శాస్త్రాలపైన విస్తృత ప్రకాశాన్ని అందించారు. ఇది సునిశ్చితమైన తథ్యాల మీద ఆధారపడిన విషయమని నొక్కి పక్కాణించారు. సాధనవల్ల సిద్ధి తప్పక కలుగుతుందని చెప్పారు.

మహాతంత్రంలో జాగృతమైన కుండలినీ, అపరిమితమైన శక్తిని ప్రసరిస్తుంది. అందువల్ల నాద, బిందు, కళల సాధన దానంతట అదే జరుగుతుంది. పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీవాణులు గ్రహించటంలో అగ్రగణ్యత కలుగుతుంది. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి వికపిస్తాయి. శరీరమనే వీణలోని అన్ని తీగలూ శ్రుతి చేయబడి మధుర సంగీతంతో అంతరాళం నిండిపోతుంది. ఈ శబ్దబ్రహ్మసిద్ధి మనుష్యుని జీవన్ముక్తుని చేసి, దేవాత్మగా మారుస్తుంది.

చక్రాలను భావనాత్మకంగా గ్రహించేవారు, అందులో కొన్ని కొన్ని రంగులనూ, శబ్దాలనూ, కోణాలనూ, వాహనాలను ఆరోపిస్తారు. ధ్యానావస్థలో అటువంటి స్వరూపాలను గూడా దర్శిస్తారు. వాటి వాశేషాలు గూడా తెలుస్తాయి. కాని వాస్తవాన్ని పరిశీలిస్తే, అవి సుడిగుండాలవలె, అగ్ని పర్వతం పగిలితే వెలువడే లావాలా, నిప్పురవ్వ వలె, నదిలో సుడిగుండాల వలె తెలు[illegible]చ్చు. అందువల్ల అసాధారణ సామర్థ్యం కలుగుతుంది. పరోక్ష జగత్తులో విస్తృతమైన మార్పులు తీసుకవస్తుంది. ఆత్మిక ప్రగతిలో సర్వోన్నత సోపానాల నధిరోహించటం జరుగుతుంది.



ఆజ్ఞా చక్రమను తృతీయ నేత్ర జాగరణ

(15)

# సర్పిణీ జాగరణ - శక్తియొక్క ఊర్ధ్వ గమనం

షట్చక్రాలను షట్సంపదలుగా వర్ణించారు. ఆధ్యాత్మ తత్వజ్ఞానం యొక్క పరిభాషలో వాటిని శ్రమ, దయ, ఉపరతి, తితీక్షా, శ్రద్ధా సమాధానాలుగా చెప్పబడ్డాయి. శమం అంటే శాంతి. ఉద్వేగం, సంతాపం, బంధన, ఆవేశం మొదలైనవాటిని శమనమన్న మాట. దమము అంటే ఇంద్రియావేశముల దమన నిరోధములు. దానివల్ల సామర్థ్యాన్ని వికసింపజేసుకోవటం. ఉపరతి అంటే అర్థం దుర్గుణాలను దుర్బద్ధిని శమింపజేసే సాహసం.

తితీక్ష అంటే సన్మార్గంలో చరించేటప్పుడు ఎదురయ్యే కష్టాలను సహించగలగటంలో సామర్థ్యం. శ్రద్ధ అంటే సన్మార్గంలో సత్ప్రయోజనములకై ప్రగాఢ నిష్ఠ, విశ్వాసముల సమన్వయం. సమాధానం అంటే లోభ-లిప్సల, వ్యామోహాల, దర్ప విభ్రమముల శమనము. వస్తుతః షట్చక్రముల జాగృతి సాధకుని గుణ, కర్మ, స్వభావములను పరిష్కరిస్తుంది.

షట్చక్ర వేధన, కుండలినీ శక్తి జాగరణ విజ్ఞానం, విరాట్ బ్రహ్మాండం - వ్యష్టిగత లఘుపిండముల వియోగాన్ని (పరమాత్మ - ఆత్మల) దూరం చేసి, పరస్పరం కలుసుకునేటట్లు చేసి, మూర్ఛాస్థితిని తొలగించి, సునిశిత పరాక్రమాన్నీ జాగృతం చేసే ఒక సర్వాంగపూర్ణ విధానం. ఆదిశంకరాచార్యులు తమ "సౌందర్య లహరి"లో ఎనిమిది సిద్ధులను లెక్కించారు. అవి ఆరు చక్రాలు. సహస్రారం, అంతరాత్మల జాగరణవల్ల కలిసే సిద్ధులు. అవి ఇవి.

1) జన్మసిద్ధి : పూర్వ జన్మ స్థితి యొక్క ఆభాసము.

2) శబ్దజ్ఞాన సిద్ధి : చెవులకు వినబడే శబ్దాల వెనుక ఉన్న జ్ఞానం, ఉద్దేశ్యం.



3) శాస్త్ర సిద్ధి : శాస్త్ర వచనముల వాస్తవిక జ్ఞానం.

4) సహన శక్తి : కష్టాలను, ఆపదలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు.

5) తాపశక్తి : ఆక్రోశాల, ప్రకోపాల సహన సామర్థ్యం.

6) శాపశక్తి : వాక్సిద్ధి, శాపం, వరదానం యిచ్చే శక్తి.

7) విద్యాశక్తి : ఇతరుల నుండి నేర్చుకున్న విధంగానే, తన నుండి తానే తెలుసుకోవటం.

8) విజ్ఞాన శక్తి : విశ్వ బ్రహ్మాండంలోని రహస్యములను తెలుసుకొనే సామర్థ్యం.

శంకర భగవత్పాదులు తమ కుండలినీ స్తవనంలో భావపూరితమైన శబ్దాలతో ఈ విధంగా స్తుతించారు. నేను ఏమి తెలియని బాలుడను, నాకు కలిగినదంతా నీ అనుగ్రహమనే పాలు త్రాగటం వల్లనే".

ఇతర ధర్మాలను అనుసరించేవారు గూడా కుండలినీ శక్తిని వర్ణించారు. అందులో ముఖ్యంగా సూఫీ - భారతీయ దర్శనాలకు దగ్గరగా ఉంటుంది. దారాషికో (షాజహాన్ జ్యేష్ఠ పుత్రుడు) సూఫీ మతంలో నిష్ణాతుడు. ఉపనిషత్తులు కూడా చదివారు. పారసీ భాషలోనికి అనువదించాడు. తంత్రంలో యోగ గ్రంథాలను గూడా. ఆయన రచన "రిసాలా-ఏ-హుకుంనామా" లో కుండలినీ శక్తిని గురించి అందు మూడు కేంద్రములను దిల్-ఏ-ముద్వర్, దిల్-ఏ-సనోబరీ, దిల్-ఏ-నిలోఫరీ నామాలతో వర్ణించాడు. అవే బ్రహ్మగ్రంధి, విష్ణుగ్రంధి, రుద్రగ్రంధి. ఇవే సహస్రారం, అనాహతం, మూలాధారంగా గ్రహించాలి. షేక్ మహమ్మద్ ఇక్బాల్ తన రచన "The Development of Meta Physics in Persia" లో భారతీయ అధ్యాత్మ దర్శనాలలో ఇతర మతావలంబులు నేర్చుకోవలసిన చాలా విషయాలు ఉన్నాయన్నారు. అల్‌బరూనీ పతంజలి యోగదర్శనాన్నీ, సాంఖ్య సూత్రాలనూ 11వ శతాబ్దంలోనే అరబ్బీ భాషలోనికి అనువదించాడు.

టిబెటన్ గ్రంథాలలో మానవ శరీరంలో ప్రముఖ శక్తి కేంద్రాలు మెదడు, కంఠం, హృదయం, సోలార్‌ప్లెక్సస్, జననేంద్రియాల వద్ద ఉన్నట్లు చెప్పబడింది. గ్రీకు సాహిత్యంలో గూడా, మనుష్య శరీరంలో ఆరు శక్తి కేంద్రాలు ఉన్నట్లు వర్ణింపబడింది. యోగశాస్త్రాలలో ఏ గుప్త శక్తి కేంద్రాలను చక్రాలుగా, కమలాలుగా చెప్పారో వాటిని ముఖ్యులైన శరీర శాస్త్రజ్ఞులు, చికిత్సావిధులు వాటిని విద్యుత్ప్రవాహాల "Endocrine Glands Autonomic Ganglia" గా వర్ణించారు. జపానీ పద్ధతిలో స్థానములు, ఆకారములు క్యాసోన్ పేరుతో

పిలవబడ్డాయి. వాటి స్థానాలు గ్రంధుల, చక్రాలవద్దనే ఉన్నట్లుగా విశదమవుతుంది. సుప్రసిద్ధ మనోవైజ్ఞానికుడు బెంజిమిన్ వాకర్ తన రచన "Encyclopaedia of Esoteric Mind" లో అంతఃస్రావ గ్రంధుల నుండి వచ్చే రసధారలు, చక్రముల నుండి వెలువడే శక్తి మనుష్యుని ఉన్నతికి, పతనానికి, గుణ, కర్మ, స్వభావాలకు, వ్యక్తిత్వ నిర్మాణానికి కారణంగా చెప్పబడింది.

కుండలిని ప్రాణాగ్ని అందులో ప్రాణకుండము జననేంద్రియ మూలంలో నివురుగప్పిన నిప్పువలె నిద్రాణంగా వుంటుంది. దాన్ని ప్రజ్వలింపచేస్తే లోకాలన్నిటినీ వేధనం చేస్తూ ఏడవదియైన బ్రహ్మలోకం చేరవచ్చు. అప్పుడు దాని రూపం బ్రహ్మాగ్నిగా మారుతుంది. ప్రాణాగ్ని శరీరంలోని, మనస్సులోని, విశిష్టతలను వెలికితీసి, సోమరసాన్ని వర్షిస్తుంది దేవతలు, ఋషులు ఈ సోమరసాన్ని పానం చేస్తారు. బ్రహ్మర్షి గణాలు పరమాత్మలో ఆత్మను హవనంచేసి జీవ బ్రహ్మైక, అద్వైత స్థితిని పొందుతారు. ఈ ఆధ్యాత్మిక యజ్ఞం విస్తారపూర్వకంగా వర్ణింపబడి ఆత్మ యజ్ఞంగా పిలవబడుతున్నది.

ప్రాణాగ్ని, శరీరశక్తి యొక్క భౌతిక సామర్ధ్యాన్ని అంతరాత్మలోని దివ్య విభూతుల రూపంలో ఆకర్షిస్తుంది. అమృత రూపమైన సోమరసపానం చేస్తూ, క్షుద్రతను మహానతగా పరివర్తన చేస్తుంది.

కుండలినీ శక్తి అయితే, సహస్రారం శివుడు శివ, శక్తుల సమన్వయంతో వరదానం లభిస్తుంది. సద్బుద్ధికి అధిష్టాన దేవత గణేశుడు శక్తిపుంజ రూపం కార్తికేయుడు. సాధకుడు శరీరాన్ని వైశ్వానర మహామాయతో నిండినట్లు గమనిస్తాడు. బ్రహ్మరంధ్రంలోని దివ్యచేతనయొక్క అజస్ర అనుదానం గంగావతరణం రూపంలో ప్రత్యక్షంగా దర్శనమిస్తుంది. వీటి సమన్వయం భూలోక వాసులకు సోమరసంగా, స్వర్గంలో నివసించే వారికి అమృతంగా లభిస్తుంది. ఆధ్యాత్మ తత్వజ్ఞానములో అమృతం, సోమరసం ఒకేస్థాయికి చెందిన వస్తువులుగా భావింపబడతాయి.

మానవ మస్తిష్కంలో సహస్రారం వున్నచోట, ప్రత్యక్షంగా చూస్తే కపాలం యొక్క అస్థి సంపుటి (ఎముకల సముదాయం)లో నిండివున్న పదార్థం సామాన్యంగా కనిపించినా దాని మహిమ, గరిమ చాలా గొప్పది. అందులో పెద్దభాగం Silent or Dark Area గా పిలవబడుతున్నది. అది మెదడులో 87 నుండి 93 శాతం ఆక్రమిస్తుంది. చేతన, అచేతన మస్తిష్కములు రెండూ కలిస్తే ఎంత పరిమాణం వుంటుందో. దానికి Silent



Area (Right Parietal Cortex, Carpus Callosum, Limbic System) గా పిలవబడే భాగం, ఎన్నో రెట్లు ఎక్కువగా ఉంటుంది. దివ్యశక్తులు ఇందులో నిండి వుంటాయి. మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు చేతన, అచేతన క్షేత్రాలను పరిశోధించగలిగారు. ఈ (Super) మహాచేతన శాస్త్రజ్ఞులకు ఇప్పటికీ అందుబాటులో లేదు.

కుండలినీయోగం అసలు హఠయోగం లోనికే వస్తుంది. హఠయోగ తంత్రవిద్యకు అతి సమీపంగా వుంటుంది. దానికి కారణం మోహన, ఉచ్చాటన, వశీకరణ లాంటి విద్యలు. వాటితో ఎవరిపైనైనా ప్రయోగాలు చేయవచ్చు. హాని గూడా కలిగించవచ్చు.

ఇంగ్లండుకు సంబంధించిన Scotland Yard C.I.D. ఆఫీసరు రాబర్ట్ ఫెబియన్ ఆఫ్రికాలో వున్నపుడు, ఆయన భయంకర తాంత్రిక ప్రయోగాలను చూశాడు. వాటిలో కొన్ని ప్రాణాలు తీసేవిగూడా వున్నాయి. ఆయన రచనలో వాటిని గురించి విస్తృతంగా వర్ణించాడు.

అందువల్ల ఈ సాధనలలో కొంత సౌమ్యభాగాలు మాత్రమే ఇందులో కనిపిస్తాయి. తక్కినవి రహస్యంగా ఉంచబడ్డాయి. ఇది అపాత్రుల చేతులలోనికి పోతే అనర్థాలు కలుగుతాయి. డైనమైటుతో కొండరాళ్ళు పగులగొట్టి ఉపయోగించుకోవచ్చు. దానితోనే విద్యాలయాలను ఆసుపత్రుల భవనాలను గూడా కూల్చవచ్చు. గుహ్య విధానాలను రహస్యంగా వుంచటం ఇందుకే. అనర్థం జరగకూడదని సముద్రమంధనం కథ మనకు పురాణాలలో కనిపిస్తుంది. దేవతలు, రాక్షసులు కలిసి సముద్ర మంధనం చేస్తారు. అప్పుడు 14 అమూల్య రత్నాలు దొరుకుతాయి. ఆ రత్నాలే కుండలిని యోనిగహ్వరంలోని ద్రవంలో మునిగి తేలుతూవుంటాయి. అది కూర్మమని పిలువబడుతుంది. మంధర పర్వతంగా వెన్నెముక పనిచేస్తుంది. అందలి ఇడా, పింగళా, సుషుమ్నలు కవ్వపు తాడుగా పనిచేస్తాయి. మంధనం వల్ల శక్తి పుడుతుంది. కామక్రీడలో గూడా మధనం జరుగుతుంది. కుండలినీ యోగంలో గూడా మంధనం జరుగుతుంది. అందులో విషం, అమృతం గూడా ఉద్భవిస్తాయి. ఈ గుహ్యవిద్యని వామాచార తంత్రమార్గంలో వుపయోగిస్తే హానికలిగే ఆస్కారం గూడా వున్నది. అది విషం. ఆత్మకళ్యాణం కోసం, లోక కళ్యాణం కోసం ఉపయోగిస్తే అది అమృతం, సజ్జనులు సదుపయోగం చేస్తారు. అందువల్ల అది జననేంద్రియం వలె దాచిపెట్టి వుంచబడింది.

నిదురించే సర్పాన్ని మేలుకొలిపితే ముందు అది ఎగిరి పడుతుంది. దురపయోగం చేయడం సర్పాన్ని రెచ్చగొట్టటం వంటిది. తమాషాకోసం, ఇతరులమీద ప్రయోగం చేయటంకోసం దుర్జనులు ఆపని చేస్తారు - సాధకునిలో కామ ప్రకోపం గూడా కలుగుతుంది. ఆ వికారాన్ని అణచుకోలేక వ్యభిచారులుగా మారిపోవడం కద్దు.

హానరీ ఆంప్లే వ్రాసిన "Notes on Spiritual Physiology" లో స్త్రీ పురుషులలో కామ ప్రకోపం వెన్నెముక క్రింది భాగంలో శాక్రోకాక్సీ జియల్ రీజియన్‌లో పుడుతుందని చెప్పారు. ఆ ప్రదేశం శిథిలం కావటం, ఉత్తేజితం కావటం అనే దాని మీద కాముకత ఆధారపడి ఉంటుంది. ఈ ప్రదేశం శిథిలమైతే నపుంసకత్వం వస్తుంది. అందువల్లనే మూలాధార బంధం, శక్తి చాలినీ ముద్ర, వజ్రాసనం, పద్మాసనం మొదలైన ఆసనాలు ఈ క్షేత్రాన్ని శక్తివంతం చేసే యోగసాధనలుగా ఉపకరిస్తాయి. వీటి పలన కుండలిని ఊర్ధ్వగమనాన్ని పొందుతుంది. లేకపోతే అధోగమనం చెంది, ధాతువులు నశించి, చిన్నతనంలోనే బలహీనత కలుగుతుంది.

కుండలినీ శబ్దానికి అర్థం "చుట్ట చుట్టుకొని కూర్చోవటం" సర్పిణి చుట్ట చుట్టుకుని పడుకుని వుంటుంది. పడగ పైకి వుంటుంది. అది అగ్రభాగం. పరుగెత్తడం అది ఇక్కడినుంచే ఆరంభిస్తుంది. జాగృతంకాగానే అది బ్రహ్మరంధ్రంలోని సహస్రారంతో, మెదడులోని Grey Matter తో జాగృత కేంద్ర స్ఫులింగాల సముదాయం Reticular Activating System ద్వారా పోయి అంటుకుంటుంది. ఈ విజ్ఞానం, విధానం అంతా శివాలయాల లోని విగ్రహాల రూపంలో దర్శితమవుతుంది, కుండలినీ ఎక్కడ వున్నదో, ఆ ప్రదేశం జలమయమై ఉంటుంది. శివుని స్వరూపం కైలాస పర్వతం మాదిరి గోళాకారంగా వుంటుంది. అది పానుపట్టంలో ఉంటుంది.

జీవాత్మ గూడా చుట్టను చుట్టుకొని పడుకొని వుంటుంది. ఎన్ని వస్తువులమీద అధికారం చలాయిస్తుందో తెలియదు. వాస్తవానికి శరీరంతో గూడా తోడుండదు. అకర్మ కుకర్మలు పశ్చాత్తాపం మాత్రమే వీపు తడుతుంది.

కుండలినీ జాగరణకు ఒక తాత్పర్యం మనుష్యుడు అహంకారంతో గిరిగీసుకుని కూర్చోకూడదు. నిద్రపోతూగూడా వుండకూడదు. మెలకువతో పనిచేస్తూ, సంకీర్ణతతో, స్వార్థంతో చరించే ఇతరులను గూడా జాగృతంచేసి, సన్మార్గంలో నడిపించాలి. జాగృతమైన కుండలినీ సహస్రార కమలంలో ఆసీనుడైన సదాశివుని చేరుకోవటంకోసం పడే తపన పడాలి. అప్పుడు సాధన ఫలించి తీరుతుంది.



(16)

# నవసృజనం కోసం సాధనా పరాక్రమం

ప్రపంచంలో అప్పుడు నెలకొనివున్న పరిస్థితులను చక్కదిద్దటానికి విశ్వామిత్రుడు ఒక సమానాంతర ప్రపంచాన్ని నిర్మించడానికి, విధాతకు ధీటుగా ఆ సామర్థ్యాన్ని పొందటానికి, సూర్యుని వుద్దేశించి ప్రచండమైన తపస్సు చేసినట్లు పురాణాలలో ఒక కథ వున్నది. ఆయన సాధన సఫలం కావడంతో తన కార్యక్రమాన్ని ప్రారంభించాడు. సమానాంతరంగా ప్రపంచం వుత్పన్నం కావడంవల్ల దేవతలు ఇక్కట్లుపడి ఆయనను ప్రార్థించి, ప్రసన్నునిచేసుకుని ఆ కార్యక్రమాన్ని విరమించుకునేటట్లు చేశారు.

సమానాంతర విశ్వాన్ని నిర్మించడం కొత్తసంగతి ఏమీకాదు. అది మొదటినుంచీ వున్నదే. అది అదృశ్యంగా, అనుభూతులకు ఆవలవున్నది. ఆ శక్తిని పొంది ఆ సాహసం చేయటానికి పూనుకోకపోవటానికి కారణం, దాని వల్ల ప్రస్తుతంవున్న ప్రపంచం యొక్క పరిస్థితి (దృశ్యం) మారిపోయి గందరగోళం జరిగిపోతుందనే భయం మాత్రమే.

పరమాణువు ప్రతిద్వంద్వి యాంటీ-యాటం, పదార్థానికి ప్రతిద్వంద్వి యాంటీ-మాటర్, విశ్వమునకు ప్రతిద్వంద్వి యాంటీయూనివర్స్, దీని శక్తిని పదార్థ విజ్ఞానం అంగీకరించింది. అది శరీరం నీడవలె వెంట వెంటనే వుంటుంది. అది త్రాసులోని రెండు సిబ్బెలవలె సైకిలుకున్న రెండు చక్రాలవలె, బాలెన్సు చేస్తూ వుంటుంది. కనిపించే విశ్వమంతా గూడా చిరకాలం నుండి ఆ విధంగానే నడుస్తున్నది. అందువల్ల పదార్థంలో తన కక్ష్యలో తిరిగే, ఆ కక్ష్యను పట్టుకునే సామర్థ్యం తయారై వున్నది. చిన్నదైనా పెద్దదైనా తన గొప్ప శక్తి కేంద్రం చుట్టూ తిరుగుతూ విశ్వ వ్యవస్థయొక్క ఒక నిర్ధారింపబడిన క్రమంలో నడుస్తూ వున్నది.

నీటిలో సుడిగుండం, గాలిలో సుడిగాలి, బ్రహ్మాండం యొక్క ధృవంలో వున్న Black Hole వంటి స్థితులు కనిపిస్తాయి. దీనికి కారణం ఒక Opposite Reaction ప్రతిపక్ష శక్తి, సామాన్య ప్రవాహంలో, నిరోధం కలుగజేస్తూ, ఆశ్చర్యజనకమైన ఈ దృశ్యాలను ప్రకటింప చేస్తుంది. లేకపోతే సామాన్య ప్రవాహంలో ఈ దృశ్యాలు కనిపించవలసిన అగత్యం లేదు. జలపాతంలో నీరు పైనుండి క్రిందికి దూకుతూ వున్నపుడు గూడా సుడిగుండాలు కలుగుతూ వుంటాయి.

అదే విధంగా, సాఫీగా వున్నదాన్ని ఉల్టా చేస్తే లెక్క లేనన్ని విచిత్రాలు జరుగుతాయి. తుఫానులో ఎంత శక్తి వుంటుంది? అది పెద్ద పెద్ద ఇళ్ళను, ద్వీపాలను, రాతి దిబ్బల్ని (గుట్టల్ని), పైకి ఎగరేసుకుపోతుంది. నదిలో సుడిగుండాల వద్ద పెద్ద నావలు గూడా మునిగిపోతాయి. సముద్రంలో అయితే పెద్ద పెద్ద స్టీమర్లు అతలాకుతలం అయిపోతాయి. బెర్ముడా ట్రయాంగిల్ వంటి Black Hole లో విమానాలు, ఓడలు అదృశ్యమైపోతున్నాయి.

పృథ్వి యొక్క గురుత్వాకర్షణ శక్తి, ఆయస్కాంత శక్తి, అది తిరగటంవల్ల, తన స్వయంశక్తి వల్ల కలగటంలేదు. పృథ్వికి సమానమైన ఇంకొక పిండం Anti World (ప్రతి విశ్వము) తిరుగుతూ వుంటుందనీ, వాటి రెండింటివల్ల రెండు శక్తులు వినిర్మితమవుతాయనీ, అవి తిరుగుతూ వుంటే, వాటిపైన ఒక రక్షక ఛత్రం (గొడుగు) పట్టివుండటం వల్ల అంతరిక్షం నుండి వచ్చే వికిరణము, ఉల్కలు భూమిని తాకకుండా రక్షణ కలుగుతున్నదనీ పరిశోధనలవల్ల తెలుతున్నది.

ఈ ప్రతిద్వంద్వ శక్తి నీడవలె వుంటుంది. లేదా చిత్తుగా ఆ ప్రతివిశ్వం- Anti Universe ముందుకు వస్తే, దృశ్యజగత్తు వెనక్కి పోతే, అంతా కొత్తగా మారిపోతుంది. కొత్త పదార్థం, కొత్త ప్రాణులు, కొత్త మనుష్యులు పుట్టుకువస్తారు. నడక, స్వభావం పూర్తిగా మారి పోతాయి. ఇది సంభవమేనా అంటే, విశ్వసనీయమైన సత్యం, మనుష్యుని మించింది ఏదీ లేదు. భగవంతుడు మనిషిని తయారుచేశాడు. మనిషి భగవంతుని తయారుచేశాడనేదీ సత్యమే. ఇతర ప్రాణులలో, ఏదీ భగవంతుని శక్తిని గ్రహించలేదు. మనిషి తెలుసుకున్నాడు. మనుష్యుడు భగవంతునికి యువరాజు. వ్యాసమహర్షి చెప్పినట్లు విశ్వంలో మనుష్యుని మించిన గొప్ప వస్తువు లేదు. అది అక్షర సత్యం. భూమి తరచుగా తన Axis ని మార్చుకుంటుంది. ఎవరైనా మనిషి అక్కడికి వెళ్ళి గట్టిగా దెబ్బకొట్టి మారిస్తే, భూమిని తన కక్ష్యను మార్చుకుంటుంది. అప్పుడు ప్రస్తుతం వున్న సంవత్సరానికి



365 రోజులూ, రోజుకు 24 గంటలూ వుండక మార్పు వస్తుంది. ఉష్ణోగ్రత కూడా మారుతుంది. ప్రకృతి అంతా మారి పోతుంది.

ఒక మనిషి స్థూలశరీరశక్తి ఇంతపని చేయగలిగితే అతని చేతన దానికి ఎన్నో రెట్లు శక్తివంతమైనది. తన శక్తినంతా కూడగట్టుకొని, ఒక దెబ్బ వేస్తే, స్థితిలో ఎంతటి మార్పు వస్తుందో, చెప్పటానికి భాష చాలదు.

నేటి భూమండలంలో నెలకొనివున్న విపత్తులలో పరివర్తన తీసుకురావటం మాట కాదు. పరిస్థితులలో మార్పు తేవాలి. ఆ పరిస్థితులలో ఎలా మార్పు తేవాలి? ఈ ప్రశ్నను లోతుగా ఆలోచిస్తే ఘటనాక్రమాన్ని విశ్లేషణ చేయటం వ్యర్థం. పరిస్థితుల నిర్మాత మన:స్థితి మనస్సు ఆకాంక్షలవల్ల ప్రభావితమౌతుంది. ఆకాంక్షలు పనిచేయటానికి ప్రోత్సహిస్తుంది. క్రియలు గుమిగూడి, పరిస్థితులు తయారవుతాయి. మనస్సే పరిస్థితుల నిర్మాత-విధాత గూడా.

అందువలన నేటి పరిస్థితులను చక్కబడచాలంటే, ముందు మానవజాతి ఆలోచనా విధానాన్ని మార్పుచేయాలి. దానికి భౌతికమార్గం, ప్రచారం, ప్రశిక్షణ నామమాత్రంగానే వుంటుంది. ఆ ఉపాయం గట్టిది కాదు. బోలుగా వుంటుంది. నీతి, ధర్మం, దేశభక్తి, కర్తవ్యం, సంస్కృతి మొదలైనవాటిని ప్రచారం చేసేవారు వారి నిజజీవితంలో దానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు. ఆలోచించగా, మానసిక శిక్షణ సగంలో ఆగిపోయి వున్నది. ఇందులో ఇంకో మడత వుంటే అది వ్యక్తిత్వం యొక్క వాస్తవిక నిర్మాణం. దొంగల్ని పట్టుకోవడానికి నియమించబడ్డవాడు దొంగతనం చేస్తుంటే, జ్ఞానం మాత్రమే వుండటంవల్ల సరిపోదని అర్థమవుతుంది. ఆలోచనలో మార్పుతేవాలంటే, కేంద్రాన్ని పట్టుకుని మార్పుచేయాలి. ఆ కేంద్రమే అంత:కరణ. దాన్నే అంతరాత్మ అని పిలుస్తాం. మహాపురుషుల శరీరం, వారు చేసిన సాధనలో గొప్పతనం లేదు. గొప్పతనమంతా వారి అంత:కరణలోనే వున్నది. అది ఎంతో ఉన్నత స్థాయిలో వుంటుంది. అంత:కరణను సమున్నతంచేసి, మార్చి, చక్కదిద్దగలిగితే, యుగపరివర్తన జరిగి తీరుతుంది.

ఒకరిద్దరిని మార్పు చేయాలంటే, ప్రలోభం చూపి, దబాయించి, పరామర్శ చేసి, కూటనీతి వుపయోగించి, మనదారికి తీసుకురావచ్చు. కాని 500 కోట్ల మంది వ్యక్తుల భాగ్యాన్ని నిర్మించటం, అనేక భాషలు మాట్లాడే అనేక వాతావరణాలలో వుండే అనేక పరిస్థితుల చక్రవలయంలో బంధింపబడ్డ, అనేక సంస్కారాలతో కట్టబడిన, అనేక పరంపరల

అభ్యాసం చేసే వారిని గురించిన ప్రశ్న! వారి మాన్యతలో ఉన్నత సంస్కారాలను ఆరోపించి, ఆదర్శాలను అవలంబింపజేసే కార్యక్రమంలో మునిగిపోవాలి. అది ఎంత కష్టమైనా సరే.

అటువంటి గొప్ప ప్రయోజనం కోసం, మానవశక్తి చాలదు. దైవీశక్తి అవసరం. అంతరాత్మలో మార్పు తీసుకురావటం అసాధారణమైన విషయం. ఇదే నిజానికి యుగపరివర్తనకు శిలాన్యాసం వంటిది. పరిస్థితులు బాహ్య ఉపచారాలవల్ల, ఉపాయాలవల్ల, ప్రయత్నంవల్ల అదుపులోనికి రావు అంతరాత్మలో మంధనం జరిపి, పరివర్తన తీసుకురావటం ఎంత కష్టమో, ఎంత జటిలమో, అది ఊహకు అందని విషయం. కాని భగవంతుడు తల్చుకుంటే అసంభవం అనేది లేదు. ఆయన కలియుగాన్ని, సత్య యుగంగా మార్చగలడు. త్రేతాయుగంలో ధర్మ సంస్థాపన చేశాడు. రావణుడు, వృత్రాసురుడు ఆయన చేతిలో మసియైపోయారు. సుదాముడు, విభీషణుడు, సుగ్రీవుడు విపన్నత వదలి సంపన్నులైనారు. ఓడిపోయిన దేవతలను మహాప్రళయ గర్తంలో ముంచి, నూతనసృష్టిని ప్రారంభించాడు. మానవోచితమైన విచారధారకు మానవ వర్చస్సుయొక్క గరిమకు పునర్జీవితాన్ని ప్రసాదించటానికి, అంత:కరణలో భారీస్థాయిలో మార్పు తీసుకురావటం ఆయన తల్చుకుంటే అసంభవం కాదు. ఎవని పరాక్రమం వల్ల గ్రహతారకలు ఆకాశంలో నియమిత రీతిలో సంచరిస్తున్నాయో అవి తలచుకుంటే ఆశ్చర్యచకితులు కాకతప్పదు అందువల్ల మానవునిలో ఆస్తిక పరివర్తన ఆయనకు బాలక్రీడ వంటిది.

నేడు మూర్ఖులకు సమస్యలు లేవు. వారు రాత్రంతా నిద్దురపోతారు. పగలల్లా పనిచేస్తారు. అనుకూలంగా వుంటే హర్షిస్తారు. ప్రతికూలత ఎదురైతే బాధపడతారు. పుట్టినదగ్గర నుండి మరణించేవరకూ, అదే ఇంట్లో ఉంటూ, అదే బంధుమిత్రులతో మల్లగుల్లాలుపడుతూ, గడుపుతారు. కాని కూపస్త మండూకాల మాదిరి రేపటి సంగతి ఆలోచించేది లేదు. కాస్త కళ్ళజోడు పెట్టుకునిచూస్తే ప్రపంచమంతా ఏ విధంగా సమస్యల వలయంలో చుట్టుముట్టబడిందీ కనిపిస్తుంది.

నేటి పరిస్థితులనుబట్టి ప్రతివారూ, ఏదో చిహ్నపూజ రూపంలో కొద్దిగా పూజా, పునస్కారాలు చేసినంతమాత్రాన సమాధానానికి ఆద్యంతాలు కనిపించవు. వాతావరణ కాలుష్యాన్ని నిరోధించేదెలా? అణుయుద్ధ ప్రమాదాన్ని నివారించేదెలా? పెరిగిపోతున్న



రేడియేషన్‌ను అడ్డగించేదెలా? పెరిగిపోతున్న జనసంఖ్యను అరికట్టేదెలా? పురుషుల నందరినీ ఒక ద్వీపంలో, స్త్రీలందరనూ ఒక ద్వీపంలో ఉంచేదెలా? పిల్లలు పుట్టటంవల్ల విశ్వమంతా సర్వ నాశనం కావటానికి దారి తీస్తున్నదని స్త్రీ పురుషులకు తెలియజెప్పేదెలా? అన్న పానాలకు కరువు వస్తుందని వారికి తెలిసేదెలా? జనాభాకు తగ్గట్లుగా ఖనిజ సంపద ఏదీ? ఎక్కడ వెదకి తేవాలి? అన్నం ఎలా పెట్టాలి? జీవితం జీవించే కళను నేర్పే అధ్యాపకులేరీ? సమాజంపట్ల కర్తవ్య నిరతిని పెంపొందించేదెలా? మందులతో పనిలేకుండా, ప్రకృతి నియమాలను అనుసరించి, రోగాలను తనంత తానే నయంచేసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేలా చేసే ఆసుపత్రులేవి? అటువంటి సమాజ వ్యవస్థను ఎవరు తయారు చేస్తారు? అందరూ కలిసి బ్రతికే రోజు ఎప్పుడు వస్తుంది?

ఈ తల్లక్రిందుల ప్రపంచాన్ని సరిగా నిలబెట్టటానికి మానవశక్తిచాలదు. దైవశక్తి కావాలి దీన్ని ఏవిధంగా జాగృతంచేసి, ఏకీకృతం చెయ్యాలి? దాన్ని భూలోకవాసుల వెనుక ఎలా సమీకరించాలి? అది చాలా క్లిష్ట సమస్య. అన్నిటికన్న పెద్ద సమస్య, సమర్థులైన వారి ఆలోచనా ధోరణి దిశ మార్చటం. ధనవంతులుగానీ, పరిపాలకులు గానీ, అందరూ పెడత్రోవనే పట్టివున్నారు. దేశ శ్రేయస్సును గురించి కబుర్లు చెప్పేవారే గాని, ఆచరించేవారులేరు. స్వార్థం వదలి పరమార్థం కోసం పాకులాడేవారే లేరు. వీరందరూ విధ్వంసం చేయడంలో తమకున్న సామర్థ్యాన్ని, నవ సృజనం కోసం ప్రయత్నిస్తే, స్వార్థంవదలి పరమార్థంకొరకు ప్రయత్నిస్తే ప్రపంచ వాతావరణంలో శాంతి, సౌఖ్యాలు నటనమాడుతాయి. యుగ పరివర్తన జరిగి తీరుతుంది.

ఆధ్యాత్మిక విజ్ఞానం చెప్పేదాన్ని బట్టి దీనికి ఒకే ఒక మార్గం, కఠోరతపశ్చర్య. తపోబలంతోనే బ్రహ్మ సృష్టిని చేయగలిగాడు. భగీరథుడు దివిజగంగను భువికి దింపగలిగాడు. వృత్రాసురుని దుండగాలను సహించలేక దేవతలు త్రాహి-త్రాహి అని ఆక్రందనలు చేస్తుంటే, వారి ప్రాణాలను కాపాడటానికి దధీచి మహర్షి తన ప్రాణాలను త్యాగంచేసి, తపస్సువల్ల అపరిమిత శక్తివంతమైన తన వెన్నెముకను దానంచేస్తే, దాన్ని వజ్రాయుధంగా తయారుచేసి ఇంద్రుడు వృత్రాసుర సంహారం చేయగలిగాడు. పరశురాముడు తపోబలంతో ఇరవై యొక్క సార్లు ధరామండలంలో అనాచారాలపై దండెత్తి నాశనం చేయగలిగాడు. దయానంద మహర్షి తన సమకాలీనుల కపట నాటకాల ఆటకట్టించాడు.

నేడు పరివర్తన జరగాలంటే, తపశ్చర్యవల్లనే సాధ్యం. సమిష్టిగత సంకల్పశక్తి, క్రియాశక్తి సమన్వయం కాగా, బలిష్టమయిన వ్యక్తిత్వం యొక్క సామర్థ్యం, కోరికలు నెరవేరటం, అనేవాటిని ఆకర్షించి దగ్గరకు లాక్కోవడం సహజం. మానవీశక్తి కన్న అనేక రకాలుగా కుండలినీశక్తి చాలా గొప్పది. జననేంద్రియ మూలమైన, మూలాధారంలో అది నివశిస్తూ ధారణ శక్తి వలెనే వంశ వృద్ధినిగూడా చేస్తూవుంటుంది. బిందుమాత్రమైన ఒక అత్యల్పశక్తి నూతన మానవుని సృష్టించి, శక్తినివ్వగలగడం ఆశ్చర్యకరమైన విషయం. ఇది శరీర పరికరంగానే ఇంతకాలం నిలిచిపోవడం జరుగుతున్నది.

ఏనాడు ఈ శక్తి, సాధనద్వారా బ్రహ్మాండవ్యాప్తం చేయబడుతుందో ఆనాడు గణింప నలవికాని మనుష్యుల మన:స్థితిలో మార్పు తీసుకువస్తుంది యుగాన్ని మారుస్తుంది. విశ్వామిత్రుని మాదిరిగా నూతన సృష్టి చేస్తుంది. కుండలినీ ప్రాణవిద్యుత్తు, మనుష్యుల Genes గుణసూత్రాన్నే బద్దలుకొట్టి వాటిలో మార్పులు తీసుకురాగలదని ఇతిహాసాలు రుజువుచేస్తున్నాయి. పులస్త్యబ్రహ్మ అంతటి వాని కుమారులందరూ రావణ పరివారం (కుటుంబం)గా దైత్యులైనారు. వాల్మీకి మహర్షి రాక్షస దంపతులకు జన్మించినప్పటికీ, పుట్టిన వాతావరణాన్ని విడచి, మత్రిపాలు త్రాగి, పెరిగి, పెద్దవాడై ఋషి ప్రకృతిని పొందగలిగాడు. త్రేతాయుగంలో ఋష్యమూక పర్వతం వద్ద నివసించే వానరులందరూ, వారికి గల పశుప్రవృత్తిని వదలి, శ్రేష్టులైన మనుస్యులవలె ఆలోచించే, ప్రవర్తించే స్థితికి రాగలిగారు. అటువంటి సంఘటనలు జరిగినప్పుడు, ప్రాణశక్తి యొక్క ఒకానొక సామర్థ్యం దెబ్బకొట్టే పని చేసింది. అటువంటి సంఘటనలవల్లనే యుగపరివర్తన అనేది సాధ్యపడుతుందనే విశ్వాసం కలుగుతుంది. ఈశ్వరుడు ప్రాణులను సృష్టి చేశాడు. దాంతోపాటు తన యువరాజైన మనుష్యునిలో కుండలినీ శక్తి రూపంలో, ఒక విలక్షణమైన శక్తి భాండాగారాన్ని నింపాడు. అది వ్యక్తి విశేషం మాత్రమేగాక, సమిష్టిగత, సమూహం యొక్క ప్రకృతిలో గూడా ఆశాతీతమైన పరివర్తన తీసుకురాగలదు. దేవాత్మయైన భారతదేశం యొక్క కుండలినీ జాగరణ సాధన నిమిత్తం మొదట్లో ఒకే వ్యక్తి నడుంకట్టి పూర్తిచేసినప్పటికిన్నీ, అందరికి భాగస్వామ్యం ఉన్నది. ఈ శక్తి జాగరణవల్ల యుగపరివ్తన సంభవం.



## 17

# భారతవర్ష కుండలినీ పరివర్తన ప్రక్రియ

కుండలిని సవిత యొక్క సూక్ష్మ శక్తి. అంతటా వ్యాపించి ఉన్నప్పటికిన్నీ అనుష్ఠానమూ, ఆహ్వానమూ చేసేచోట మాత్రమే కనిపిస్తుంది. గాని అన్ని చోట్లా కనిపించదు. సవితారూపమైన మహాశక్తి యొక్క సామాన్య స్థూల వినియోగం మనం వేడిద్వారా, వెలుగుద్వారా అనుభవిస్తున్నాం అసామాన్య, సూక్ష్మ వినియోగం జీవన నిర్మాణం రూపంలో వున్నది బ్రహ్మాండమంతటా వ్యాపించివున్న ఈ సవితాశక్తి, బీజరూపంలో మానవ శరీరంలో నిక్షిప్తమైవున్నది. ఏడు చక్రాలూ, ఏడు ధాతువులు, ఏడు జిహ్వాలు, ఏడు గంగలు, ఏడు భువనాలు, ఏడు అశ్వాలూ, ఏడు గుర్రాలుగా తెలుసుకోవాలి. వీటి సహాయంతో సృష్టియొక్క ఉత్పాదన, అభివర్ధన, పరివర్తనక్రమం నడుస్తున్నది.

మనకు తెలిసినదాన్నిబట్టి సాధన, ఉత్పాదనలతో వ్యక్తి విశేషంలో కుండలినీ జాగరణ జరుగుతుంది. అతడు తన మనోబలం, ప్రాణబలం సహాయంతో ఆపని చేయగలడు. శరీరబలంతో, శాస్త్రాలు బట్టీపట్టటంతో ఆపని జరగదు. మానవ శరీరంలో దాగియున్న అగణిత బీజసూత్రం వికసితం కావటంతో అతనిలో అసాధారణమైన శక్తి వికసిస్తుంది. వారు శాపాన్నీ, వరదాన్ని గూడా ఇవ్వగలరు. సృజనం, నాశనం రెంటినీ చేయటంలో వారికి దేవదానవులు గూడా వారి పరాక్రమంతో సాటిరారు. వారు చేసేది అద్భుతముగా, ఆశ్చర్యజనకంగా, అలౌకింగా వుంటుంది.

ఇది వ్యక్తిగత సాఫల్యం విషయం. మామూలుగా మనిషి స్వార్థంతో నిండి ఉంటాడు. అతడు తన వైభవం విలాసాలు, పరాక్రమం, కీర్తి, ప్రతిష్టల గురించి మాత్రమే ఆలోచిస్తాడు.

స్వర్గం, ముక్తిగూడా స్వార్థంలో భాగమే. శాప, వరదానాలు ఇవ్వడంతో ఆత్మతృప్తి కలుగుతుంది. వీని వలన భయపడ్డవారు, లబ్ధి పొందినవారూ వారికి కొంత సమర్పించుకుంటారు గూడా! ఈ విధంగా మామూలుగా కుండలినీ జాగరణ గూడా వ్యక్తిగత ప్రయోజనాలకే ఉపయోగింపబడుతోంది.

సమన్వితి జాగరణ, ఆత్మికకు సంబంధించిన ఒక ఉన్నతశ్రేణికి చెందిన ప్రయోగం ఇందులో సాధకుడు "తన" అనే పరిమితిని దాటి పోతాడు. అతడు ఏది ఆలోచించినా, ఏమి చేసినా అందులో విశ్వవ్యవస్థను సమున్నతంగా, శ్రేష్ఠంగా జేయాలనే ఏకైక లక్ష్యం కనిపిస్తుంది. అతడు ఆత్మ వత్సర్వభూతేషు, వసుధైక కుటుంబకం అనే ఆదర్శాలను జీర్ణం చేసుకుని ఉంటాడు. అతని కోరికలు, కార్యక్రమాలు విశ్వకళ్యాణం వరకే పరిమితమై వుంటాయి. తనదనేది ఏదీ వుండదు. ద్వైతాన్ని, అద్వైతంలో విసర్జిస్తాడు. తుచ్ఛతను మహత్తులో కలిపివేస్తాడు. కామనను భావనగా మార్చుకుంటాడు. చింతన, కర్తవ్యం విరాట్పురుషునికి సమర్పిస్తాడు. అతని అభిరుచి విశ్వవాటికతో పూలు పూయించి, పండ్లు పండించటంలో నిమగ్నమై ఉంటుంది.

దేవర్షి నారదుడు వైకుంఠం పోయి, విష్ణుమూర్తిని ఒకే ఒక ప్రశ్న అడుగుతూ వుంటాడు. విశ్వముయొక్క అస్తవ్యస్త పరిస్థితి చక్కదిద్దే దెలాగని, ఋషుల ఆకాంక్ష ఎప్పుడు ఒక్కటే. కామమే దు:ఖతప్తానాం ప్రాణినాంఆర్తి నాశనం అని. దు:ఖంలో కాలిపోతున్న ప్రాణుల ఆర్తి ఏ విధంగా నశిస్తుందీ అని. ఉదారమైన చిత్తంగల వారి యోగము తపస్సు అంతా ఈ ప్రయోజనం కోసమే. క్షుద్రత ఎంతగానో పాతబడిన విషయం. క్రిందటి అంధకార యుగంలో గూడా, మనుష్యుడు స్వార్థంతో నిండి ఉన్నాడు. ఆత్మికీసాధనలు, ఉపలబ్ధి, ఈ దుర్దినాలలో వ్యక్తి విశేషం యొక్క కోరికలను తీర్చుకోవటంతోనే సరిపోయింది. నేడు సిద్ధపురుషుల క్షేత్రంలో మనోకామనలను తీర్చుకోవటం మాత్రమేనని సంకీర్ణ సారప్వర్థ రూపంలో కార్యాన్వితం కావటం చూస్తూనే వున్నాం. కాని అందరూ అటువంటివారేనని భావించకండి. పరమార్థం, లోకకళ్యాణం అనేవి ఇప్పటికీ కనీసం భాషలోనైనా జీవించే వున్నాయి. ఈనాడు గూడా వాటి సనాతన అస్తిత్వాన్ని చాటుతూనే వున్నాయి.

గత మూడు సంవత్సరాల కాలంలో (1985-87) శాంతికుంజంలో (సప్త సరోవర్, హరిద్వార్) నడుస్తున్న పరిస్థితుల్ని గమనిస్తే అందులో, విశ్వంయొక్క లేదా, కనీసం భారత వర్షంయొక్క కుండలినీ జాగరణ అనే విశిష్ట సాధన జరుగుతున్నట్లు తెలుస్తుంది.



అగ్ని యొక్క తేజస్సు సమీపంలో ఎక్కువగా అనుభవమవుతుంది. దూరం ఎక్కువైన కొద్దీ వేడి తగ్గిపోతుంది. ఈ విధంగానే, హిమాలయాలలోని, పురాతన ఋషి ఊర్జను తిరిగి జాగృతంచేసే ప్రక్రియ హరిద్వార్‌లోని సప్తధారాక్షేత్రంలో నిర్వహించబడుతున్నది. దాని ప్రభావం దేశంలో, సామీప్యం దృష్టిలో, అధికంగా, త్వరగా కనపబడుతుంది. దూరం పెరగటంవల్ల ప్రపంచములోని ఇతర దేశాలలో కొంచెం ఆలస్యంగా కనిపిస్తుంది. అరుణోదయం ముందు నీటిలో కనిపిస్తుంది. సూర్యకిరణాలు పర్వతాలపైనా, చెట్లపై కొమ్మలమీదా దర్శనమిస్తాయి. తరువాత ప్రకాశం క్రమక్రమంగా అధికంగా వ్యాపిస్తుంది. ఆకాశమంతటా నిండుతుంది. పర్వత శిఖరాలనుండి క్రిందికి దూకుతుంది. భూమి అంతటా విస్తరిస్తుంది. సరిగ్గా అదే విధంగా మహాప్రజ్ఞ ఈ మూడు సంవత్సరాలుగా జాలువారి, కుండలినిని జాగృతం చేసింది, దాని ప్రకాశం ముందుగా ఈ దేవభూమి మీద ఉదయించింది. నిదానంగా ఈ విశ్వమంతటా వ్యాపిస్తుంది. దాని ప్రభావంవల్ల జరిగే మార్పులు విభిన్న క్షేత్రాలలో విభిన్న రీతులలో దృష్టిగోచరం కానున్నది. ఇది సంభావన కాదు సునిశ్చితమైన విషయం. దేశం యొక్క సమస్త విశ్వం యొక్క కుండలినీ జాగరణ పూర్వకాలంలో విశ్వామిత్రునిచేత సుసంపన్నం చేయబడింది. అప్పుడు గూడా వసుంధరకు కాయకల్పం జరిగింది. పరిస్థితులలో అమూలాగ్రంగా పరివర్తన జరిగింది. ఇప్పుడుగూడా అదే జరుగుతున్నది. సర్కారువారు ఎంతో ధనం ఖర్చుచేసి గంగాజలం పరిశుద్ధం చేస్తున్నారు. గోవర్ధన పర్వతం యొక్క మానస గంగలో కూడా ఈ కాలంలోనే మురికి పూర్తిగా తీసివేయడుతుంది. కొత్తనీరుతో నింపబడుతుంది. ఈ విధంగానే విశ్వ వాతావరణంలో వ్యాపించివున్న అవాంఛనీయ ధోరణులు పరిమార్జనం చేయబడే సమయం ఇదే. ప్రస్తుతం జరిగే కుండలినీ జాగరణ యొక్క ప్రయోజనం వ్యక్తికోసం కాదు. విశ్వంయొక్క ఆదర్శవాదిత్వానికి ప్రాతిపదిక శక్తివంతం చేయబడుతున్నది. అవినీతి మూఢాచారాలు, అంధ విశ్వాసాలూ, అవాంఛనీయ దోరణులు అరికట్టబడాలి. పరివర్తన ఏ క్రమంలో జరుగుతుంది అంటే, ప్రస్తుతం తీవ్రంగా వ్యాపించివున్న జడత్వాన్ని తొలగించాలి ఇందుకు విశ్రాంతిగా ఉండటం కుదరదు. కొన్ని కష్టాలు తప్పవు.

పిల్లవాడిని ఎత్తుకోవాలంటే, తల్లి ముందు ప్రసవవేదన అనుభవించక తప్పదు. ప్రసవానంతరం అంతటా రక్తం దుర్వాసన ఉంటుంది. దాన్ని తుడిచి, బాగుచేసి ధూపం వేయాలి. కురుపును తీసివేయాలంటే ఆపరేషన్ చేయాలి. అప్పుడు లోపలిచీము బయటికి వస్తుంది. హెూమియోపతి మందు వాడినప్పుడు మందు లోపల అణగివున్న వ్యాధి

లక్షణాలు బయటికి వస్తాయి. తరువాత రోగం తగ్గిపోతుంది. పక్కా ఇల్లు కట్టాలంటే ముందు పునాదులు త్రవ్వాలి. వస్త్రమునకు రంగు వేయాలంటే దాన్ని ముందు తెల్లగా ఉతకాలి. అదే విధమైన పరిస్థితులు దేశ కుండలిని, విశ్వ కుండలిని జాగ్రుతమయ్యేటప్పుడు కలుగుతాయి. వికారాలు, విద్వేషం, వంచన, అనాచారం, దురాలోచన, విద్రోహం పెచ్చు పెరిగి పోయాయి. వాటిని బయటికి నెట్టి వేయలేకపోతే బాగు చేయటం కుదురదు. నవ నిర్మాణానికి శంఖుస్థాపన చేయడానికి వీలు కలగదు. ఇది కుండలు చేసేముందు కుమ్మరి మట్టిని నీటితో తడిపి పిసికి, కాళ్ళతో త్రొక్కి, పదునుజేయటం వంటిది. ఆ మట్టితో కుండలు తయారుచేసిన తరువాత వాటిని ఆవంలో వేసి బాగా కాల్చాలి. నవయుగ నిర్మాణంలో గూడా, ఇదేవిధమైన ప్రక్రియ పరివర్తన విధి వ్యవస్థ ద్వారా చేయబడుతుంది. ఇప్పుడు జరిగే ఉపద్రవకరమైన సంఘటనలను చూచి, భయపడవలసిన అవసరం లేదు.

వైద్యులు అమూల్యమైన ఔషధాలను తయారుచేసేటప్పుడు మూలికలరసాలు తీసి, వాటిని ఇతర ద్రవ్యాలను అగ్నిలో పుతం పెట్టాలి. ఉజ్జ్వల భవిష్యత్తు రావటానికి ముందు ఇది ప్రథమ చరణం. వృక్షం పెరగటానికి ముందు విత్తనం గూడా ప్రసవ వేదన పడుతుంది. తరువాత మొలకెత్తి మహావృక్షమై పుష్పించి, ఫలిస్తుంది. ప్రస్తుతం నెలకొనివున్న ప్రపంచ వ్యవస్థను గూడా, ప్రాచీనమైన మూసను ఉపయోగించి తయారుచేయాలి. ఇందులో జరిగే నూతన కాయకల్ప చికిత్సను గమనిస్తే మానవ గరిమ, విశ్వము యొక్క సుసంస్కృతీ సమృద్ధి దృష్టి గోచరమవుతాయి.

వర్షాకాలంలో మొదట్లో ఎక్కడ చూచినా బురద ఉంటుంది. గాలి వానలో పూరిపాకల కప్పులు పైకెగిరిపోతాయి. ఇళ్ళు కూలిపోతాయి. కాని కొన్ని దినాలలో ఎండిపోయిన చెఱువులన్నీ నీటితో నిండుతాయి. మరు భూములలో చైతన్యం కలిగి, ఎక్కడ చూచినా పైరు పచ్చదనం కనిపిస్తుంది. ఎప్పుడు 21వ శతాబ్దం వస్తుందో, అప్పుడు సృజనము యొక్క అభ్యుదయము యొక్క వికాసం అతివేగం జరగటం దృష్టి గోచరమవుతుంది. మిగిలిన 20వ శతాబ్దమంతా కలహ, కల్లోలాలతో దద్దరిల్లిపోతుంది. గాలివాన కురిసి వెలిసిన తర్వాత నెలకొనే ప్రశాంతత వలె తరువాత అంతా శాంతి, సౌఖ్యాలే కనిపిస్తాయి.

ప్రపంచంలో మనుగడ సాగించే మనిషి కర్మ చేస్తాడు. దానికి ప్రతిక్రియ, పరిణతి ముందు ముందు కనిపిస్తుంది. దేవతల విధానం ఇందుకు భిన్నంగా ఉంటుంది. అందులో ముందుగా వాతావరణం తయారవుతుంది. దాని నుండి వ్యక్తులు, ప్రాణులు ప్రభావితం



కావటం జరుగుతుంది. ఋతుచక్రం అటువంటిదే. చలి, వేడి, వర్షం తమ తమ కాలాలలో వాతావరణం తగువిధంగా తయారు చేస్తాయి. శిశిరంలో చెట్లు ఆకులను రాలుస్తాయి. వసంతంలో కొత్త చిగుళ్ళు తొడుగుతాయి. యుగపరివర్తనగూడా ఋతు పరివర్తనవలె దైవీకార్యమేగాని, మానుషీ ప్రక్రియ కాదు. అందులో అదృశ్య వాతావరణం ప్రధాన భూమికను నిర్వర్తిస్తుంది.

విశ్వం యొక్క దేశంయొక్క కుండలిని జాగృతమయ్యేటప్పుడు, జడపదార్థాలు, జీవధారలు, మనుష్యులు, పరస్థితులు, అన్నీ ప్రభావితమవుతాయి. భూమిలో సారం పెరుగుతుంది. ఖనిజాలు ఎక్కువగా వెలికి తీయబడతాయి. పుష్కలంగా దొరుకుతాయి. అవసరమైనదానికంటే ఎక్కువగా ధాతువులు లభిస్తాయి. ఖనిజ తైలాలకు లోటుండదు. రసాయనాలు విశేషంగా దొరుకుతాయి. వృక్ష, వనస్పతులు పెంపకానికి మనిషి పెద్దగా శ్రమపడవలసిన అవసరం ఉండదు. ప్రకృతి సహకారంతోనే అవన్నీ పెరిగి పెద్దవవుతాయి. జలాశయాలలో నీటికి లోటుండదు. వనౌషధులు ప్రాచీన కాలంలోవలె శక్తిపంతమవుతాయి. చికిత్సకు ఖర్చు ఉండదు. ఉపయోగకరమైన ప్రాణుల సంఖ్య పెరిగి, దీర్ఘకాలం జీవిస్తాయి. హాని కారక ప్రాణుల వంశవృద్ధి నిరోధించబడుతుంది. ఎక్కడో అరుదుగా కనిపిస్తాయి. జల, వాయువులలో పోషకశక్తి పెరుగుతుంది. కాలుష్యం నివారించబడుతుంది. మాలిన్యం నశించి, పరిశుభ్రత పెరుగుతుంది. ప్రకృతి వైపరీత్యాలు ఎక్కడో కదాచిత్తుగా కనిపిస్తాయి. వరదలు, కరువు, కాటకాలు, అకాల వర్షాలు, అంటువ్యాధులు, భూకంపాలు, అగ్నిపర్వత ప్రజ్వలన విస్ఫోటం, ప్రకృతి అనుకూలించటంవల్ల ఎక్కడా కనిపించవు.

మనుష్యుని ఆకృతి ఇప్పటి మాదిరిగానే ఉంటుంది. రానున్న శతాబ్దిలో అతని ప్రకృతిలో అసాధారణమైన మార్పు వస్తుంది. దుర్వ్యసనాలు ఎవరికి నచ్చవు. దొంగతనాలు, దోపిడీలు, దౌర్జన్యం, మోసం, కపటం ఎక్కడా కనిపించవు. వాటి అవసరం కూడా ఉండదు. గుణ. కర్మ, స్వభావాలలో మంచితనం పెరుగుతుంది.

ప్రజలు ఆత్మవిశ్వాసం, స్వావలంబనకలిగి పురుషార్థపరాయణులుగా వుంటారు. దారిద్ర్యం, అభావం ఉండదు. మనుష్యునిలో శ్రమశీలత, బుద్ధి చాతుర్యం, పని ప్రారంభించేటప్పుడే ఉచితానుచితాలు ఆలోచించటం ఎక్కువగా ఉండటంతో, లోటు అనేది ఎందుకుంటుంది? ఔదార్యం పెరిగి అందరూ కష్టసుఖాలలో పాలుపంచుకునే ప్రవృత్తి పెరుగుతుంది. క్రోధం, ఆవేశం, ప్రతీకారం మచ్చుకు కూడా కనిపించవు.

వ్యక్తిగత స్వార్థం పెరిగి, సామూహిక స్వార్థంగామారి సామ్రాజ్యవాదం, దోపిడీ, దురాక్రమణలు, జాతి వైషమ్యాలు హత్యలు మానభంగాలు నేటి సమాజంలో పెచ్చుపెరిగిపోయి ఉన్నాయి. అందువల్ల యుద్ధాలు చేయటం, బహుళ సంఖ్యలో జననాశనం సంభవిస్తున్నాయి. యుద్ధంలో ఇరుపక్షాలు నష్టపోతున్నాయి. బలహీనమై పోతున్నాయి. ఈ స్థితిగతులు, ఇదే విధంగా ఉంటే మనుగడయే కష్టసాధ్యం కాగలదు. ఈ యుద్ధోన్మాదం ఆత్మహత్యా సదృశ్యం. వివేకం ఉదయిస్తే చిన్న చిన్న తగాదాలకు పంచాయితీ జరిపి, అక్కడికక్కడే పరిష్కరిస్తే, చిలికి, చిలికి గాలివానగా మారకుండా, యుద్ధాలు రాకుండా నివారించుకోవచ్చు.

మానవునిలో ఉన్న సద్గుణాలు, శ్రమశీలత, తెలివితేటలు సృజన ప్రయోజనాలకు ఉపయోగించుకుంటే ఎన్నో సాధనాలను, సౌకర్యాలను ఏర్పాటుచేసుకోవచ్చు. మనిషి దేవతలా, ప్రసన్నత, సుసంస్కారం, సర్వాంగ సౌందర్యం పొందవచ్చు. సన్మార్గగాములైన మనుషులతో ఈ ధరిత్రి నిండితే అది స్వర్గతుల్యం కాకమానదు. సమృద్ధి, సుసంపన్నత, ఎక్కడ చూచినా కనిపిస్తుంది.

ముందు రోజుల్లో ఈ వాతావరణం ఏర్పడుతుంది. అందుకుగాను అదృశ్యభూమిక సాధనవల్ల సంపన్నమయింది. (గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య) నేను గత మూడు సం॥ల కాలంలో (1984-87) కఠిన తపశ్చర్య తోడుగా, విశ్వ కుండలినీ జాగరణను చేయగలిగాను.

మారిన పరిస్థితులలో, ముందుకాలం, రామరాజ్యానికి సాటిగా, ధీటుగా, చిరకాలం సుఖ, సంతోషాలతో సమృద్ధిగా ఉంటుంది. దానికి "మళ్ళీ వస్తున్న సత్యయుగం" అని పేరుపెట్టటం ఉచితమేగదా!



విరాట్‌తో సంబంధాన్ని కలిగించే సాధనా పరాక్రమం



(18)

# కుండలినీ సాధనయొక్క మర్మము - అవసరమైన మార్గదర్శనము

ప్రతి పదార్థానికి, ఒక కనిపించే రూపము, ఒక కనిపించని రూపము వుంటుంది. బంగారము ఒక ఖరీదైన లోహము. అది మట్టితో కలిసి భూమిలో ఖనిజరూపములో దొరుకుతుంది. దానిని శుద్ధి చేసి మార్కెట్టులో అమ్మితే, దానితో సుందరమైన ఆభరణాలను తయారుచేయించుకోవచ్చు. దానిని రసాయనాలతో కలిపి పుటముపెట్టి కాలిస్తే స్వర్ణ భస్మముగా మారుతుంది. దానిలో అద్భుతమైన గుణాలు వుంటాయి. అది సేవిస్తే బలహీనులకు బలము, ధాతుపుష్టి కలుగుతుంది. దీర్ఘాయుర్దాయము కలుగుతుంది. ఇవే గుణ విశేషాలు ఇతర లోహాలలో కూడా వున్నాయి. వాటి రస, భస్మాలలో గొప్ప ఆయుర్వేద లక్షణాలు వున్నాయి. ఇసుక యొక్క పరమాణువుల సూక్ష్మాంశతో, అణుశక్తి వుత్పాదన చేయబడుతుంది. దానితో విద్యుచ్ఛక్తి వికిరణ (Radiations) కిరణాలు వస్తాయి. ఆయుధాలను తయారుచేయవచ్చును.

స్థూలపదార్థముతో పోలిస్తే, సూక్ష్మపదార్థము యెన్నో రెట్లు శక్తివంతమైనదన్న విషయము అందరికీ తెలిసిందే. మట్టి గడ్డతో పోలిస్తే అనువిస్ఫోటనం విలక్షణమైన పనిచేస్తుంది. ఆత్మ అదృశ్యంగా ఉన్నా, అది వికసిస్తే మహా పురుషులు, ఋషువులు, దేవాత్మలు అవతారాల రూపంలో అవతరిస్తుంది. మానవీయశక్తియొక్క సూక్ష్మీకరణ కూడా యిదేవిధముగా యోగముతో, తపస్సుతో జరుగుతుంది. తపస్వి తన శరీరములోవున్న దివ్య సామర్థ్యాన్ని జాగృతము చేస్తాడు. శరీరంతో పోలిస్తే ఆవిరియొక్క శక్తి యెన్నో రెట్లు అధికముగా ఆవిరితో రైలు నడుస్తుంది. ఎండు కొమ్మల రాపిడితో దావానలము పుడుతుంది. తపస్సు యొక్క సాధనాత్మక విధి వ్యవస్థతో అట్టి ప్రభావము కలుగుతుంది. భూతద్దము

మీద చెల్లాచెదురుగా వున్న సూర్యకిరణాలు పడి ఒక బిందువువద్ద కేంద్రీకృతమైనప్పుడు అగ్ని పుడుతుంది. తపశ్చర్యకు ప్రతిఫలముకూడా యీవిధముగానే వుంటుంది.

యోగసాధనవల్ల మనుష్యుని అల్పత్వము, దివ్యలోకముల మహత్వముతో కలిసి, లఘు మహత్వముల యేకీకరణ జరుగుతుంది. విద్యుత్తుతో కలుపబడ్డ ప్రతి తీగ శక్తివంతమై, ఆ శక్తితో తమ పనినిచేస్తాయి. రిజర్వాయరుతో కలుపబడ్డ గొట్టాలన్నింటిలో నీరు ప్రవహిస్తుంది. కుళాయీలన్నీ నీటినిస్తాయి. అదే విధంగా దివ్య చేతనతో కలుపబడిన తొట్టి ఎప్పుడు కాళీ కాదు. దానితో కలుపబడ్డ గొట్టాలన్నీ అడ్డములేకపోతే, యెంత దూరానికైనా నీటిని తీసుకుపోయి సరఫరా చేస్తాయి. పరబ్రహ్మ యొక్క దివ్య చేతనతో మానవీ అంశ జోడించబడితే, నరుడు నారాయణుడుగా, పురుషుడు పురుషోత్తముడుగా, అల్పుడు మహాత్ముడుగా మారుతాడు. కళేబరము యొక్క విస్తరణతో, సామర్థ్యము కూడా పెరుగుతుంది.

సింహముతో పోలిస్తే ఏనుగు ఆకారములోనే కాక, బలములో కూడా గొప్పదే. చిన్నపిల్ల వానితో పోలిస్తే యువకుని ఆకారమేగాక, పనిచేసే సామర్థ్యముకూడా హెచ్చుగా వుంటుంది. సాధకుని సాధనకు సిద్ధి యిటువంటిదే. ఆత్మ సంయమము, సచ్ఛీలము. ప్రవర్తనలో ఔదార్యము, సేవాసాధనల సమన్వయము వల్లనే సాధన ఫలిస్తుంది. ఎరువు, నీరు, కావలాదారు వుంటేనే విత్తనము చెట్టుగా పెరిగి పెద్దది అవుతుంది.

కుండలినీ జాగరణ అంటే, చేతన యొక్క అంతరాళంలలో దాగి వున్న దివ్యశక్తుల జాగరణ, ప్రచండీకరణ. అది మూడు శరీరాలలో విభిన్న ప్రయోజనాలకోసము వివిధ విధాలుగా సంపన్నం చేస్తుంది. ఇంత వరకు తెలిపిన ఉపాయా ఉపచారముల సంఖ్య 14. ఈ 14 విభూతులు, సముద్రమథనముతో కలిగే 14 రత్నాలతో పోల్చబడ్డాయి. వీటి వర్గీకరణ యీవిధంగా వుంటుంది.

## స్థూలశరీర స్థిత కుండలినీ జాగరణ

ఇది షట్చక్రాల ఆధారంగా జరుగుతుంది. స్థూలశరీరంలో మూలాధారము నుండి మేరుదండములో సహస్రారకమలము లేక బ్రహ్మరంధ్రమువరకు దేవయానమార్గము వున్నది. దారిలోని మజిలీలు చక్రాలు. ఇవి శక్తివంతమైన కేంద్రాలుగా చెప్పబడ్డాయి. వీటి సిద్ధివల్ల మనుష్యుడు శక్తివంతుడై, సమృద్ధికలిగి, ప్రచండ పరాక్రమాన్ని పొందుతాడు.



దీనివల్ల సామాన్య మానవునితో పోలిస్తే సాధకుడు యెంతో శక్తివంతుడుగా మారుతాడు. మన యింద్రియాలు బహిర్ముఖంగానే కాకుండా అంతర్ముఖముగా కూడా యెన్నో పనులు చేస్తుంటాయి. చర్మచక్షువులతో చూడలేని వాటిని దివ్యచక్షువుల జాగరణతో చూడవచ్చు. ఇదే అన్ని యింద్రియాలకూ వర్తిస్తుంది. దూరదృష్టి, దూరశ్రవణము, ఆలోచనలు పంపడము, పదార్థసంచాలన, ప్రాణప్రవాహము, శక్తిపాతము, భవిష్యజ్ఞానము వంటి స్థూలజగత్తుకు సంబంధించిన సిద్ధులు లభిస్తాయి.

## సూక్ష్మశరీర స్థిత కుండలినీ జాగరణ

ఇది పంచకోశాల ఆధారముతో జరుగుతుంది. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములు చేతనకుగల ఐదు ఆవరణలు. అందులో పంచతత్వాలు, పంచప్రాణాలు వుంటాయి. వీటినే పంచలోకాలు, పంచఆయామాలని అంటారు. వీటి సామర్థ్యమును వికసితము చేసుకోవటములో సాధకుడు అదృశ్యజగత్తుతో సంబంధము యేర్పరచుకుంటాడు. సామాన్య మానవుని జ్ఞానము దృశ్యజగత్తుకే పరిమితమై వుంటుంది. సూక్ష్మశరీరంలో కుండలినీ జాగృతము కావడముతో మనుష్యునికి అదృశ్యజగత్తుతో పరిచయము కలుగుతుంది. అందులో నివసించే పితరులతో, దేవతలతో స్నేహసంబంధాలు కలిగి, యిచ్చి పుచ్చుకోవటాలు ప్రారంభమవుతాయి. ప్రకృతి రహస్యాలు తెలిసిపోతాయి. భవిష్య సంఘటనలన్నీ అర్థ మౌతాయి. వాటిని తెలిసికొని, తగువిధముగా ప్రణాళిక వేసుకొని అనుకూలత అనే లాభము కలిగి, ప్రతికూలతను నివారించి ముందుకు సాగవచ్చు. ప్రజల మనస్సులలో అనుకూల భావాలను ప్రవేశపెట్టి లోక జీవన ప్రవాహగతి మళ్ళించవచ్చు.

## కారణశరీర స్థిత కుండలినీ జాగరణ

దీనికి సంబంధించిన మూడు ప్రయోగాలున్నాయి. వాటిని గ్రంథిభేదనము అంటారు. మస్తకము మధ్యలో **బ్రహ్మగ్రంథి** వున్నది. దాన్నే కైలాసపర్వతమని, క్షీరసాగరమని కూడా పిలుస్తారు. దీనిని బ్రహ్మాండీయ శక్తులను యిచ్చిపుచ్చుకోవడముతో కూడిన ధ్రువకేంద్రముగా గుర్తించాలి.

రెండవది హృదయ ప్రదేశములో వున్న **విష్ణుగ్రంథి.** అది చేతనయొక్క అంతరాళము. భావసంవేదనలకు కేంద్రము. తృప్తి, తుష్టి, శాంతి యిక్కడ లభిస్తాయి.

తన ఆలోచనలను సమున్నతము చేసుకుని యితరుల ఆలోచనలను మార్చగలిగే శక్తి యీ గ్రంథినుండి లభిస్తుంది.

మూడవది **రుద్రగ్రంథి.** ఇది నాభిచక్రములో వుంటుంది. శారీరక స్వాస్థ్యము, ప్రతిభ, బుద్ధిసూక్ష్మత, సశక్తత, సాహసము, వుత్పాదన, అభివర్ధన మొదలైన అనేక శక్తుల ప్రవాహము యీ క్షేత్రములో లభిస్తుంది. మూలాధారచక్రము దీని గహ్వరములో వున్నది. కుండలినీశక్తి చిరవిశ్రాంతి తీసుకొనే ప్రదేశము యిది. దీనిని ప్రాణప్రహారముతో నిద్రలేపి, బ్రహ్మలోకము వరకు పంపించాలి.

స్థూలశరీరములోని ఆరుచక్రాలు, సూక్ష్మశరీరములోని పంచకోశాలు, కారణశరీరములోని మూడు గ్రంథులు కలిసి 14 అవుతాయి. ఇవే చతుర్దశ భువనాలు. అందులో 7 ఊర్ధ్వలోకాలు, 7 అధోలోకాలు. 7 అభ్యుదయానికి, 7 దుష్టదమనానికి, సంకటనివారణకు హేతువులు. మానవశక్తి సముద్రము వంటిది. దానిని త్రివిధ కుండలినీ సాధనలద్వారా మథించాలి. నిజానికి **శరీరాన్ని దైత్యులతో** పోల్చవచ్చు. **మనస్సును దేవతలతో** పోల్చవచ్చు. రెండూ కలిసి తప, యోగముల శాఖ- ప్రశాఖలను అవలంబనము చేసుకుని సాధనలో నిమగ్నులైతే, పైనచెప్పిన 14 రత్నాలను హస్తగతము చేసుకోవచ్చు. పురాణాలలోని సముద్రమంథనము కథ దీని ఆలంకారిక వర్ణన. పంచతత్త్వములు, పంచప్రాణాలు కలసిన కళేబరమునే చాల లోతైన విశాలమైన సముద్రముగా చెప్పుకోవచ్చు. అభీష్టసిద్ధి కొరకు మనము బయటకుపోయి వెదుక్కోవల్సిన అవసరము లేదు. అన్నీ లోపలే దొరుకుతాయి. కస్తూరిమృగము వలె తన బొడ్డులో వున్న కస్తూరిని గ్రహించలేక యిటునటు పరుగులు పెట్టనవసరము లేదు. కుండలినీ విజ్ఞానాన్ని గురించి యింతవరకూ సంక్షిప్తముగా వివరించబడినది. కానీ అందులో చెప్పబడ్డ 14 భువనాల విధివిధానాల గురించి ఏమీ చెప్పబడలేదు. ఎందుకంటే అది అణువిస్ఫోటము వంటిది. ఎట్టి స్థితిలోవున్న, యెటువంటి వ్యక్తి, యే ప్రయోజనముకొరకు, యీ సాధన చేస్తున్నాడో పూర్తిగా తెలియకుండా, సాధనా రహస్యములను చెప్పకూడదు. అందువల్ల యితరులకు హాని కలగడముతోపాటు తనకుకూడా హాని కలుగుతుంది. సామాన్యులకు, క్రొత్తగా నేర్చుకునేవారికి, సావధానత (జాగ్రత్త) లేనివారికి జ్ఞానయోగము, భక్తియోగము, కర్మయోగము, ప్రజ్ఞాయోగము మొదలైన సరళమైన జీవనసాధనలు చాలు. వారు అది చేయగలగడమే గొప్ప విశేషము.



## ప్రాణాలిచ్చైనా సరే సద్గురువును పొందితే అది చవక బేరమే

సద్గురు మహిమను శాస్త్రాలు నిరంతరము కీర్తిస్తాయి. మనీషులు అందరూ ఆత్మిక ప్రగతికొరకు గురువుయొక్క సహాయమనివార్యమని చెబుతున్నారు. గురువు లేకుండా ఆత్మకళ్యాణ ద్వారాలు తెరుచుకోవు. సాధన ఫలించదు.

ఏ సద్గురువు యొక్క మాహాత్మ్యమును శాస్త్రాలు వర్ణించినాయో; నిజానికది సాధకుని అంత:కరణయే. నిరంతర క్రమశిక్షణ మరియు ఊర్ధ్వగమన ప్రకాశము దీనివల్లనే సంభవము.

అంత:కరణ నుండి వచ్చే పిలుపును, సందేశమును, మార్గదర్శనమును వినకపోవుటం వలన దాని సామర్థ్యము తగ్గిపోయినది. దాని నిర్దేశానుసారము జీవిస్తే సాధకుడు యెట్టి పరిస్థితులలోను మార్గచ్యుతుడు కాడు. అంత:కరణ యొక్క యీ సామర్థ్యమే సద్గురువు. దీనికి నమస్కరించుట, దీనిని పూజించుట, పరిపోషణ చేయుటయే గురుభక్తియొక్క యదార్థ స్వరూపము.

విశేషమైన ప్రేరణ నిచ్చే శరీరధారియైన గురువును యెన్నుకోవడము ఎంతో అవసరము. కానీ భౌతిక గురువుయొక్క పని అంత:కరణములో వున్న సద్గురువును పరిచయము చేసి, తన శిష్యునిని ఆ సద్గురుని ఉపాసకుడిగా, భక్తునిగా మార్చడమే.

విద్యార్థి యెంత శ్రమపడినా, ఉపాధ్యాయుడి జ్ఞానదానము లేకుండా ఉన్నత శిక్షణ ఫలించదు. అలాగే సమర్థగురువుయొక్క శక్తిపాతము లేకుండా సాధకుని దీక్ష ఫలించదు.

తల్లిదండ్రులు తమ సంతానముయొక్క పాలన- పోషణ చేస్తారు. ఆధ్యాత్మిక మార్గములో జరిగే ప్రక్రియ, ప్రగతికూడా ఈవిధమైనదే. గురువు శిష్యునకు తన సంచిత తపశ్శక్తినుండి ఒక అంశనిచ్చి సమర్థునిగా చేస్తాడు. శిష్యుడు దానిని తనవద్దే దాచుకొనక యీ పరంపరాగత శక్తిని తన శిష్యులకిచ్చి కొనసాగిస్తాడు.

శ్రీరామకృష్ణపరమహంస అంతటివాళ్ళమవ్వాలి అంటే జన్మజన్మాంతరాల కఠోర సాధన అవసరము. కానీ వివేకానందుడగుట చాల సరళము. సమర్థగురు రామదాసగుటకు చాల శ్రమపడాలి. అది అసిధారావ్రతము లాంటిది. కానీ ఒక సామాన్య బాలుడు ఛత్రపతి శివాజీగా పరిణతి చెందుట చాలా సులభము. పరశువేదిగా రూపాంతరణ చెందుట

చాలా కష్టము. కానీ యినుము దానిని స్పృశించిన వెంటనే బంగారముగా మారటము చాలా సులభము. చాణక్యుడు లాంటి అగ్నితత్త్వప్రధాన వ్యక్తిత్వము చాలా అరుదు. కానీ అతని సంపర్కముతో ఒక దాసీపుత్రుడు సామ్రాట్టుగా మారుట సహజము. బుద్ధుడు లాంటి ప్రతిభలు యెప్పుడో ఈశ్వరేచ్ఛవలన అవతరిస్తాయి. కానీ ఆయన నీడలో అశోకుడు, ఆనందుడు, ఆమ్రపాలి, అంగుళీమాలుడు మొదలగు అనేకమంది వ్యక్తులు తమ లఘుతను అధిగమించి, మహత్తును వరించగలిగారు. గాంధీలాంటి మహాత్ములు యెప్పుడో జన్మిస్తారు. ఆయనను అనుసరించేవారు, రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, లోకనాయకులు చరిత్రలో మహాపురుషులుగా కీర్తించబడుతున్నారు. ఈవిధమైన 'శక్తిపాత' సంఘటనలు వివేకానంద, పరమహంసయోగానందుల జీవితాలలో కనిపిస్తాయి. శ్రీమాతా, అరవిందుల రచనలలో ఇటువంటి వర్ణనలు ఉన్నాయి.

గురుశిష్య పరంపరలో శక్తిపాతముయొక్క యదార్థతను అనుమానించవలసిన పనిలేదు. గురువుయొక్క అనుదానాలవలన సామాన్యులు అసాధారణ మహాపురుషులుగా పరిణతి చెందిన యదార్థసంఘటనలు చరిత్రలో అనేకమున్నాయి. సాధనామార్గంలోని అవరోధాలను తొలగించుటలో గురువుయొక్క పాత్ర అసాధారణమైనది.

గురువుయొక్క శక్తిపాతము శిష్యుని ఆంతరిక శ్రద్ధయొక్క ప్రతిస్పందన. శిష్యునిలో ఆదర్శముల పట్ల యెంత యెక్కువ నిష్ఠ వుంటుందో అంత గురు అనుగ్రహము లభిస్తుంది. శ్రద్ధ శిష్యుని పెట్టుబడి. గురువు అనుగ్రహము దానివలన వచ్చిన లాభము. తద్వారా శిష్యుని సామర్థ్యము పెరుగుతుంది, వ్యక్తిత్వము వికసిస్తుంది. ఇది ఒక సమయసాధ్య మరియు సాధనాసాధ్యమైన ప్రక్రియ. శ్రద్ధాపూరిత సాధనద్వారా సాధకుడు గురువునుండి శక్తిపాతము పొందుతాడు. ఇది ఒక ఆకస్మిక చమత్కారము కాదు. ఒక దీర్ఘకాలీన సాధన ఫలితము.

శిష్యుడు సమిత్పాణియై గురువు దగ్గరికి వెళ్ళాలి అని ఉపనిషత్తులలో చెప్పబడి వున్నది. సమిధ యెందుకు? సమిధ, అగ్ని సంపర్కముతో అగ్ని వలె మారుతుంది. గురువు జ్ఞానాగ్నియొక్క ప్రాణమున్న ప్రతిమ. సాధకుడు సమిధవలె పాత్రతసుబట్టి ఫలితమును పొందుతాడు. తడిగా వున్న సమిధ పొగను మాత్రమే యిస్తుంది. జనార్ధనుని శిష్యుడు ఏకనాథుడు, గహనీనాథుని శిష్యుడు నివృత్తినాథుడు, నివృత్తినాథుని శిష్యుడు జ్ఞానేశ్వరుడు, స్వామి నిగమానందుని శిష్యుడు యోగి అనివార్యుడు, గోవిందపాదుని



శిష్యుడు శంకరాచార్యులు, శంకరానందుల శిష్యుడు విద్యారణ్యుడు, కాలూరామ్ శిష్యుడు కీనారామ్, భగీరథస్వామి శిష్యుడు త్రైలింగస్వామి, ఈశ్వరపురీ శిష్యుడు చైతన్యమహాప్రభు, పూర్ణానందశిష్యుడు విరజానంద, విరజానంద శిష్యుడు దయానంద, శ్రీరామకృష్ణ పరమహంస శిష్యుడు వివేకానంద, ఆయన శిష్యురాలు నివేదిత, ప్రాణనాథ మహాప్రభు శిష్యుడు ఛత్రసాలుడు, సమర్థరామదాసు శిష్యుడు శివాజీ, చాణక్యుని శిష్యుడు చంద్రగుప్తుడు, కబీరు శిష్యుడు రైదాసు, దాదూ శిష్యుడు రజ్జబ్, విశుద్ధానంద శిష్యుడు గోపీనాథ్ కవిరాజ్, పతంజలి శిష్యుడు పుష్యమిత్రుడు, బంధుదత్తుని శిష్యుడు కుమారజీవుడు మొదలగు వారినిగురించి దేవసంస్కృతి చరిత్రలో తెలిసికొనవచ్చును.

వారి జీవితాలలో గురువుపట్ల వారికున్న సమర్పణాభావము, తాదాత్మ్యతాభావము అద్భుతము. శ్రేష్ఠగురువుకు సమర్పణ అన్నింటికంటే శ్రేష్ఠమైనది. ఎందువల్లనంటే వ్యక్తి తద్వారా నిరాకారబ్రహ్మనేకాక తనలోని భగవంతునికే కాక, విశాల విరాట్ విశ్వపరమాత్మ చేతనకుకూడా సమర్పణ చేసుకుంటాడు.

## గురువు యొక్క పాత్ర

సారవంతమైన భూమికూడా ఎరువు, నీరు, విత్తనము బయటనుండి లభిస్తేనే పంటపండుతుంది. గురువుకూడా విత్తనము, నీరు, ఎరువు లభింపజేస్తేనే శిష్యుని మనోభూమి వికసిస్తుంది. తోటమాలి తన తోటను పుష్పింపించి వికసించడానికి యెటువంటి చర్యలు, బాధ్యతలు చేపట్టాలో, కర్తవ్యనిష్ఠ గల గురువు తన శిష్యునిపట్ల అలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. నేడు గురు– శిష్య పరంపర ఒక చిహ్నపూజగా మాత్రమే వున్నది. పాత్రత లేకపోవుటవల్ల గురు– శిష్య సంబంధాలు వ్యర్థమని అనిపిస్తున్నాయి.

ప్రాణవంతుడైన, ఆత్మశక్తిగల గురువు సాన్నిధ్యములో, అనుకూల వాతావరణములో పొందగలిగే అనుగ్రహము శిష్యుడు వేరొకచోటవుండి అస్తవ్యస్తస్థితిలో, యెన్ని సాధనలు చేసినా, యెంత అధ్యయనము చేసినా పొందలేడు.

గురుశిష్య సంబంధము శారీరికమైనది కాదు. ఆత్మకు సంబంధించినది. సాధకుని జీవాత్మ, గురువుయొక్క ఆత్మతో సంబంధము కలిగివుంటుంది. అందువలన గురువు శరీరాన్ని త్యజించినా, యే విధమైన అవరోధాలు లేకుండా ఆయననుండి ప్రేరణ నిరంతరము లభిస్తూనే వుంటుంది.

భౌతిక లాభాల కొరకే కాక ఆధ్యాత్మిక మార్గములో ముందుకు వెళ్ళాలి అనే సాధకులకు కూడా అనుభవజ్ఞుడైన మార్గదర్శకుడు చాల అవసరము. అర్హతలేని వ్యక్తి గురుస్థానములో వుంటే తనతోపాటు శిష్యుడినికూడా ముంచుతాడు. అందువల్ల ఆత్మపథపథికుడు శ్రద్ధాళు వేకాక, సతర్కుడై జాగరూకతను కలిగివుండాలి. లేకపోతే ఈ కలియుగములో వున్నదికూడా పోగొట్టుకుంటాడు.

నాకు (శ్రీరామశర్మ ఆచార్య) 15 సంవత్సరాల వయస్సులో ఒక సమర్థ సిద్ధపురుషుడి (దాదాగురుదేవుల) అనుగ్రహము లభించింది. నా గురుదేవులతో సంబంధము అనేక జన్మలనుండి అవిచ్ఛిన్నముగా, నిర్విరామముగా కొనసాగుతున్నది. భవిష్యత్తులోకూడా యిలాగే కొనసాగుతుంది. చపలచిత్తులు అడుగడుగునా దారి మార్చుకుంటారు. ఒకసారి ఒక గురువును, యింకొకసారి ఇంకొక గురువును పట్టుకుంటూ వుంటారు. స్థిరచిత్తము గలవారు చాల ఆలోచించి ఒక మార్గాన్ని నిర్ణయించుకుంటారు. దానిని చివరివరకు వదలరు. నాలో బీజ రూపములో వున్న గహనశ్రద్ధను మరియు చలించని కర్మఠతను పసిగట్టి వాటిని వికసింపజేయుటకు తమ సంపూర్ణ సామర్థ్యమును నా గురుదేవులు (నేను భరించగలిగేటంత) వినియోగించారు. సమర్థుడైన మార్గదర్శకుని అనుగ్రహము చాల విలువైనదే; కానీ జన్మజన్మాంతరములనుండీ పాత్రతను పెంచుకుంటున్న వ్యక్తికూడా ప్రశంసనీయుడే.

## భౌతిక లాభాలు, స్వసుఖాపేక్ష లేకుండా ఆత్మకళ్యాణమును వాంఛించేవారే సత్పాత్రులు.

అంతఃకరణమును నిర్మలముగా వుంచుకొని, కోరికలు లేకుండా, వుత్కృష్టతలను ఆశించేవారే సత్పాత్రులు. లోకేషణ, విత్తేషణ, పుత్రేషణల నుండి విముఖులై విశ్వమానవుని శ్రేయస్సుకు సమర్పితులైనవారు మహాపాత్రులు. ఇటువంటి మహాపాత్రులకు దేవసత్తాలు కూడా తమని తాము అర్పించుకుంటాయి.

మనిషి అల్పజ్ఞత అన్ని క్షేత్రాలలోను ఒకేలాగా విస్తరించివుంటుంది. వ్యక్తుల స్థాయిని గుర్తించడములో కూడా యీ అల్పజ్ఞత అనేక రకాలుగా అద్భుతగులుతుంది. ఆత్మబలసంపన్నులైన సంతులు, మహాత్ములు, జ్ఞానులు, తత్త్వదర్శనము చేసినవారు అన్నికాలాలలోనూ వుంటారు. కానీ వారి స్థాయిని గుర్తించలేకపోవుట వలన వారి సమకాలీనులు వారినుండి వుచ్చస్థాయి లాభాలు పొందలేకపోతున్నారు.



రాముడిని, కృష్ణుడిని ఆ కాలమువారు గుర్తించి వుంటే వారితో అలా ప్రవర్తించేవారుకారు. సీత మీద అపవాదు వేసిన చాకలికి ఆమె మహాశక్తి అని తెలియదు. శిశుపాలునకు కృష్ణుడిని గురించి అవగాహన లేకపోవటమువలన అన్ని కటువచనాలు పలికాడు. స్వల్ప ధనముకోసము ఏసుక్రీస్తును అప్పగించెడివారు కారు. వాల్మీకి నారదుని గుర్తించివుంటే అలా ప్రవర్తించివుండేవాడుకాదు. హిమవంతుని భార్య తన కూతురు సాధారణ కన్య కాదు అని తెలిసివుంటే తపస్సు చేయవద్దని అడ్డుపెట్టివుండేది కాదు. తన యింటి ముందుకు వరునిగా వచ్చిన శివుని చూసి యెందుకు దు:ఖిస్తుంది? అశోకవాటికలో హనుమంతుణ్ణి సాధారణ కోతి అని అనుకోవడము వలననే రాక్షసులు బంధించారు. చాణక్యుని ప్రచండశక్తిని నందుడు గుర్తించి వుంటే చిన్న విషయాల మీద అతనిని అవమానించి తన వంశమును, రాజ్యమును యెందుకు సర్వనాశనము చేసుకునేవాడు? నేటి పరిస్థితులలో సద్గురువుని యెలా గుర్తించాలి?

ఈ సమస్యకు ఒకే ఒక పరిష్కార మార్గము వున్నది. అది అన్వేషణాత్మక బుద్ధి, వైజ్ఞానిక దృష్టికోణమును పెంచుకొనుట. వీటివలన ప్రకృతి రహస్యాలను తెలుసుకున్నట్లే సద్గురువుని గుర్తించి ఆయన అనుగ్రహమును పొందవచ్చు.

గురు మహిమను కబీరు యిలా తెలిపారు.

సబ్ ధరతీ కాగద్ కరూం లేఖనీ సబ్ వన్ రామ్ ।
సాత్ సముద్ కో మసి కరూం గురు గున్ లిఖా న జాయ్ ॥

పృథ్విని కాగితముగా, చెట్లను కలముగా, ఏడు సముద్రాలను సిరాగా మార్చి వ్రాసినా గురుమహిమను తెలుపలేము.

గురుకుమ్హార్, శిష్యకుంభ్ హై, గఢి గఢి ఖాడే ఖోత్ ।
అంతర్ హథ్ సహర్ దే, బాహర్ బాహే ఛోట్ ॥

కుమ్మరి ఎలాగ కుండలకు అందమైన ఆకృతిని ఇస్తాడో గురువుకూడా అలాగే ఒక చేతితో సహాయము చేస్తూ బయటి నుండి దెబ్బలు వేసి శిష్యుడిని సవరిస్తాడు.

ఒక మహాత్ముడు యిలా అన్నాడు.

యహ తను విషకి కోఠరి, గురు అమృత్ కీ ఖాన్ ।
సీస్ దియే తో గురు మిలే తో భీ సస్తా జాన్ ॥

శరీరము విషపూరితమైన లత, గురువు అమృతఖని, శిరస్సు ఇచ్చి గురువును పొందినా అది చాలా చౌకే!

**గురుగోవింద దోవూ ఖడే, కాకే లాగూ పాయ్ ।**
**బలిహారి గురు ఆపనొ గోవింద దియో బతాయ్ ॥**

గోవిందుడి కంటే ముందు గురువుకు పాదనమస్కారము చెయ్యాలి. ఎందుకంటే గురువు వలననే గోవిందుని గుర్తించాము.

గురుగీతలో యిలా చెప్పబడింది.

**గురుర్బ్రహ్మా గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర: ।**
**గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీగురవేనమ: ॥**

గురువే బ్రహ్మ, గురువే విష్ణువు, గురువే మహేశ్వరుడు. గురుస్సాక్షాత్ పరబ్రహ్మా - పరబ్రహ్మా అయిన అలాంటి గురువుకు; తస్మై శ్రీగురవేనమ: - నమస్కారము.

గురుదీక్ష అనగా ప్రాణప్రత్యార్పన. గురు అనుదానాలను పొందడానికి శిష్యుడు తదనురూపమైన కర్తవ్యములను పాటించాలి. ఎంత వుదారముగా గురుదీక్ష యివ్వబడుతుందో అంత వుదారముగానూ గురుదక్షిణ యివ్వాలి. గురుదక్షిణ గురుఅనుదానాలకి శిష్యుని ప్రతిస్పందన. బీజారోపణ గురుదీక్ష అయితే దానికి ఎరువు, నీరు పోసి పెంచుట గురుదక్షిణ.

గురువు సామర్థ్యము - శిష్యుని పాత్రత; గురువు యొక్క సిద్ధి - శిష్యుని సాధన; గురువు ప్రేరణ - శిష్యుని సక్రియత; గురువు స్నేహము - శిష్యుని శ్రద్ధ; గురువు అనుశాసనము - శిష్యుని అనుగమనము యిలా గురుశిష్యులు పరస్పర సహాయ-సహకారములు అందించుకుంటూ వుంటారు.



## శక్తిపాతము యొక్క క్రమిక పద్ధతి

ఒక్క క్షణములో తన మొత్తము శక్తిని శిష్యునకిచ్చివేసే సర్వమేధయజ్ఞస్థాయి 'శక్తిపాతము' చాలా అరుదు. అటువంటి విశేష సామర్థ్యముగల గురువులు వున్నా దానిని భరించి వుపయోగించుకొనగలిగే సత్పాత్రులైన శిష్యులు నేడు లేరు. ఇటువంటి సౌభాగ్యపూర్ణ అద్భుత అనుగ్రహము చాల అరుదు.

క్రమిక శక్తిపాతము పొందగలగడము, ప్రయత్నించి నిలకడగా వుండగలిగేవారికి అంత కష్టముకాదు. గురు-శిష్యుల మధ్య ఆత్మీయత, శ్రద్ధా భావనలు వుండి, శిష్యుడు నిరంతర సాధనా నిరతుడై వుంటే గురువు శక్తి, ఒక నియత గతితో శిష్యునిలో ప్రాణసంచారము చేయగలుగుతుంది.

ప్రాణసంచారముకొఱకు గురు-శిష్యులు దగ్గరే వుండనవసరములేదు. దూరముగావున్నా, శరీరము లేకపోయినా, సద్గురువు శిష్యుని పాత్రతనుబట్టి ప్రాణసంపదను అందిస్తాడు. తాబేలు తన గ్రుడ్లను ఇసుకలో దాచి, సముద్రములో యెంతో దూరముగా వున్నా తన సంకల్పశక్తిద్వారా దానిని పొదుగుతుంది. ఒకవేళ అది చనిపోతే దాని గ్రుడ్లుకూడా కుళ్ళిపోతుంది. ఆధ్యాత్మికజగత్తులో ప్రాణవంతుడైన సద్గురువు మృత్యువుకు అతీతుడు కనుక దేశకాలాతీత స్థితినుంచి శిష్యుని పాత్రతనుబట్టి ప్రాణశక్తి నిరంతరము అందజేస్తాడు.

శిష్యుని కోరిక కాదు, గురువు తను బాధ్యతను స్వీకరిస్తాను అన్నప్పుడే, ప్రాణసంచారము, శక్తిపాతము (రెండు పదాలలోవున్న విశిష్ట భావాన్ని అర్థము చేసికోండి) సంభవమౌతుంది.

కుండలినీ జాగరణ ప్రక్రియకు నేను బాధ్యతవహిస్తాను అన్న సద్గురువు శ్రీరామశర్మఆచార్య.

సద్గురువు ద్వారా శక్తిపాతము, తద్వారా కుండలినీజాగరణ జరిగినప్పుడు వివేకానంద, శివాజి, చంద్రగుప్తుడు, మొదలగువారివలె గురువులయొక్క మహత్తర ప్రణాళికలో పాలుపంచుకోగలుగుతారు. ఒకటిమాత్రము గుర్తుంచుకోండి. మీకు నచ్చిన (అనగా మీరు బాగా ఆలోచించుకుని, నిర్ణయము తీసుకున్న తర్వాత యిక ఆ గురుచరణాలను వదలకండి). ఏ గురువు ద్వారా అయినా 'శక్తిపాతము' జరుగుతుంది. ఎందుకంటే 'గురుతత్త్వము' ఒకటే. దానిని యే రూపము ద్వారా అయినా మీరు గ్రహించవచ్చు.

## శ్రీశిరిడిసాయి ప్రాణసంచారము చేసే సద్గురువు

ప్రాణసంచారము శిష్యునిలో హార్మోన్ల ప్రేషణ ద్వారా జరుగుతుంది. 'మత్స్యము' ఒక ప్రాణి. అది మన శరీరములో ప్రాణమునకు సంకేతము. మత్స్యావతారము యెలా వృద్ధిచెందినదో అలా క్రమక్రమముగా శరీరములో ప్రాణసంచార హార్మోన్లు వృద్ధిచెంచాలి. సాధకునిలో వీటి పెరుగుదల శ్రద్ధ- సబూరి యొక్క పెరుగుదలగా గుర్తించవచ్చు. నేడు శ్రద్ధ- సబూరిల హార్మోన్లు మానవజాతిలో పెరుగుతున్నవి అనే దానికి నిదర్శనము శ్రీశిరిడిసాయి ఆలయాల పెరుగుదల. సాయి చరిత్ర సాప్తాహిక పారాయణ యెన్నిసార్లు చేస్తే అంత బాగా ప్రాణసంచార ప్రక్రియ జరుగుతుంది. అదేవిధముగా యే గురుచరిత్ర పారాయణ అయినా లేక భాగవత పారాయణ అయినా సాధకునిలో ప్రాణశక్తిని పెంపొందిస్తుంది.

సాధకునిలో శ్రద్ధ, సబూరి పెరగడము ప్రాణసంచారక్రియ. ఈ ప్రాణసంచార క్రియలో అతి ముఖ్యమైన దేమిటంటే సాధకుని దృష్టి నిరంతరము తన గురువుపై వుండటము. శిరిడిసాయి 12 సంవత్సరముల పాటు వేపాకు తింటూ నిరంతరము నా గురువుని చూస్తూండటమే నేను చేసిన సాధన అన్నారు. దీనినిబట్టి మనమూ నిరంతరము సాయివైపు చూడటము, వేపాకు తినడము లాంటి భౌతిక కృత్యములు అనుకరించడము ముఖ్యము కాదు. ఆ వాక్యము అంతరార్థము అర్థము చేసుకోవాలి. ఇంద్రియాల సంపర్కము చేదుగా భావించి, ఆజ్ఞాచక్రము నుండి వచ్చే శ్రద్ధ- సబూరీల హార్మోన్లను నిరంతరము స్వీకరించడమే సాధనా విధానము. దీనిని ప్రాణోత్థాన ప్రక్రియగా తెలుపుతారు. నేడు కుండలినీజాగరణ ప్రక్రియగా చెప్పబడుతున్న విధివిధానాలు, క్రియాయోగాలు, ప్రాణోత్థాన ప్రక్రియలే శరీరములోని వివిధ భాగాలలో పంచప్రాణాలకి మధ్యనున్న సమన్వయమే పంచీకరణము. అదే ప్రాణసంచార ప్రక్రియ.

ప్రాణోత్థాన ప్రక్రియ తర్వాత కుండలినీజాగరణ ప్రక్రియ సాధకునిలో కూర్మావతార అవతరణగా తెల్సుకోవాలి. మస్తిష్కములో యీ కూర్మావతారము, పిట్యూటరీఫోసా (Pitutary Fossa) అనే ఒక లోతైన కన్నముగా (deep depression) వుంటుంది. దీనిలోనే పిట్యూటరీబాడి వుంటుంది. ఇది ఆజ్ఞాచక్రము యొక్క భౌతిక స్వరూపము. దీని ప్రతిబింబమే మూలాధారము వద్దనున్న కూర్మము. ఈ కూర్మము



ఆధారముగా కుండలీకృతమై వున్న శక్తి సముద్రమంథన ద్వారా (స = కూడా; ముద్ర = చిత్తములోని సంస్కారములు) జాగృతమవుతుంది.

ప్రాణసంచారము తగిన ప్రాణాయామ విధానముల ద్వారా, కుండలినీజాగరణ చక్రభేదనము ద్వారా జరుగుతుంది. విశుద్ధిచక్రమువరకు వచ్చిన కుండలినీ సాధకునిలో వరాహావతారాన్ని మేల్కొల్పుతుంది. ఈ వరాహావతారము సాధకుని Brainstem.


ఈవిధముగా మస్తిష్కములోని అనేక భాగాల జాగరణే దశావతారాలుగా జరుగుతుంది.

ఈ పుస్తకము మీచేతులలో వుండటమే గురువుల కృపాదృష్టి మీమీద పడినదనటానికి సాక్ష్యము. దీనిని గుర్తించి యీ పుస్తకము నధ్యయనము చేస్తున్నప్పుడు మీకు రకరకాలుగా ' గురుపదధ్వనులు ' వినిపించవచ్చు.

కుండలినీ సాధన చేయటానికి ఎవరూ ఆతృత పడవద్దు. ఏహో పుస్తకాలు చదివి, ఎవరివద్దనో శిష్యరికం చేసి, కొద్దో గొప్పో నేర్చుకుని సాధన మొదలుపెట్టవద్దు. ఈ మహాప్రయోగం ఎవరికి, ఎంతవరకు, ఎందుకు అవసరమో వారికి తగినంతగా లభింపజేయటం నా బాధ్యత. ఈ స్థూల శరీరం ఉండకపోయినా, నా సూక్ష్మ శరీరంతో ఇంకొక 100 సం॥ల వరకూ నా కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే ఉంటాను.

ఏ సత్పాత్రునికైనా, ఈ అనుభవం కలుగజేయలేకపోవడం, నేర్పకునే తగినవారు లేకపోవడంవల్ల, మా ఆత్మిక ప్రగతి యొక్క ఉచిత ఆవశ్యపత, కుండలినీ జాగరణ విధానం తెలియకపోవడంవల్ల ఇచ్ఛాపూర్తి కలుగలేదు. ఏవిధంగా దివ్యశక్తులు మాచేత 24 సం॥లు గాయత్రీ మహాపురశ్చరణ చేయించి, మూడు సం॥ల కఠోర తపస్సు చేయించి దేశ కుండలినిని జాగృతంచేసే విధానం చెప్పటం మాత్రమేగాక, స్వయంగా నాకు తోడుగా నిలచి, దగ్గర ఉండి చేయించి, సరంజామా గూడా సిద్ధంచేసి పెట్టినవో, మేము కూడా అదే విధంగా ప్రజ్ఞా పరివారంలోని పరిజనులలో విశేష ప్రయోజనం కోసం, విశేష ఆత్మబల సంగ్రహం చేయడానికి, కుండలినీ విజ్ఞానం ఆశ్రయం పొందాలంటే, వారికి అవసరమైన వాటిని సమకూర్చి పెట్టటం జరుగుతుంది.

* * * * * * *



సజల శ్రద్ధ - ప్రకర ప్రజ్ఞ